ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
17-10-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 259 పేజీలు: 14 వెల: 6.50


పాక్ ప్రభుత్వానికి జైశంకర్ చురకలు

ఒమర్ అబ్దుల్లా కొలువులో ఒకే మహిళా మంత్రి

5లో

## జెకె సిఎంగా ఒమర్ ప్రమాణం




### నేషనల్ కాన్ఫరెన్స్‌కు కాంగ్రెస్ బయటి నుంచి మద్దతు

**శ్రీనగర్, అక్టోబర్ 16:** జమ్మూకశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు. సురిందర్ కుమార్ చౌదరి ఉపముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. శ్రీనగర్‌లోని షెరి కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు హాజరయ్యారు. 2014 తర్వాత తొలిసారి జరిగిన జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి విజయం సాధించాయి. ఈక్రమంలోనే ఎన్సీపి శాసనసభాపక్షనేతగా ఉపా ధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు పిలవాలంటూ ఎన్సీపితో పాటు కాంగ్రెస్ నుంచి ఎల్‌జికి విజ్ఞప్తులు వచ్చాయి. దీంతో ఈ రోజు కొత్తప్రభుత్వ ఏర్పాటు, సిఎం ప్రమాణస్వీకారానికి లెఫ్టినెంట్ గవర్నర్ ఆహ్వానించారు. ప్రస్తుతానికి తాము జమ్మూకశ్మీర్‌లోని నూతనప్రభుత్వంలో చేరడంలేదని కాంగ్రెస్ తెలిపింది. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని కాంగ్రెస్ బలంగా డిమాండ్ చేసింది. ఆహోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని మోడీ ప్రచార సభల్లో పదేపదే చెప్పారు. కానీ ఇంతవరకు అది జరగలేదు. అందుకే ప్రస్తుతానికిబయట నుంచే మద్దతు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# ఇంటింటికి పారిశ్రామికవేత్త లక్ష్యం

- 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు రద్దు
- కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు
- రాష్ట్రంలో ఐదు ఇన్నోవేషన్ హాబ్‌ల ఏర్పాటు



**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో యువతకు 20లక్షల ఉద్యోగాలు,ఉపాధి కల్పన కల్పిస్తామన్న లక్ష్యానికి కట్టుబడి ఉన్నామని సిఎం చంద్రబాబు తెలిపారు.ఇందుకు అనుగుణంగా రాష్ట్రమంత్రి మండలిలో కీలక నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎపి సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్లో స్టాంపు డ్యూటీ,రిజిస్ట్రేషన్ ఫీజులపై సుదీర్ఘంగా చర్చించారు. చివరికి స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులను వరద ప్రభావిత ప్రాంతాల్లో రద్దు చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. చెత్తపన్ను రద్దు,ఆలయాల పాలక మండళ్ళ నియామకంలో చట్టసవరణ,ఉచిత గ్యాస్ సిలండర్ల పథకం, నూతన పారిశ్రామిక విధానం, కొత్త మున్సిపాలిటీల్లో పోస్టుల భర్తీ తదితరంశాలపై మంత్రి మండలిలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఎపి క్లీన్ ఎనర్జీకి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024-29 రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0కు ఆమోదం లభించింది. 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పారిశ్రామిక పాలసీని రూపొందించారు. ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతాల్లో వేసేలా పాలసీని తీసుకుని వచ్చారు. ఎపి ఫుడ్ ప్రాసెసింగ్‌పై రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించారు. నూతన ఎంఎస్‌ఎంఇ పాలసీకి క్యాబినేట్ ఆమోదం తెలిపింది. 2030 నాటికి ఇంటింటికి పారిశ్రామిక వేత్త అంశంతో ఎంఎస్ఎంఈ పాలసీని తీసుకుని వచ్చింది. మల్లవెల్లి పారిశ్రామిక పార్కులో 349 మందికి భూకేటాయింపులపై మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ నియంత్రణ,ధరల నియంత్రణపై చర్చించి ప్రత్యేకంగా మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఉద్యోగాల కల్పనపై మంత్రుల కమిటీ నియామకం పైనా చర్చించారు.అమరావతి కేంద్రంగా ఎపి యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్సు ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నారు.చెత్త పన్నును రద్దు చేసారు.13 కొత్త మున్సిపాలటీల్లో 190 కొత్త పోస్టుల భర్తీ ప్రతిపాదనలకు మంత్రి ఆమోదం తెలిపారు ఆలయాల పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణ చేసి 15 మందినుంచి 17 మందికి పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది, పాలకమండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించే అంశంపై చర్చించారు.దీపావళి నుంచి మూడు ఉచిత సిలెండర్ల పథకంపై మంత్రి మండలిలో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. పలు నూతనపాలసీలపై మంత్రివర్గ సమా >>2



తిరుమల ఘాట్‌రోడ్‌లో విరిగిపడిన కొండ చరియలు



నీట మునిగిన కడప బస్టాండ్



నెల్లూరు జిల్లా కందుకూరు ప్రాంతంలో పొంగుతున్న వాగులు వంకలు

# భారీ వర్షాలతో అతలాకుతలం

### తిరుమల ఘాట్‌లో విరిగిపడిన కొండచరియలు
### రెడ్‌జోన్‌గా ప్రకాశం జిల్లా
### రైల్వే కోడూరులో 14 సెం.మీ. వర్షపాతం
### కందుకూరులో పొంగుతున్న వాగులు, వంకలు

**తిరుమల,అక్టోబరు16ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తిరుపతి జిల్లాలో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఏడుకొండలపైకి చేరుకునే రెండోఘాట్‌లో బుధవారం ఉదయం కొండచరియలు భారీగా జారిపడ్డాయి. తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ఘాట్‌రోడ్డుపై పడటంతో ఆ సమయంలో వాహనదారులు అటుగా రాకపోవడంతో పెద్దప్రమాదం తప్పినట్లయింది. నిమిషంముందే ఓ భక్తులకారు ఘాట్‌లో బండరాళ్ల విరిగిపడిన చోటును దాటేయడంతో ఊపిరిపీల్చుకున్నారు. భారీ వర్షాలకు రెండోఘాట్‌లో కొండచరియలు విరిగిపడటంతో ప్రత్యేక బృందాలుగా ఉన్న టిటిడి ఇంజనీరింగ్ విభాగం, అటవీశాఖ, విజిలెన్స్ సిబ్బంది జెసిబిల సాయంతో ముద్దప్రాతిపదికన బండరాళ్లను, మట్టినితొలగించారు. దీంతో కొద్దిసేపు తిరుమలకు చేరుకునే వాహనాలు ఆగినా ఆ తరువాత పునరుద్దరించారు. రెండోఘాట్‌లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలను ముందుగానే టిటిడి ఇఇ శ్యామలరావు, అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, సిఇ సత్యనారాయణ గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకునేలా ఆదేశాలివ్వడంతో భక్తులకు పెద్దగా ఇబ్బందులు కలగలేదు.

భారీ వర్షాలు కురుస్తుండటంతో తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయనేది గత రెండు దశాబ్ధాలుగా ఇంజనీరింగ్ నిపుణులు, ఐఐటి నిపుణులు హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అల్పపీడనం ప్రభావం తిరుపతి జిల్లాపై తీవ్రంగా చూపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫాన్‌గా మారి బలమైన వర్షాలు కురుస్తుండటంతో గత మూడురోజులుగా తిరుమల, తిరుపతి, రేణిగుంట, శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు, గూడూరు, నాయుడుపేట,చంద్రగిరి, తలకోనప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొన్నిచోట్ల 24గంటల్లో 21మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా సరాసరి 201మిల్లీమీటర్లు వర్షపాతం నమోదుతో ప్రజలు వణుకుతున్నారు. అల్పపీడనం ప్రభావం తిరుమల, తిరుపతిలో తీవ్రంగా ఉంది. జలాశయాలు, చెరువుల్లోకి భారీగా వరదనీరుచేరి, రహదారులన్నీ జలమయంగా మారాయి.

**శ్రీవారిమెట్టుమార్గం మూసివేత:**
గత మూడురోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో తిరుమలకు ప్రధాన నడకమార్గమైన చంద్రగిరి శ్రీవారిమెట్టుమార్గంలో వరదనీరు ఉధృతంగా >>2

## వర్షాలపై సిఎం సమీక్ష

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. నిన్నటి నుంచి నెల్లూరు, తిరుపతి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్లకు పైగా వర్షం పడడం, ఆకస్మిక వరదలువచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సిఎం ఆదేశాలు జారీ చేశారు. వర్ష ప్రభావిత జిల్లాలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని సిఎంవో అధికారులకు చంద్రబాబు నాయుడు సూచించారు.వర్షాలకు నలుగురు మృతి చెందారన్న కథనాలపై దృష్టి పెట్టాలన్నారు.

**ఆర్టీజీఎస్‌లో నిరంతర పర్యవేక్షణ**
వర్షాల పరిస్దితులపై ఆర్టీజీఎస్ నిరంతర పర్యవేక్షణ చేస్తోంది.4845 సర్వేలెన్స్ కెమెరాలతో వర్ష ప్రభావిత జిల్లాల్లో పర్యవేక్షణ, జిల్లాకో ప్రత్యేక కోఆర్డినేటర్‌గా దినేష్‌కుమార్ నియామక జరిగిన నేపథ్యంలో ఆర్టీజీఎస్ సేవలు విస్తృతమయ్యాయి.. క్షేత్రస్థాయిలో పరిస్థితులనుఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న ఆర్టీజీఎస్. రిజర్వాయర్ల మట్టం, నదుల్లో ప్రవాహ స్థితిగతులను, వర్షపాతాలను రియల్ టైమ్‌లో ఆర్టీజీఎస్ పరిశీలిస్తుంది. ఆర్టీజీఎస్‌నుంచి పరిస్థితులను సిఇఓ కె.దినేష్ కుమార్ సమీక్షిస్తున్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆర్టీజీఎస్ సిబ్బందికి సూచించారు.



## సజ్జలకు పోలీసుల నోటీసులు

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీనేత సజ్జల రామకృష్ణారెడ్డికి మంగళగిరి రూరల్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. గురువారం ఉదయం 10.30 గంటలకు విచారణకు హాజరుకావాలని స్పష్టం చేశారు. వైఎస్సార్సీ అధికారంలో ఉండగా 2021 అక్టోబరు 19 ఆపార్టీకి చెందిన మూకలు టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి. దీనిపై కేసు నమోదు కావడంతో ఇప్పటికే పలువురు వైఎస్సార్సీ నేతలను పోలీసులు విచారించారు.

ఈ కేసులో సజ్జల ప్రమేయం ఉందని గుర్తించిన పోలీసులు ఆయన విదేశాలకు వెళ్లకుండా ఇప్పటికే లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వైఎస్సార్సీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి దేవినేని, అవినాశ్, తలశిల రఘురామ్‌లను ఇప్పటికే పలు దుపాలుగా పిఎస్‌కు పిలిపించి విచారించారు. కేసు కొలిక్కి వస్తున్న నేపథ్యంలో దాడి ఘటనలో ప్రమేయం ఉన్న ముఖ్య నాయకులను విచారించేందుకు సిద్దం అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా సజ్జలకు నోటీసులు జారీ >>2

## హైకోర్టుకు మరో ముగ్గురు న్యాయమూర్తులు

### న్యాయవాదులు కె. మహేశ్వరరావు, టి. చంద్రధనశేఖర్, చల్లా గుజరంజన్‌ను జడ్జిలుగా నియామకానికి కొలీజియం సిఫారసు
### ప్రస్తుతం హైకోర్టులో 26 మంది న్యాయమూర్తులు

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదులుగా సేవలందిస్తున్న కుంచం మహేశ్వరరావు, తూట చంద్ర ధనశేఖర్, చల్లా గుజరంజన్‌లను అదే హైకోర్టులో న్యాయమూర్తులుగా నియమించడానికి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌లతో కూడిన కొలీజియం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, హైకోర్టులోని ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులను సంప్రదించి ఈ ముగ్గురినీ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని కోరుతూ మే 15న పంపిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కొలీజియం పేర్కొంది. ప్రస్తుతం ఎపి హైకోర్టులో 26 మంది న్యాయమూర్తులుపనిచేస్తున్నారు.వీరిలో సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ నరేందర్ పేరును ఉత్తరాఖండ్ హైకోర్టు సిజెగా ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసినవ విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు తాజాగా చేసిన ముగ్గురు పేర్ల సిఫారసులకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ఆమోద ముద్ర వేస్తే హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరుతుంది. ఎపి హైకోర్టులో మొత్తం 37 మంది జడ్జీల నియామకానికి ఆమోదం ఉంది. కుంచం సుశీలమ్మ కోటేశ్వరరావు దంపతులకు కుంచం మహేశ్వరరావు తిరుపతిలో జన్మించారు.

తిరుపతిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా కళాశాలలో న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. 1998లో బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. అనంతపురం జిల్లా కోర్టులో మొదట్లో న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించారు. తర్వాత ప్రాక్టీసు హైకోర్టుకు మార్చారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగ సంబంధ కేసులలో పట్టు సాధించారు. హైకోర్టు ప్యానల్ న్యాయ వాదిగా భారత బార్ కౌన్సిల్, ఎఫ్‌సీఐ, పలు బీమా సంస్థలకు న్యాయవాదిగా పనిచేసిన అనుభవం ఉంది. తండ్రి కోటేశ్వరరావు అసిస్టెంట్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు. తూట శైలజ చంద్రశేఖరన్ దంపతులకు చంద్ర ధనశేఖర్ జన్మించారు. తిరుపతి జిల్లా సత్యవేడు స్వస్థలం, నెల్లూరు వీఆర్ >>2

## ప్రైవేటు మద్యం దుకాణాలు అందుబాటులోకి

### రాష్ట్ర వ్యాప్తంగా 3396 దుకాణాలకు లైసెన్స్‌లు జారీ పూర్తి

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బుధవారం నుంచి ప్రైవేటు మద్యం దుకాణాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 3396 దుకాణాలకు లైసెన్సులకు జారీ ప్రక్రియ పూర్తి కావడంతో వాటిని దక్కించుకున్నవారు కొత్త ప్రాంగణాల్లో బుధవారం నుంచే వ్యాపారం మొదలు పెట్టారు. వారంతా తొలి విడత లైసెన్సు రుసుముల కింద ప్రభుత్వానికి రూ.330 కోట్లు చెల్లించాలి. ప్రతి దుకాణం నుంచివారం రోజులకు సరిపడా మద్యం నిల్వల కోసం లైసెన్సుదారులు ఏపీఎస్‌బీసీఎల్‌కు ఆర్డర్లు పెట్టారు. వాటి విలువ దాదాపు రూ.350 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకూ ఉంది. ఈ ఆర్డర్ల కోసం ఎక్సైజ్ శాఖ లైసెన్సీలకు ప్రత్యేకంగా లాగిన్ ఐడీలు ఇచ్చింది. వైఎస్సార్సీ హయాంలో గత ఐదేళ్లుగా కొనసాగిన ప్రభుత్వ మద్యం దుకాణాలకు మంగళవారంతో కాలం చెల్లింది. రాత్రి 10 గంటలకు వాటన్నింటినీ మూసివేసిన ఎక్సైజ్ అధికారులు, ఆయా కాలం దుకాణాల్లోని మిగిలిన స్టాకు ఇతర వస్తువుల వివరాలన్నింటితో ఇన్వెంటరీ సిద్దం చేశారు. బుధవారం ఆ స్టాక్‌ను డిపోలకు వస్తువులను స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లకు తరలించున్నారు. వైఎస్సార్సీ హయాంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వ మద్యం దుకాణాల్లో జే బ్రాండ్ల మద్యం మాత్రమే విక్రయించేవారు. వినియోగదారులు కోరుకున్న రకాలేవీ దొరికేవి కాదు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లన్నీ కనుమరుగు చేశారు. తాజాగా మద్యం వ్యాపారం ప్రైవేటు చేతుల్లోకి వెళ్లినందున వినియోగదారులు కోరుకునే బ్రాండ్లన్నీ అందుబాటులోకి తీసుకురానున్నారు. లైసెన్సుదారులు ఆర్డర్లు పెట్టిన రకాలనే సరఫరా చేసేందుకు ఏపీఎస్ బీసీఎల్ సిద్ధమవుతోంది. ప్రధానంగా దేశవ్యాప్తంగా లభించే అన్నిబ్రాండ్లను వారంరోజుల్లో అందుబాటులో ఉంచనుంది. రూ.99కే క్వార్టర్ మద్యం విక్రయిస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో నాలుగు నేషనల్ కంపెనీలు ఆ ధరలో అందించేందుకు సిద్ధమయ్యాయి. అవి రెండు మూడు రోజుల్లో అందుబాటులోకి రానున్నాయి.

## జత్వానీ కేసులో ఐపిఎస్ అధికారుల బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** తనపై అక్రమ కేసు బనాయించి అరెస్ట్ చేసి వేదింపులకు గురి చేశారంటూ సినీనటి కాదంబరీ జత్వాని ఇచ్చిన పిర్యాదు ఆధారంగా పోలీసులు నమోదు చేసి కేసును ప్రభుత్వం సిఐడికి బదిలీ చేసినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ హైకోర్టుకు మంగళవారం నివేదించారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం ఐపిఎస్ అధికారులు దాఖలు చేసిన వ్యాజ్యాలకు కౌంటర్ వేసేందుకు కొంత సమయం కావాలని కోరారు. దీంతో విచారణను న్యాయమూర్తి జస్టిస్ వీఆరకే కృపాసాగర్ ఈ నెల 23 కు వాయిదా వేశారు. అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ గతంలోఇచ్చిన ఉత్తర్వులను పిటిషన్లపై తుది నిర్ణయం ప్రకటించేంతవరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు.

## పార్టీకి రంగు కొలమానమా?

### క్యాంటీన్ల వివాదంపై ప్రశ్నించిన హైకోర్టు

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్న క్యాంటీన్‌లకు టిడిపి రంగులు వేస్తున్నారంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. గతంలో గ్రామసచివాలయాలకు బ్లూ కలర్ తొలగించాలని తీర్పు ఇచ్చిన విషయాన్ని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వీటిని అధికార పార్టీకి ప్రచారానికి అనుగుణంగా రంగులు వేసారని తెలిపారు.ఈ దశలో రంగునుబట్టి పార్టీని ఎలా డిసైడ్ చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. అన్నా క్యాంటీన్‌కు ఇంతకు ముందు ఏరంగులు వేశారని అడిగింది. అనంతరం ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను 6 వారాలకు వాయిదావేసింది.

17-10pg2exHMNWJQE.qxd:17-10pg2exHMNWJQE.qxd 1/1/02 7:29 AM Page 1



# భారీ వర్షాలతో అతలాకుతలం



బుధవారం ఒంగోలు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న కలెక్టర్ అన్సారియా

>> చేరడంతో నడకదారిని ,మెట్టుమార్గాన్ని మూసివేశారు. భక్తుల రాకపోకలను గురువారం రాత్రి వరకు పూర్తిగా నిలిపివేశారు. తిరుమల కొండపై భారీగా వరదనీరు ప్రవహిస్తుండటంతో పాపవినాశనం మార్గం మూసివేశారు. జాపాలి ఆలయం, ఆకాశగంగ, శ్రీవారిపాదాలు వెళ్ళే దారులను మూసివేసి భక్తులను అనుమతించడం లేదు. బుధవారం ఉదయం నుండి గురువారం రాత్రి వరకు ఈ ఆంక్షలు అమలుకానున్నాయి.

**క్షేత్ర స్థాయిలో పర్యటించిన కలెక్టర్ అన్సారియా**

జిల్లాను రెడ్‌జోన్‌గా ప్రకటించినందున జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టడంతో పాటు ప్రజలకు తాగునీటికి, విద్యుత్‌కు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి బుధవారం ఉదయం ఒంగోలు నగరంలో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. తొలుత జిల్లా కలెక్టర్ మదర్ థెరిస్సా కాలనీని సందర్శించి నల్లవాగును, అక్కడ పరిస్థితులను పరిశీలించి ఆ ప్రాంత వాసులతో మాట్లాడటం జరిగింది. ఈ కాలనీలో వర్షం నీరు నిల్వకుండా అవసరమైన పూడికతీత పనులు చేపట్టాలని అలాగే విద్యుత్‌కు, తాగునీటికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వ ఉండ కుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఒంగోలు నగరంలోని లోతట్టు ప్రాంతాలైన కేశవ రాజుగుంట, బాలరాంకాలనీ, నేతాజీకాలనీ, నెహ్రు నగర్, మదర్ థెరిస్సా కాలనీ తదితర కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**ఉమ్మడి కడప జిల్లాను ముంచెత్తిన వాన**

బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఉమ్మడి కడప జిల్లాలో భారీ వర్షాలు కురిసాయి. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో ఎడతెరపి లేని వర్షంతో సాయంత్రం 5గంటల నాటికే 14సెంమిమీటర్ల వర్షపాతం నమోదైంది. వీరపునాయుని పల్లె మండలం బుసిరెడ్డి గారి పల్లె వద్ద లో లెవెల్ బ్రిడ్జి కొట్టుకుపోవడంతో సమీప గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాలతో కడప శివారులోని ఆదినిమ్మాయ పల్లె ఆనకట్ట వద్ద 22వేల క్యూసెక్కుల వరద నీరు పోటెత్తింది. ఈ నీటిని అంతా పెన్నా నదిలోకి పంపారు. మరో వైపు గండికోట ప్రాజెక్టుకు 6వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నట్లు జలవనరుల శాఖ ఎస్ఈ శ్రీనివాసులు వార్తకు తెలిపారు. ఈ నీరంతా మైలవరం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కుందూ నదిలో కూడ 14వేల క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. రాజంపేట, నందలూరు మండలాల్లో 54.4, 48.8 మిల్లీ మీటర్ల వర్షంతో పాతూరు, తాళ్లపాక గ్రామాల్లో చేతికి వచ్చిన వరి పంట నీట మునిగింది. రైల్వే కోడూరులో గత 36గంటలకు 25సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు కావడంతో ప్రధాన రహదారి జలమయం అయింది. శెట్టిగుంట పరిసర గ్రామాల్లో వరదనీరు పోటెత్తింది. రైల్వే కోడూరు గుంజన నది పరివాహక ప్రాంతాల్లో నివాసంఉంటున్నవారికి సహాయ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాజంపేట, రైల్వే కోడూరులో లోతట్టు ప్రాంతాలను సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు.

**ఉధృతంగా ఎర్రవాగు, ఉప్పు వాగు**

గడిచిన మూడు రోజులుగా అల్పపీడన ప్రభావంతో కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం వేకువజాము నుంచి కందుకూరు పట్టణంలో భారీ వర్షం నమోదైంది. కందుకూరులో 102.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే లింగసముద్రంలో 97.6, గుడ్లూరులో 85.2, ఉలవపాడులో 72.6, వలేటివారిపాలెంలో 77.6 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. బుధవారం కురిసిన వర్షానికి పట్టణంలో పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో పట్టణంలోలోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టణంలోని జనార్ధన్ కాలనీ, ఉప్పు చెరువు, మహాదేవపురం లేఅవుట్లలో వరదనీరు భారీగా చేరింది. ఆంధ్ర కాలనీ సమీపంలో ఉన్న ఉప్పువాగు పొంగి పొర్లి ఆది ఆంధ్ర కాలనీ, దివారిపాలెం, గనిగుంట, కాకుమానివారిపాలెం, లక్ష్మీ నరసింహాస్వామి, ఎస్టీ కాలనీ ప్రాంతాల ప్రజలు కందుకూరు పట్టణానికి రావడానికి రాకపోకలు జరగకుండా మున్సిపల్, రెవెన్యూ, సచివాలయం సిబ్బంది పర్యవేక్షణలో నిలిపివేశారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు, వాగు దాటే ప్రయత్నం చేయవద్దని అధికారులు సూచనలు ఇచ్చారు. అలాగే కందుకూరు కొండ ముదుసుపాలెం మధ్యలో ఉన్న ఎర్రవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో కందుకూరు, గుడ్లూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దాదాపు20 గ్రామాలు కందుకూరు పట్టణానికి రాకపోకలు స్తంభించిపోయాయి.మరో రెండు రోజుల పాటు ఎడతెరిపి వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఇళ్ల వద్ద ఉండాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయట ప్రయాణం చేయవద్దని కోరుతున్నారు.

## మరో 24 గంటలు పాటు
# అప్రమత్తంగా ఉండాలి
### మత్స్యకారులకు సూచించిన జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీకృష్ణకాంత్

**ఇందుకూరుపేట (నెల్లూరు), అక్టోబరు16, ప్రభాతవార్త :** మరో 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని, సముద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవ్వరు వేటకు వెళ్లొద్దని జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ మత్స్యకారులకు సూచించారు. బుధవారం మండలంలోని మైపాడు సముద్రతీరంలో కలెక్టర్, ఎస్పీ పర్యటించి స్థానిక మత్స్యకారులతో మాట్లాడారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సముద్రంలో ఎవరు వేటకు వెళ్లరాదని, మరో 24 గంటలపాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. జిల్లాలో జలదంకి, కావలిలో అత్యధికంగా వర్షపాతం నమోదైనట్లు కలెక్టర్ చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి భోజనం, తాగునీరు, మందులు మొదలైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 500 మందికి పైగా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎవరు అధైర్యపడొద్దని, జనజీవనానికి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ మత్స్యకారులకు భరోసా ఇచ్చారు.

# కేంద్ర ఉద్యోగులకు మూడు శాతం డిఎ పెంపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని (డిఎ) 3 శాతం పెంచేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. తాజా పెంపుతో ఇప్పవరకు ఉన్న 50 శాతం డిఎ 53 శాతానికి చేరనుంది. ఈ యేడాది జూలై 1వ తేదీ నుంచే దీన్ని అమలు చేయనున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. దీని వల్ల కేంద్ర ఖజానాపై రూ. 9,448 కోట్ల అదనపు భారం పడనుందని పేర్కొన్నారు. డిఎ పెంపుతో దాదాపు కోటిమంది ఉద్యోగులు, పెన్షనర్లు ప్రయోజనం పొందనున్నారు. కాగా.. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ యేడాది మార్చిలో డిఎను 4 శాతం పెంచిన సంగతి తెలిసిందే. యేటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డిఎను కేంద్రం సవరిస్తూ ఉంటుంది.

## రూ. కోటి పైగా విలువైన
# పల్లాడియం లోహం స్వాధీనం
### నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన పరవాడ పోలీసులు



బుధవారం మీడియాతో ఎస్పీ దీపిక, పోలీసు అధికారులు

**అనకాపల్లి , అక్టోబరు 16 ప్రభాతవార్త:** సుమారు కోటి రూపాయల విలువైన పలాడియం మెటల్‌ను చోరీ చేసిన నిందితులను పరవాడ పోలీసులు నాలుగు రోజులలో పట్టుకుని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. నిందుతులు ఏ1 చింతకాయల రాజు, (ముత్యా లమ్మపాలెం), ఏ2 ముదునూరు వినీత్‌వర్మ, (విజయనగరం జిల్లా) ఏ3 చింతకాయల మురళీ(ముత్యాలమ్మ పాలెం) ఏ4 కనుమూరి రామచంద్ర రాజు (అక్కిరెడ్డిపాలెం)లను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఫార్మాసిటీలో రవీంద్ర హీరేయస్ కంపెనీ ,కార్బన్ ఉత్ప్రేరకాలపై సపోర్టు చేసే మెటల్ తయారీలో ఉందని ఈఉత్ప్రేరకాలు అనేక ఫార్మా కంపెనీలు ఉపయోగించే పల్లాడియం అనే ఖరీదైన లోహంతో తయారు అవుతాయని అన్నారు. యూనిట్ ప్రధాన వ్యాపారం తాజా ఉత్ప్రేరకాన్ని తయారు చేయడం వాడిన ఉత్ప్రేరకం యొక్క రీసైక్లింగ్ ఆప్రక్రియలో పల్లాడియం మెటల్‌ను డ్రైయర్‌లలో ఉంచి ఆరబెడతారని అన్నారు. ఈ నెల 9న ప్రొడక్షన్ బ్లాక్‌లోఉన్న డ్రైయర్‌లో రాత్రి పూట ఆరబెట్టడం కోసం 4.2 కిలోల పల్లాడియంను సాయంత్రం 4 గంటలకు ఉంచారని దానికి తాళం కూడా వేశారని అన్నారు. ఆ రోజు కూడా ఎప్పటిలాగే ఉదయం 8గంటల సమయంలో తాళంకప్ప లేకపోవడం డ్రైయర్ తెరవబడి ఆందులో నుంచి పల్లాడియం మెటల్‌ను దొంగతనం చేసినట్లుగా కంపెనీ యాజమాన్యం గుర్తించారని అన్నారు. అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన్‌రావు పరవాడ సబ్‌డివిజన్ డిఎస్పీ కె.వి.సత్యనారాయణ పర్యవేక్షణలో 15వ తేదీ సాయంత్రం 7 గంటలకు తానం శ్మశాన వాటిక వద్ద పై నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారు నుంచి ఈ కేసులో చోరీ అయిన మెత్తం పల్లాడియం మెటల్‌ను స్వాదీనం చేసుకున్నామని తెలిపారు.



రాష్ట్రపతి ముర్ము బుధవారం అల్జీరియానుంచి మారిటానియాకు చేరుకున్న దృశ్యం

# న్యాయమూర్తులు

>> న్యాయ కళాశాలలో న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. మాజీ ఎజి పి .వేణుగోపాల్ వద్ద వృత్తిని ప్రారంభించారు. 2019లో ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. ట్యాక్స్, రెవెన్యూ, భూ సేకరణ, సివిల్, క్రిమినల్ చట్టాలపై అనుభవం గడించారు. చల్లా చంద్రమ్మ నారాయణ దంపతులకు గుణరంజన్ జన్మించారు. అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందినవారు. తండ్రి నారాయణ న్యాయవాది. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండరామ్ గుణరంజన్‌కు సోదరుడి వరుస అవుతారు. 2001 మార్చి 21న బార్ కౌన్సిల్‌లో పేరు నమోదుచేసుకున్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు వివిధ ట్రైబ్యునళ్లలో రెండు దశాబ్దాలుగా న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్నారు. సివిల్, క్రిమినల్ చట్టాలతోపాటు విద్యుత్ సంబంధ పర్యావరణ, ట్యాక్స్,కంపెనీ లా, దివాలా తదితర చట్టాలపై అపార అనుభవంగడించారు. పలు ప్రఖ్యాత సంస్థలకు న్యాయ సలహాదారుగా వ్యవహరి స్తున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 218665
2nd Prize Rs.7000/- 36481
3rd Prize Rs.3500/-
10533 19907 30782 33197 47234
47905 49105 51449 53199 89962
4th Prize Rs.200/-
3353 3995 4069 4509 4700
4896 7981 8872 9078 9809
5th Prize Rs.100/-
0088 2911 2958 3150 3558
4466 6876 8146 9609 9747
6th Prize Rs.50/-
0132 1466 2952 4469 5498 7529
0160 1524 2967 4471 5520 7766
0214 1666 3078 4563 5536 8210
0361 1877 3192 4593 5688 8594
0368 1891 3202 4673 5759 8815
0388 2062 3285 4680 5873 8816
0522 2152 3368 4721 6498 8909
0590 2227 3371 4739 6525 8959
0707 2411 3475 4816 6608 9077
0883 2429 3688 4893 7219 9095
1081 2513 3755 4933 7230 9409
1099 2536 3925 5024 7275 9473
1332 2618 4045 5109 7406 9490
1346 2735 4074 5135 7437 9549
1364 2785 4108 5222 7450 9589
1372 2832 4199 5278 7461
1413 2866 4360 5352 7478

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 670637
2nd Prize Rs.7000/- 31998
3rd Prize Rs.3500/-
03644 04728 06572 12918 21438
44334 49678 69216 69265 74373
4th Prize Rs.200/-
0473 1570 3240 3562 4976
5146 7744 9041 9268 9867
5th Prize Rs.100/-
1732 2942 4499 4652 4854
5448 6464 6571 6876 9227
6th Prize Rs.50/-
0185 1713 3072 4700 7110 8961
0239 1776 3302 4716 7486 8993
0337 1837 3359 4737 7635 9048
0347 1957 3391 4754 7661 9111
0490 1968 3472 4763 7730 9139
0563 2036 3494 5499 7767 9149
0649 2197 3522 5804 8118 9235
0717 2237 3552 5852 8150 9300
0765 2261 3623 5927 8154 9340
0782 2327 3688 5954 8245 9410
0792 2452 3784 6005 8259 9503
1402 2505 3835 6447 8275 9619
1434 2740 4133 6459 8374 9620
1525 2751 4221 6500 8500 9778
1533 2759 4339 6808 8721 9834
1668 2864 4386 6863 8796
1679 2933 4441 7107 8940

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 694855
2nd Prize Rs.7000/- 05419
3rd Prize Rs.3500/-
02283 04507 22949 40359 50481
65401 68402 70246 81258 87756
4th Prize Rs.200/-
0339 0394 0810 3530 3958
4718 5380 5591 5635 9982
5th Prize Rs.100/-
0823 1419 2513 4094 5622
8638 9050 9489 9907 9920
6th Prize Rs.50/-
0272 1813 4225 5450 7032 8266
0312 1989 4390 5494 7105 8320
0383 1993 4423 5847 7112 8526
0690 2139 4508 5870 7372 8583
0752 2224 4527 6046 7459 8775
1002 2302 4578 6246 7537 8814
1032 2329 4609 6264 7576 8994
1216 2387 4642 6331 7635 9065
1241 2459 4681 6379 7715 9224
1282 2553 4712 6448 7717 9506
1301 2678 4722 6518 7880 9776
1375 3703 4795 6571 7922 9836
1442 3822 4896 6634 7980 9844
1445 3993 4940 6662 8003 9950
1480 4087 5067 6679 8132 9981
1705 4174 5286 6870 8203
1805 4175 5397 6940 8249

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 251766
2nd Prize Rs.7000/- 21829
3rd Prize Rs.3500/-
10887 14033 32432 33789 57138
76264 78583 78828 93621 93685
4th Prize Rs.200/-
0211 0470 2049 2798 3446
3669 3820 7185 7881 8461
5th Prize Rs.100/-
0691 0780 5280 5642 5799
7016 8158 8425 8928 8960
6th Prize Rs.50/-
0134 1900 3398 4777 6490 8551
0182 1942 3403 4800 6622 8766
0315 2005 3538 4908 6656 8822
0345 2056 3689 5083 6914 8835
0452 2106 3786 5101 6960 9264
0648 2169 3877 5160 6975 9276
0683 2212 3899 5295 7105 9336
0729 2395 3922 5313 7218 9366
0834 2450 4159 5364 7230 9382
0851 2520 4165 5427 7371 9502
0859 2715 4192 5442 7415 9525
0863 2831 4396 5476 7532 9682
0908 2861 4425 5871 7644 9825
1099 2932 4530 6244 7681 9884
1696 3164 4547 6271 7899 9928
1711 3279 4620 6343 8473
1758 3329 4672 6443 8518

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 542814
2nd Prize Rs.7000/- 00063
3rd Prize Rs.3500/-
17229 20263 20309 28340 33985
74478 77645 78913 82116 96357
4th Prize Rs.200/-
1772 3647 3754 4847 5361
5455 7044 7397 8145 9971
5th Prize Rs.100/-
0870 3147 4826 5589 5876
6723 7573 8622 8904 9291
6th Prize Rs.50/-
0046 1916 2912 5276 6822 8643
0123 2010 3024 5363 6951 8752
0235 2014 3039 5515 6974 8896
0332 2046 3047 5570 7465 8899
0370 2047 3180 5599 7519 8965
0410 2202 3229 5711 7541 9062
0413 2247 3381 5789 7572 9110
0469 2289 3474 5824 7576 9160
0475 2378 3750 5941 7643 9246
0834 2408 3878 6098 7749 9259
1282 2437 3989 6246 7940 9265
1304 2474 4204 6274 7944 9425
1319 2497 4210 6372 8143 9474
1404 2583 4449 6504 8185 9650
1537 2653 4635 6529 8252 9683
1562 2670 4811 6796 8575
1729 2704 5221 6808 8620

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 264126
2nd Prize Rs.7000/- 23958
3rd Prize Rs.3500/-
07649 23974 29045 32782 54492
55993 58134 67689 75756 98536
4th Prize Rs.200/-
0199 3098 3331 4079 4879
5523 7275 7709 8347 8717
5th Prize Rs.100/-
1453 1602 2353 2672 5077
6006 6254 7436 8460 9166
6th Prize Rs.50/-
0020 1849 4181 6071 7831 8953
0046 1855 4291 6251 7939 8971
0098 1868 4319 6277 7978 9049
0225 1960 4348 6308 8068 9202
0256 2408 4647 6311 8215 9257
0365 2538 4658 6386 8230 9339
0642 2781 4800 6533 8242 9410
0693 2913 4913 6698 8254 9489
0711 3028 4975 6737 8344 9674
0731 3135 5091 6874 8360 9733
0886 3302 5110 7097 8369 9761
1035 3316 5164 7116 8383 9856
1277 3564 5226 7237 8556 9897
1496 3640 5362 7409 8614 9942
1727 3800 5365 7701 8765 9980
1757 4105 5427 7702 8906
1787 4169 5560 7784 8930

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 385999
2nd Prize Rs.7000/- 49768
3rd Prize Rs.3500/-
01490 09424 33220 51222 61195
66832 68159 71046 74985 82506
4th Prize Rs.200/-
0774 1045 1168 2778 4475
6047 6930 7222 7813 8035
5th Prize Rs.100/-
0324 1115 1551 1960 3184
6145 7195 7524 7808 9728
6th Prize Rs.50/-
0051 2065 3541 5188 6909 8728
0306 2266 3549 5357 7056 8845
0548 2322 3649 5607 7067 8891
0685 2473 3665 5678 7107 8941
0700 2654 3768 5759 7153 9112
0832 2870 3792 5792 7256 9352
0988 2917 3898 5917 7363 9665
1031 2919 4099 5942 7389 9726
1227 2982 4326 6045 7721 9744
1300 3106 4394 6111 7826 9762
1308 3111 4477 6112 8021 9807
1411 3113 4720 6413 8042 9882
1586 3230 4919 6452 8133 9917
1845 3291 4954 6833 8200 9943
1860 3297 5002 6845 8332 9954
1895 3384 5130 6867 8537
1949 3527 5131 6898 8693

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 173300
2nd Prize Rs.7000/- 60727
3rd Prize Rs.3500/-
01832 40975 41880 50157 51900
59611 64266 65831 76248 99280
4th Prize Rs.200/-
1921 2625 2698 4034 4343
5088 5468 5570 6740 6891
5th Prize Rs.100/-
1891 2390 3257 3274 4839
6285 7579 8077 9016 9109
6th Prize Rs.50/-
0414 2420 4213 5536 6503 8638
0518 2571 4341 5546 6571 8640
0548 2578 4422 5583 6722 8786
0599 2833 4497 5665 6861 8865
0631 3281 4520 5687 6900 8907
0683 3432 4648 5771 6931 8920
0701 3434 4875 5981 6991 9081
0875 3498 4932 5986 7022 9388
1010 3550 5020 5999 7051 9466
1251 3629 5025 6042 7069 9475
1394 3828 5032 6080 7470 9618
1432 3840 5064 6093 7543 9654
1713 3846 5079 6152 7636 9696
1822 3989 5085 6184 7755 9859
2150 3994 5219 6250 7859 9922
2262 4041 5294 6266 8053
2288 4118 5423 6350 8590

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 745268
2nd Prize Rs.7000/- 93869
3rd Prize Rs.3500/-
18529 21988 38093 41465 43883
45428 56659 59638 60363 75387
4th Prize Rs.200/-
0301 2167 3872 4731 5819
6366 7627 8523 9338 9967
5th Prize Rs.100/-
0726 0799 1801 4116 5556
6159 7110 8146 8540 9764
6th Prize Rs.50/-
0073 1273 3158 5066 6687 8118
0084 1331 3294 5074 6714 8140
0189 1391 3445 5112 6750 8193
0239 1531 3656 5195 6876 8599
0513 1804 3740 5247 6908 8958
0596 2096 3783 5390 7049 9035
0624 2308 3817 5545 7052 9078
0647 2347 3858 5559 7066 9138
0839 2358 4025 5990 7121 9281
0870 2395 4249 6113 7167 9470
0871 2742 4285 6161 7295 9528
0891 2744 4428 6227 7341 9542
0922 2760 4521 6336 7366 9730
0932 2777 4752 6450 7385 9920
0967 2887 4835 6548 7471 9965
1037 3020 4861 6555 7527
1042 3107 4957 6639 8039

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 434499
2nd Prize Rs.7000/- 58700
3rd Prize Rs.3500/-
10702 15329 16661 30271 34498
60492 60736 66311 78428 91790
4th Prize Rs.200/-
0574 2734 3795 3928 4010
7643 8895 9140 9806 9892
5th Prize Rs.100/-
0029 1350 3048 4574 5368
7075 7298 8966 9911 9986
6th Prize Rs.50/-
0141 2413 4616 6409 8034 9039
0263 2597 4627 6537 8039 9135
0287 2732 4799 6636 8117 9362
0341 2899 4867 6640 8208 9470
0482 2989 4902 6726 8217 9536
0730 3099 4948 6770 8249 9689
0796 3402 5041 6934 8346 9695
1150 3529 5405 7087 8365 9704
1188 3561 5460 7102 8396 9741
1240 3671 5620 7271 8640 9790
1528 3901 5908 7454 8644 9881
1643 3949 5941 7502 8722 9898
1654 4035 6036 7654 8764 9924
1879 4246 6091 7709 8796 9983
2167 4293 6114 7956 8856 9993
2199 4406 6155 7984 8979
2385 4423 6284 7991 9000

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 859322
2nd Prize Rs.7000/- 61988
3rd Prize Rs.3500/-
15635 26536 26858 37270 48804
61452 72561 83217 83772 94413
4th Prize Rs.200/-
0586 0775 3746 4246 5265
5413 6599 7024 7051 9356
5th Prize Rs.100/-
0539 1359 1468 2983 3094
3373 5438 5569 6662 9472
6th Prize Rs.50/-
0068 1627 3099 4296 6542 8085
0089 1816 3115 4583 6591 8395
0183 1829 3135 4752 6736 8441
0203 1875 3144 4985 6920 8610
0378 1941 3370 5063 7010 8732
0497 1946 3488 5088 7233 8895
0621 1976 3550 5103 7271 8925
0750 2387 3586 5112 7321 9014
0806 2454 3650 5115 7403 9036
0829 2479 3665 5231 7545 9226
0861 2556 3769 5277 7586 9267
0961 2568 3791 5625 7598 9315
1197 2573 3980 5689 7603 9763
1370 2728 4024 6027 7604 9852
1471 2909 4089 6057 7707 9917
1506 3059 4108 6384 7824
1609 3075 4286 6465 7923

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 193816
2nd Prize Rs.7000/- 82371
3rd Prize Rs.3500/-
14410 25220 25780 36354 36888
47911 58491 58852 69380 71492
4th Prize Rs.200/-
0162 0508 2395 4264 4480
4611 6396 6427 7021 9967
5th Prize Rs.100/-
1165 2051 2571 3489 3860
4815 4885 5124 7534 9992
6th Prize Rs.50/-
0013 1754 3321 4894 6518 8439
0089 1918 3366 4905 6574 8573
0152 1991 3428 4952 6579 8576
0251 1994 3467 4982 6699 8678
0268 2013 3734 5121 6914 8901
0327 2085 3742 5188 7143 9034
0409 2089 3781 5248 7268 9066
0419 2209 3950 5454 7390 9210
0470 2373 4072 5459 7541 9302
0558 2547 4118 5613 7570 9391
0590 2738 4127 5667 7597 9504
0669 2770 4206 5834 7718 9670
0684 3124 4237 6058 7941 9812
1153 3158 4241 6082 7984 9852
1180 3215 4607 6104 7989 9883
1285 3281 4880 6207 8129
1341 3283 4887 6388 8217

# పారిశ్రామికవేత్త లక్ష్యం

>> వేశంలో చర్చించారు.నూతన పారిశ్రామిక విధానం అమలు చేయడంతో పాటు అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించే నూతన పారిశ్రామిక విధానంపై విస్తృత ప్రచారం చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది.ముందుగా పెట్టుబడులు పెట్టిన వారికి అదనంగా ప్రోత్సాహకాలు ఇచ్చేలా ప్రతిపాదనలు మంత్రిమండలిలో చేసారు.ఎక్కువ ఉద్యోగాలిచ్చే కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా మంత్రి మండలి ప్రతిపాదించింది.క్లీన్ ఎనర్జీ. పారిశ్రామిక పాలసీకి ఆమోదం మంత్రి మండలి తెలిపింది. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తామన్నారు.అయిదు జోన్లలో విశాఖ,రాజమండ్రి, తిరుపతి,విజయవాడ లేదా గుంటూరు.అనంతపురంలో అయిదు ఇన్నోవేషన్ హబ్‌లుంటాయన్నారు.ఆధునీక టెక్నాలాజీని ప్రజలకు మరింత చేరువ చేస్తాం, కొత్త పాలసీలతో ఏపీలో పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి,.నాలెడ్జ్ ఎకానమీకి ఇన్నోవేషన్ హబ్‌గా మారాలన్నారు కృష్ణా జలాలు రాయలసీమకు ఇవ్వొచ్చని చెప్పింది ఎన్టీఆర్ అన్నారు.తమ ప్రభుత్వం అది చేసి చూపిందన్నారు.,నదుల అనుసంధానంతోనే ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచుతామన్నారు.

**ఇసుక విధానంలో జోక్యం చేసుకోవద్దు**

ఎన్డీఏ ప్రభుత్వ ఉచిత ఇసుక లక్ష్యం నేరవేరి తీరాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.మంత్రి మండలి సమావేశం తరువాత అందుబాటులో ఉన్న మంత్రులతో ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానంపై ఫిర్యాదులు రావడం పట్ల అసహనం వ్యక్తం చేసారు.10 రోజుల్లో మార్పు రాకుంటే ఉపేక్షించనని స్పష్టం చేసారు. ఏ స్థాయిలో తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇసుక విరివిగా దొరకాలన్నారు.అన్ని బంధనాలు తొలిగించి, రవాణా, తవ్వకం చార్జీలు కూడా వీలైనంత తక్కువ ధర ఉండేలా చర్యలు తీసుకకుంటూ ఉచిత ఇసుక అందించి తీరాలని తేల్చి చెప్పారు.

# నోటీసులు

>> చేశారు. ఈ పరిణామాల నడుమ తనపై ఎటాంటి కేసు లేకుండా ఎలా నోటీసులు ఇస్తారని సజ్జల మీడియాతో వ్యాఖ్యానించారు.రెడ్‌బుక్ రాజకీయాలకు ఎంత మాత్రం భయపడమన్నారు. చంద్రబాబు దుర్మార్గపు ఆలోచనలు ప్రజలు గమనిస్తున్నారన్నారు.

# ఎపిని 2047 నాటికి స్వర్ణాంధ్ర మానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారుస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని 2047 నాటికి స్వర్ణాంధ్ర మానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారుస్తామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.జీరో బడ్జెట్,నేచురల్ ఫ్మారింగ్‌కు ఎపిని చిరుమామాగా మారుస్తానన్నారు. ఈ ఏడాది నవంబరు మొదటి వారంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తామన్నారు. ఎపి సచివాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో మార్కెటింగ్ వచ్చేలా మన ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. గ్రీన్ ఎనర్జీ,నదుల అనుసంధానం, పోర్టులను కుడా అనుసంధానం చేస్తామన్నారు.49 బిలియన్ డాలర్ల ఎగుమతులు, రూ.30లక్షల కోట్ల పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు, ఉత్పత్తి వ్యయం తగ్గేలా చర్యలు ఉంటాయన్నారు.విశాఖ నుంచి భావనపాడు వరకు రహదారి నిర్మిస్తామన్నారు.భావనపాడులో 10వేల ఎకరాల్లో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తాం,. ఉత్తరాంధ్రను కుడా పోర్టులు, టూరిజంతో అభివృద్ధి చెందులా కార్యాచరణ ఎంఎస్ఎంఈలను బలోపేతం చేసి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామన్నారు.ఇంతకు ముందే మంత్రివర్గ సమావేశం నిర్వహించామన్నారు, థింక్ గ్లోబల్లీ,యాక్ట్ గ్లోబలీ నినాదంతో ముందుకు వెళ్తామన్నారు. ఒకే సారి ఆరు కొత్త పాలసీలు తీసుకొచ్చామన్నారు. ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రి యల్,క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలు తీసుకొచ్చామన్నారు. వన్‌ఫ్యామిలీ- వన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదంతో వెళ్తున్నామన్నారు, ఉద్యోగం చేయడం కాదన్నారు. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. కొత్త పాలసీలు రాష్ట్ర ప్రగతిని మారుస్తాయన్నారు. రాష్ట్రంలోమాదక ద్రవ్యాలు, డ్రగ్స్, అక్రమ మద్యం, బాదితుల పునరావాసం వంటి తదితర అంశాలపై అధ్యయనం చేయడంతో పాటు సిఫార్సులు చేసేందుకు మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదంతెలిపిందన్నారు

# గోధుమ సహా 6 పంటలకు ఎంఎస్‌పి పెంపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే, రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పిఎం అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్‌కు రూ.35 వేల కోట్లు ఇచ్చేందుకు ఆమోద ముద్ర వేసింది. రబీ పంట సీజన్‌కు సంబంధించి నాన్, యూరియా ఎరువులకు రూ.24,475 కోట్ల సబ్సిడీకి పచ్చజెండా ఊపింది.

2025,26 మార్కెటింగ్ సీజన్‌కు గాను రబీ పంటలకు కనీస మద్దతు ధరను పెంచింది. క్వింటాల్ గోధుమపై ఎంఎస్‌పిని తాజాగా రూ.150కు పెంచడంతో గతంలో రూ.2275గా ఉన్న కనీస మద్దతు ధర రూ.2425కు పెరిగినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

## వారం - వర్జ్యం

తేది : 17-10-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పౌర్ణమి సా.4.56
రేవతి సా.4.19
వర్జ్యం : ఉ.5.48-7.12
దు.ఉ.10.04-10.51 (2) మ.2.45-3.32,
శుభసమయం: ఉ.7.40-8.10,సా.4.30-5.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం:** వాహనాలు, ఆరోగ్య విషయాలలో కాస్త మెలకువ అవసరం. మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**మిథునం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. సోదరుల నుండి ఆస్తిలాభాలు పొందుతారు.

**కర్కాటకం:** సంఘంలో గౌరవం పొందుతారు. కళలు, రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారు సన్మాన యోగాలు పొందుతారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. షేర్లు భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి.చర్చ గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృశ్చికం:** కొత్త ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానం నుండి ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** అందరిని ఆకట్టుకుని, ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. సంఘంలో ప్రత్యేక గౌరవం పొందుతారు.

**మకరం:** పనులు అప్రయత్నంగా పూర్తి కాగలవు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. కొత్త పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మీనం :** కోర్టుకేసుల నుండి బయట పడతారు. పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

17-10Pg3exHMNWJQET.qxd:17-10Pg3exHMNWJQET.qxd 1/1/02 6:53 AM Page 1





## నేడు హార్యానా వెళ్లనున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం హర్యానా పర్యటనకు వెళ్లనున్నారు. నయాబ్ సింగ్ సైనీ హర్యానా ముఖ్యమంత్రిగా రేపు ప్రమాణం చేయనున్నారు. ఆయన ఆహ్వానం మేరకు ఈ ప్రమాణ స్వీకారానికి చంద్రబాబు హాజరుకానున్నారు. గురువారం ఉదయం 9 గంటలకు విజయవాడ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి 11 గంటలకు చండీఘర్ చేరుకుంటారు. 12 గంటల నుంచి 2 గంటల మధ్య పంచకుల సెక్టార్ 5లోని దసరా గ్రౌండ్‌కు సీఎం చంద్రబాబు వెళతారు. అక్కడ నయాబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 3గంటల నుండి రాత్రి 7గంటల వరకు నిర్వహించే మీటింగ్‌లో పాల్గొంటారు. తర్వాత రాత్రి 10గంటలకు అక్కడి నుంచి సీఎం చంద్రబాబు బయలుదేరి విజయవాడకు వస్తారు.



## డి.సిఎం ఆదేశాలతో కృష్ణాజిల్లా 44 గ్రామాల్లో నీటి శాంపిల్స్ సేకరణ

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలోని 44 గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు నీటిశాంపిల్స్ సేకరిస్తున్నారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో మూడు బృందాలుగా అధికారులు శాంపిల్స్ సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నటరాజ్ మాట్లాడుతూ 44 గ్రామాల్లో తాగునీటి వనరుల నాణ్యతను పరిశీలిస్తున్నామన్నారు. సేకరించిన శాంపిల్స్ ల్యాబ్‌లో పరీక్షిస్తున్నామని ఆయన తెలిపారు. 17న తేదీ సాయంత్రం వరకు పూర్తి స్థాయిలో రిపోర్టును అధికారులకు అందజేస్తామన్నారు. మూడు ఏడుళ్లుగా మరమ్మతులు లేకపోవడంతో ఫిల్టర్‌బెడ్లు పూర్తిగా పాడై నీటిని శుద్ధి చేయలేకపోతున్నాయన్నారు. ఫిల్టర్ మరమ్మతులు చేసేందుకు 3.30కోట్ల రూపాయలతో అంచనాలను ఉన్నతాధికారులకు పంపామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నటరాజ్ పేర్కొన్నారు.

## సమాజంలో అందర్నీ ఒకటి చేసేది క్రీడలే..

### 16వ ఈశా ఫౌండేషన్ గ్రామోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ, అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** 16వ ఈశా ఫౌండేషన్ గ్రామోత్సవం వేడుకలకు సంబంధించిన గోడ పత్రికను సచివాలయంలోని రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈశా ఫౌండేషన్ వారు గ్రామోత్సవం అనే ప్రత్యేకమైన క్రీడ వేడుకను నిర్వహించడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఆటలు ఆడడం ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని, వ్యసనాలు అనారోగ్యకరమైన జీవనశైలి నుండి ప్రజలను బయటకు తీసుకురావడానికి సహాయపడుతుందని, కలిసి ఆటలు ఆడేటప్పుడు అందరూ తమ గుర్తింపులను వదిలి ఆటలో లీనమవుతారని, సామాజిక అవధులను దాటి అందరినీ ఒక్కటి చేసి సమాజంలో సామరస్యాన్ని ఆరోగ్యకరమైన పోటీస్ఫూర్తిని పెంపొందిస్తుందని ఆటగాళ్లలో ఆత్మగౌరవాన్ని ఆత్మవిశ్వాసం కలిగిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## విద్యార్థులను రోడ్డుపై నిలబెట్టిన యాజమాన్యం

### ఓ ప్రైవేటు కాలేజీలో దారుణం

**విజయవాడ అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఫీజు కట్టలేదని సుమారు 30 మంది విద్యార్థులను బుధవారం తెల్లవారుజామున నుంచే రోడ్డుపై నిలబెట్టింది ఓ ప్రైవేటు కళాశాల యాజమాన్యం. విజయవాడనగరశివారుల్లోని కానూరు 100అడుగుల రోడ్డులోని ఓ కార్పొరేట్ కళాశాల స్టూడెంట్స్‌కి సకాలంలో ఫీజు కట్టలేదన్న సాకుతో ప్రిన్సిపాల్ పనిష్మెంట్ ఇచ్చారు, శిక్ష పేరుతో రోడ్డుపై నిలబెట్టించారు.. ఇళ్లకు ఫోన్లు చేసి ఏడుస్తూ తమ పేరెంట్స్ కు సమాచారం విద్యార్థులు సమాచారం అందించారు.. ఒకవైపు చదువుల ఒత్తిడి మరోవైపు ఫీజు కట్టకపోవడంతో అవమానం. పిల్లల గురించి ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు.

# 31న దీపావళి ఆస్థానం, నవంబరు 4న నాగుల చవితి



**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 31తేదీ గురువారం దీపావళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయంలోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. సాధారణంగా దీపావళి అందరికీ పవిత్రమైన పండుగ. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆరోజు ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. అదేరోజు సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. సాయంత్రం ఓడు(మట్టి కుండలతో తయారైన వాటిల్లో)దీపాలను వెలిగిస్తారు. ఆలయం ఆవరణలో, పరిసరాల్లో నేతిదీపాలు వెలిగించి స్వామివారిని ఆనందింపజేస్తారు.

**నవంబర్ 4ననాగులచవితి," ఎద్దశేష వాహానం:** దీపావళి పర్వదినం నాల్గవరోజు నాగులచవితి పర్వదినాన్ని వేడుకగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా నవంబర్ 4వతేదీ సోమవారం సాయంత్రం తిరుమలలో పెద్దశేషవాహన సేవ నిర్వహిస్తారు. ఏడుతలల శేషునిపై మలయప్ప ఉభయదేవేరులతో కలసి ఊరేగుతారు.

## రైల్వే బోర్డు కీలక విభాగాల సభ్యుల నియామకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 16 ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో కేంద్ర మంత్రి శాఖ పరి పాలన ప్రధాన కార్యాలయమైన రైల్వే బోర్డులో భారతీయ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (ఐఆర్ఎంఎస్)కు చెందిన నాలుగు కీలక విభాగాల సభ్యులు, మరో జనరల్ మేనేజర్ పోస్టులకు అర్హులైన అధికారుల నియామకానికి కేంద్ర క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. రైల్వే బోర్డు ట్రాక్షన్/రోలింగ్ స్టాక్ సభ్యుడిగా బ్రజ్ మోహన్ అగర్వాల్‌ను, మౌలిక సదుపాయాలకల్పన విభాగం సభ్యుడిగా నవీన్ గులాటిని, భద్రతా విభాగం డైరెక్టర్ జనరల్‌గా హరి శంకర్ వర్మ, మానవ నరుల విభాగం డైరెక్టర్ జనరల్‌గా ఆర్.రాజగోపాల్‌తోపాటు రైల్‌వీల్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్‌గా సివి రామన్‌లపేర్లను సూచిస్తు రైల్వే మంత్రిత్వశాఖ చేసిన సిపార్సులను కేంద్ర నియామకాల క్యాబినెట్ కమిటీ ఆమోదించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించా

### తిరుమలలో తమిళనాడు మాజీ సిఎం ఓపిఎస్



**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడులోని ప్రజలందరికీ మంచి జరగాలని, ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు తమిళనాడు మాజీ సిఎం ఓ.పన్నీర్‌సెల్వం తెలిపారు. బుధవారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు: ఎఒ సంధ్యారాణి



**గురజాల, అక్టోబరు 16 ప్రభాతవార్త:** ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో సంధ్యారాణి హెచ్చరించారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని చర్లగుడిపాడు గ్రామంలో ఆమె పర్య టించారు. గ్రామంలోని ఎరువుల దుకాణాలను ఆమె పరిశీలించారు. దుకాణంలోని స్టాక్, రిజిష్టర్, బిల్ పుస్తకాలను తనిఖీ చేశారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్ప నిసరిగా బిల్లు అందించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఎరువులు అమ్మిన వెంటనే ఈపాస్ తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. అలాగే పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అమెరికా టెక్సాస్‌లో రోడ్డు ప్రమాదం: తిరుపతి జల్లా చిట్టత్తూరు యువతి మృతి


### గ్రామంలో విషాదఛాయలు



మృతిచెందిన చిట్టత్తూరు గ్రామానికి చెందిన హరిత(ఫైల్)

**తొట్టంబేడు, అక్టోబరు 16 ప్రభాతవార్త:** బతుకుజీవనం కోసం అమెరికాలోని టెక్సాస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం చిట్టత్తూరు గ్రామానికి చెందిన దేగపూడి భాస్కర్‌రెడ్డి, లత దంపతుల కుమార్తె దేగపూడి హారితకు 2022 ఫిబ్రవరి 11న కెవిబిపురం మండలం కాళంగి ఆదరం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ పూర్తిచేసిన సాయిచందుతో వివాహం జరిపించారు. మృతిచెందిన హరిత తండ్రి భాస్కర్‌రెడ్డి కెవిబిపురం మండలం అంజూరుపాళెం పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా పని చేస్తున్నాడు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు పెద్దకుమార్తె హరిత సాఫ్ట్‌వేర్ పూర్తిచేసుకున్న అనంతరం ఉద్యోగాలవేటలో అమెరికాలోని టెక్సాస్ సమీపంలోని హరిత భర్త సాయిచందు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నాడు. భార్య హరిత మరో కొద్దిరోజుల్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగంలో చేరాల్సి ఉంది. వారం చివరి రోజుల్లో సెలవు కావటంతో హరిత, ఆమె భర్త సాయిచందు, తొట్టంబేడు మండలం పెద్దకనపర్తి గ్రామానికి చెందిన న్యాయవాది రమేష్‌నాయుడు కుమారుడు శివ(32). గూడూరుకు చెందిన తిరుమలగోపితో పాటు టెక్సాస్ నుంచి డల్లాస్‌కు వెళ్ళి వస్తుండగా ఎదురుగా వస్తున్న కారును డీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న హరిత, శివ, గూడూరుకు చెందిన తిరుమలగోపిలు అక్కడికక్కడే మృతిచెందారు. కారును నడుపుతున్న హరిత భర్త తీవ్రంగా గాయపడి కారులో నుంచి మంటలు రావడంతో సాయిచందు తీవ్రగాయాలకు గురై ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఎన్నో ఆశలతో తమ బిడ్డల జీవితాలు ఉన్నతంగా ఉండాలని కాయకష్టం చేసి చదివించి వారిని విదేశాలకు పంపితే అక్కడ బిడ్డలు బాగుంటారనుకుంటే విధి వారిని దూరం చేసింది. శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు గ్రామానికి చెందిన దేగపూడి భాస్కర్‌రెడ్డి, లతలు శ్రీకాళహస్తి పట్టణంలోని బంగారమ్మ కాలనీలో నివాసం ఉంటున్నారు. తమ బిడ్డలు బాగుండాలనే కోరికతో లక్షలు వెచ్చించి వారిని విదేశాలకు పంపారు. అయితే వారు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో కుటుంబసభ్యుల రోధన వర్ణణాతీతంగా మారింది. తమ బిడ్డల భవిష్యత్తుకోసం అప్పులు చేసి వారిని విదేశాలకు పంపితే విగతజీవుగా మారడంతో వారి ఆర్తనాధాలను ఆపేందుకు ఎవ్వరితరం కాలేదు. ఎదురుగా వస్తున్న కారులో ఇద్దరు మహిళలు మాత్రమే నడిపినట్లు సమాచారం. మృతిచెందిన వారి మృతదేహాలను చేర్చేందుకు రెండురోజులు పడుతుందని సమాచారం. ఏది ఏమైనా అమెరికాలో మనదేశంలోని తిరుపతి జిల్లాకు చెందిన వారు మృతిచెందడంపై పలువురి హృదయాలను కలచివేసింది. కాగా ఎంఎల్ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డితో పాటు బంగారమ్మ కాలనీ వాసులు భాస్కర్‌రెడ్డి కుటుంబానికి సంతాపం తెలిపారు.

## 'గేయ రామాయణాలు' ఆడియో ఆవిష్కరణ



ఆడియో ప్రతిని విడుదల చేస్తున్న శంకరాచార్యులు, గజల్ శ్రీనివాస్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** డా.గజల్ శ్రీనివాస్ స్వరపరిచి, గానం చేసిన పోతన విరచిత భాగవంతంలోని 108 ముఖ్య పద్యాలు, కవిత్రయం రచించిన ఆంధ్రమహా భారతంలోని 108 ముఖ్య పద్యాలు, డా.ముకుంద శర్మ వ్రాసిన గేయ రామాయణాల ఆడియోలను ఉత్తరాఖండ్ జ్యోతిర్మఠ్ శంకరాచార్య అవిముక్తేశ్వరానంద సరస్వతి స్వామి తిరువనంతపురం (కేరళ) పద్మనాభస్వామి ఏకాంత దర్శన అనంతరం వేలాదిమంది భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా శంకరాచార్య మాట్లాడుతూ సనాతన ధర్మంలోని అతిముఖ్యమైన రామాయణ, భారత, భాగవతాలు తెలుగు అడియోలను ఒకేరోజు ఆవిష్కరించడం అతిగొప్ప ధార్మిక కార్యక్రమం అన్నారు. వీటినీ స్వరపరిచి సందర్భ, తాత్పర్యసహితంగా అందరికీ అర్థమయ్యేలా గానం చేసిన డాక్టర్ గజల్ శ్రీనివాస్ అభినందనీయుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆడియో తొలిప్రతులను సిఎల్ రాజాం దంపతులకు, మిజోరామ్ పూర్వ గవర్నర్ కుమ్మనం రాజశేఖర్‌లకు శంకరాచార్య అందించారు.

## నేటి నుంచి జరగాల్సిన నాగార్జున వర్సిటీ దూరవిద్య పరీక్షలు వాయిదా

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు 16,ప్రభాతవార్త :** వర్సిటీలోని దూరవిద్య కేంద్రం గురువారం (17వ తేది)నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన యూజీ,పిజీ పరీక్షలను వాయిదా వేసినట్లు దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా విస్తరించిన అల్పపీడన ద్రోణి వల్ల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ పరీక్షలను వాయిదా వేసినట్లు తెలిపారు. వాతావరణ పరిస్థితుల అనుకూలించని నేపధ్యంలో 17వ తేదీ నుంచి జరగాల్సిన మొదటి సెమిస్టర్,మూడవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేశామని,ఈనెల 27నుంచి జరగాల్సిన రెండవ సెమిస్టర్,నాల్గవ సెమిస్టర్ పరీక్షలు యధావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు.అలాగే వాయిదా పడ్డ 1వ,3వ సెమిస్టర్ పరీక్షలు నవంబర్ 17వ తేదీ నుంచి నిర్వహిస్తామని ఆయన తెలిపారు.పరీక్షా కేంద్రాల కోఆర్డినేటర్లు,చీఫ్ సూపరింటెండెంట్‌లు విద్యార్థులకు ఈ సమాచారం చేరవేయాలని ఆదేశించారు.

## ఏఎన్యూలో నేటి నుంచి అథ్లెటిక్స్ పోటీలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు 16,ప్రభాతవార్త :** వర్సిటీలో ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నుంచి 35వ దక్షిణ మండల జూనియర్ బాలబాలికల అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పోటీల నిర్వహణ కార్యదర్శి ఏ.గౌతమ్ కిరణ్ తెలిపారు.బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో అథ్లెటిక్స్ పోటీలు వివరాలను ఆయన ప్రకటించారు.ఈనెల 19వరకు జరిగే ఈ పోటీలకు వర్సిటీలోని సింథటిక్ ట్రాక్‌లో నిర్వహిస్తామన్నారు.సౌత్‌జోన్ లోని ఆరు రాష్ట్రాలు ఒక కేంద్ర పాలిత ప్రాంతం నుంచి అండర్ 14,16,18,20 విభాగాల్లో 848మంది క్రీడాకారులు హాజరవుతారని పేర్కొన్నారు.మొత్తం బాలబాలికలకు 50చొప్పున ఈవెంట్లు నిర్వహిస్తామని వివరించారు.పోటీల నిర్వహణకు 80మంది టెక్నికల్ ఆఫీషియల్స్‌ను నియమించామని,అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు కే.విజయ టెక్నికల్ ఆఫీషియల్స్ గా వ్యవహరించి పోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.పోటీలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సౌకర్యాలను కల్పించినట్లు పేర్కొన్నారు.క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతి ధులుగా విజయవాడ పార్లమెంట్ సభ్యు లు కేసినేని శివనాథ్(చిన్ని) పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ళ నరేంద్రకుమార్, యూనివర్సిటీ విసి ఆచార్య గంగాధర్‌రావు,రెక్టార్ ఆచార్య కె.రత్న షీలా మణి,రిజిస్ట్రార్ సింహాచలం,వ్యాయామ విద్య డైరెక్టర్ ప్రొఫెసర్ పిపిఎస్ పాల్ కుమార్ తదితరులు పాల్గొంటారని గౌతమ్‌కిరణ్ తెలిపారు.

## ఆత్మకూరు డివిజన్‌లో విస్తృతంగా వర్షాలు

### పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు

### సహాయక చర్యల్లో యంత్రాంగం


**ఆత్మకూరు, అక్టోబరు16ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వలన ఆత్మకూరు డివిజన్‌లో గత రెండు రోజులుగా విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయి.

దీంతో పలు ప్రాంతాల్లోని వంకలు, వాగులు పొంగి ప్రవహి స్తున్నాయి. పెన్నా పరీవాహక ప్రాంతాల్లోని ముంపుకు గురయ్యే ప్రాంతాల్లోని కుటుంబాలను పునరావసకేంద్రాలకు తరలించారు. వారికి వసతులను అధికారులు సమకూర్చారు.

అనంతసాగరం, చేజర్ల ప్రాంతంలో జరుగుతున్న పునరావాస కార్యకలాపాలను ఆర్‌డిఒ పావని, డియస్పీ వేణుగోపాల్‌లు పరిశీలించారు. ఈ వర్షాల వలన ప్రాణ నష్టం, ఆస్తినష్టం సంభవించకుండా డివిజన్ పరిధిలోని అధికార యంత్రాం గమంతా గట్టి చర్యలు తీసుకుంటున్నారు.



నల్లవాగును పరిశీలిస్తున్న డిఎస్పీ వేణుగోపాల్ , ఆర్‌డిఒ పావని,తదితరులు



## తిరుమల సమాచారం



## ఎడతెరపిలేని వానతో తిరుమల జలాశయాల్లోకి భారీగా వరదనీరు

**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తిరుమలలోని ఐదు జలాశయాలకు వరదనీరు చేరుతోంది. తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితులు తలెత్తే పరిస్థితి ఉన్న సమయంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో వరుణదేవుడు అల్పపీడనం రూపంలో వర్షాలు కురిపిస్తున్నాడు. గత మూడురోజులుగా కురుస్తున్న ఎడతెరపి లేని వర్షాలకు కొండల్లోంచి వస్తున్న భారీ వరదనీరు జలాశయాల్లోకి చేరుతోంది. బుధవారం సాయంత్రానికి తిరుమలలోని పాపవినాశనం డ్యామ్‌కు 122.5ఎల్‌జి నీరు, గోగర్భమ్‌డ్యామ్‌కు 137.5ఎల్‌జి నీరు, ఆకాశగంగ 52.4ఎల్‌జి, కుమారధార ప్రాజెక్టుకు 95.16ఎల్‌జి, పసుపుధారప్రాజెక్టుకు 43.06ఎల్‌జి నీరుచేరింది. 150



మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. ఈ వరదనీరు మరో పదిరోజుల అవసరాలకు సరిపడేలా చేరిందని టిటిడి వాటర్‌వర్క్స్ విభాగం వర్గాలు తెలిపాయి. ఇలాగే మరో రెండురోజులు వరదనీరు చేరితే తిరుమలలోని జలాశయాలన్నీ పూర్తిగా నిండిపోతాయని సమాచారం. తిరుమలఅంతటా ప్రధాన తాగునీటిని అందిస్తున్న గోగగర్భమ్‌డ్యామ్‌కు పూర్తిస్థాయి 2,894అడుగుల సామర్థ్యం. పాపవినాశనమ్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 697.14అడుగులు ,ఆకాశగంగ జలాశయమ్ 865మీటర్లు పూర్తిస్థాయి సామర్థ్యం , కుమారధార తీర్థమ్‌డ్యామ్ పూర్తిస్థాయినీటి మట్టం 898.24 మీటర్లు ,పసుపుధారడ్యామ్ సామర్థ్యం 898.28మీటర్లు ఉంది.మళ్ళీ రానున్న రెండురోజులు భారీ వర్షాలు కురిస్తే గురువారం కూడా ఇదే పరిస్థితి ఎదురుకానుందనేది సమాచారం. తిరుపతి జిల్లాలో తిరుమలతోబాటు తిరుపతి,ఏర్పేడు, రేణిగుంట, సత్యవేడు, గూడూరు, తడ, సూళ్ళూరుపేట.నాయుడుపేట ప్రాంతాల్లో దాదాపు అన్ని మండలాలు, ముఖ్య పట్టణాల్లో పరిస్థితి వరదనీటితో రోడ్లన్నీ, కాలనీలు జలమయంగా మారాయి.



## పరవళ్లు తొక్కుతున్న కపిలతీర్థ జలపాతం

### వరదనీటి ఉధృతితో భక్తుల స్నానాలు రద్దు

**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండల్లోంచి పవిత్రమైన ఔషధమూలికలతో కలసి వరదనీరు మాల్వాడిగుండం మీదుగా పవిత్రమైన శైవాలయం కపిలతీర్థం జలాశయానికి చేరుతోంది. కొండల్లోంచి వరదనీరు భారీగా పరవళ్ళు తొక్కుతూ ఉధృతిగా వస్తుండటంతో కపిలతీర్థంలో భక్తులను స్నానాలకు అనుమతించడంలేదు. తిరుపతి పరిసరాల్లోని ప్రజలేగాక అయ్యప్ప భక్తులు తెల్లవారుజాము నుంచి నిరంతరాయంగా కపిలతీర్థంలో పుణ్యస్నానాచాలరిస్తారు. అలాంటిది తుఫాన్ ప్రభావంతో వరదనీరు భారీగా చేరుతుండటంతో కొండల్లోంచి దుముకుతున్న వరద ఉధృతికి బండరాళ్ళు, విషపురుగులు వచ్చే ప్రమాదం ఉంది. ఈ నేపధ్యంలో భక్తులను స్నానాలకు టిటిడి అనుమతించడంలేదు. సెక్యూరిటీ సిబ్బందిని నియమించి భక్తులు ఎవరూ జలపాతం వైపు వెళ్లకుండా నియంత్రిస్తున్నారు.

## జనవరి సేవా టిక్కెట్లు 19న విడుదల

### 21న ఆర్జితసేవా టిక్కెట్లకు పేర్లు నమోదు

**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేం కటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరు మల తిరుపతి దేవస్థానం రానున్న 2025 జన వరి నెలకు ఆర్జితసేవలు, ప్రత్యేక ప్రవేశదర్శ నాలు టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. జనవరి నెల ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 19వతేదీ శనివారం ఉదయం 10గం టలకు విడుదల చేస్తుండగా 21వతేదీ ఉదయం 10గంటల వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు ఈనెల 21వతేదీ నుండి 23 మధ్యాహ్నం 12గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టిక్కెట్లు మంజూరవుతాయి. ఇక వర్చువల్ ఆర్జితసేవల్లో కల్యా ణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కె ట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తోంది. అంగప్రదక్షణ టోకెన్లను 23వ తేదీ ఉదయం 10గంట లకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు జనవరినెలకోటా ఆన్‌లైన్ లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. మధ్యాహ్నం 3గంటల కు వృద్దులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాదులు ఉన్న వాళ్ళు దర్శన కోటా విడుదలవుతుంది. 24వతేదీ మధ్యాహ్నం 3గం టలకు గదుల కోటా ఆన్‌లైన్ లో విడుదల చేస్తారు. భక్తులు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు, దర్శన టిక్కెట్లను "హెచ్‌టిటిపిఎస్:/టిటిదేవస్థానమ్స్. ఎపి, జివోవి. ఇన్" వెబ్‌సైట్ ద్వారానే బుక్ చేసుకోవాలని టిటిడి తెలిపింది.


**ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వడోదరా**
(భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ అధీనంలోని జాతీయ ప్రాధాన్యత గల సంస్థ)
బ్లాక్ నం.9, C/o ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ క్యాంపస్, సెక్టార్ 28
గాంధీ నగర్, గుజరాత్-382028 / URL: www.iiitvadodara.ac.in

**Ph.D (ఫుల్ టైమ్ మరియు పార్ట్ టైమ్) ప్రోగ్రాంకు ప్రవేశానికి ప్రకటన**

Ph.D ప్రోగ్రాం (వింటర్ 2024-25) ఈ క్రింది స్పెషలైజేషన్ ఏరియాలలో ప్రవేశం కొరకు దరఖాస్తులు కోరబడుతున్నవి:
**ఇంజనీరింగ్ (CSE & ECE):** క్రిప్టోగ్రఫీ, ఇన్ఫర్మేషన్ & సైబర్ సెక్యూరిటీ, IoT, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, డేటాసైన్స్, ఇమేజ్ & వీడియో ప్రోసెసింగ్, AR/VR, కంప్యుటేషనల్ మ్యూజిక్, VLSI డిజైన్ మరియు ఎంబెడ్డెడ్ సిస్టమ్స్, నానో ఎలక్ట్రానిక్స్, వైర్‌లెస్ కమ్యూనికేషన్స్, వైర్‌లెస్ సెన్సర్ నెట్‌వర్క్స్, సిగ్నల్ ప్రోసెసింగ్ ఫర్ కమ్యూనికేషన్, 5G/6G కమ్యూనికేషన్స్ మరియు CSE & ECEలో సంబంధిత ఏరియాలు.
**సైన్సెస్:** క్వాంటమ్ సిస్టమ్‌లు, ఫిజిక్స్ ఆఫ్ సెమీ కండక్టర్ డివైసెస్, క్రిప్టోగ్రఫీ, ఆల్జీబ్రా.
**హ్యూమానిటీస్:** సైన్స్ టెక్నాలజీ మరియు సొసైటీ స్టడీస్.
**గేట్ & నాన్-గేట్ అభ్యర్థులు దరఖాస్తు చేయడానికి అర్హులు.**
చివరి తేదీ, అర్హత, ఎంపిక విధానం, ఫీజులు & అసిస్టెంట్‌షిప్ మరియు ఎక్కువ వివరాలకు మరిన్ని http://pgadmissions.iiitvadodara.ac.in వద్ద వీక్షించండి.
CBC 21346/12/0008/2425

**పంజాబ్ నేషనల్ బ్యాంకు** ...విశ్వాసానికి మరో పేరు! **punjab national bank** ...the name you can BANK upon!

జోనల్ ఆఫీస్: 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-500004.
ఫోన్: Tel-040-24475118 ఈ-మెయిల్: zohydsec@pnb.co.in

**టెండర్ నోటీసు**

పంజాబ్ నేషనల్ బ్యాంక్, ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల (రెగ్యులేషన్) చట్టం, 2005 ప్రకారం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ లైసెన్స్ పొందిన ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల నుండి హైదరాబాద్ జోన్‌లో ఉన్న బ్రాంచ్‌లు / కరెన్సీ చెస్ట్‌ల కోసం క్యాష్ వ్యాన్‌ల సేవలను అందించడానికి టెండర్‌ను ఆహ్వానిస్తుంది. పని అంచనా వ్యయం రూ. 4.23 కోట్లు; EMD: రూ. 8.46 లక్షలు; టెండర్ ధర రూ. 2,950 (incl. GST @ 18%). దరఖాస్తును స్వీకరించడానికి చివరి తేదీ 06.11.2024 సా. 15:30 గంటల వరకు. వివరాల కోసం, మా వెబ్‌సైట్ https://pnbindia.in ని సందర్శించండి. పైన పేర్కొన్న పనుల్లో ఏవైనా మార్పులు చేర్పులు ఉన్నచో ఇదే వెబ్ సైట్లో తెలియజేయబడతాయి, మా వెబ్‌సైట్ https://pnbindia.inలో మాత్రమే విడుదల చేయబడుతుంది, దీనిని ఉద్దేశించిన బిడ్డర్లు తరచుగా ఈ వెబ్ సైట్ సందర్శించగలరు.
ఆసక్తిగల బిడ్డర్లు తమ దరఖాస్తును నిర్దేశిత ఫారమ్‌లో నిర్దేశిత పత్రాలతో పాటుగా డిప్యూటీ జోనల్ మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ ఆఫీస్, హైదరాబాద్, 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 500004 చిరునామాకు చేరుకోవాలి.
తేదీ: 17.10.2024 , ప్రదేశం : హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్

వార్త

సాహిత్యం ఆకస్మాత్తుగా లభించదు. తరగని విశ్వాసం, గట్టి ప్రయత్నం ద్వారానే మనం సాహిత్యాన్ని పొందగలం.

-అబిగైల్ ఆడమ్స్

# ప్రమాద 'భారం' తగ్గదా?

ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు వందలు కాదు, వేల సంఖ్యలో రోడ్డుప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని పాలకులు ఎంతగా చెప్తున్నా ఎన్నిసమీక్షలు, సమావేశాలు జరుపుతున్నా ప్రమాదాలు అంతకంతకు పెరుగుతున్నాయి. ఏ మాత్రం తగ్గడం లేదు. రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగి వస్తాడన్న భరోసా లేదు. అభివృద్ధికి సోపానాలుగా వర్ధిల్లాల్సిన రహదారులు వికలాంగమో, వీర స్వర్గమో అన్నట్లు దాపురించాయి. దేశవ్యాప్తంగా చూసినా ప్రమాదాలు భారీగానే జరుగుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022లో దేశవ్యాప్తంగా నాలుగు లక్షల అరవై ఒక్కవేల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ప్రమాదాల్లో లక్షాఅరవై ఎనిమిది వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నాలుగు లక్షల నలభైమూడువేల మంది గాయపడ్డారు. అంతకుముందు యేడాది 2021తో పోలిస్తే దాదాపు పన్నెండు శాతం ప్రమాదాలు పెరగగా మరణాలు తొమ్మిదిన్నర శాతం పెరిగాయి. గత యేడాది మరింతగా పెరిగి మరణాల సంఖ్య గతంలో ఎన్నడూలేని విధంగా ఎగబాకాయి. 2022లో రహదారి ప్రమాదాలలో జాతీయ రహదారులపైనే ముప్పైమూడు శాతం ప్రమాదాలు జరిగాయి. వాటిలో ముప్పైఆరు శాతం మరణాలు రహదారులపైనే చోటు చేసుకుంటున్నాయి. ఇక 2022 లో 72 శాతం రహదారి దుర్ఘటనలు జరగ్గా 70 శాతం వ్యక్తుల మరణాలకు అతివేగమే కారణమయ్యాయని అధ్యయనాలే వెల్లడిస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో అరవైశాతం వరకు ముప్పైఐదేళ్ల లోపు ఉన్నవారే. ఇక ప్రమాదాలకు గురవుతున్న వాటిల్లో మూడోవంతు ద్విచక్ర వాహనాలే కారణం కావడం, హెల్మెట్లు ధరించకపోవడం వల్ల మరణించేవారే ఎక్కువ మంది ఉంటున్నారు. ఆటోరిక్షాల వల్ల కూడా సంభవిస్తున్న ప్రమాదాల్లో పాతికశాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక తెలుగు రాష్ట్రాలకు సంబంధించి యేటా పదిహేనువేల మందికిపైగా మరణిస్తుండగా, అరవైవేల మందికిపైగా గాయపడుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. గత పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో లక్షాయాభైవేల మంది ప్రాణాలు కోల్పోగా మూడు లక్షల మందికిపైగా క్షతగాత్రులయ్యారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. బుధవారం మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో జరిగిన దుర్ఘటనలో ఏడుగురు మరణించగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఘటనలో మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. భర్తను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లోనే లక్షకుపైగా కుటుంబాలు పడిన, పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతం. ప్రమాదాలకు గురై అసువులు బాసిన వారి శవాలను స్వగ్రామాలకు తీసుకువెళ్లే ఆర్థిక స్తోమత లేక బంధువులు అక్కడి కక్కడే ఖననం చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తమ ఆప్తులను కడసారి చూడడానికి నోచుకోని వారు ఎందరో ఉన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే బయటకు వెళ్లిన మనిషి తిరిగి వచ్చేవరకు నమ్మకంలేని పరిస్థితులు దాపురించాయి. పెరుగుతున్న ఈ ప్రమాదాలకు బలైపో తున్న అమాయకుల విషయం పాలకులకు తెలియంది కాదు. వేలాది మందిని పొట్టనపెట్టుకుంటున్న ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగడం లేదేమో ననిపిస్తున్నది. అధ్యయన కమిటీలు, నివేదికలు పరిశీలించి నిర్దిష్టమైన చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేసినా అవి అమలుకు నోచుకోవడం లేదు. ఇలా ఎన్నో ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నోయేళ్ల నుంచి అటు రాష్ట్ర ప్రభుత్వాలు ఇటు కేంద్రప్రభుత్వం ఈ ప్రమాదాల నివారణకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్తున్నాయి. దేశస్థాయిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నివారణపై ఉపరితల రవాణా శాఖా మంత్రి అధ్యక్షతన 2005లో కమిటీని ఏర్పాటు చేశారు. జాతీయ రోడ్డు భద్రతాట్రాఫిక్ నియంత్రణ బోర్డును జాతీయ రోడ్డు భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని సిఫారసు చేస్తూ 2007 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఈ మేరకు కేంద్ర కేబినెట్ 2010లో జాతీయ రోడ్డు భద్రతా విధానాన్ని ఆమోదించింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఇటీవల కేంద్రం నిర్ణయించింది. రోడ్ల డిజైన్ నిర్మాణ ప్రణాళికలో భద్రతను అంతర్భాగం చేయాలని నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. దీనికి తోడు రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇచ్చినవారిని, ప్రమాదానికి గురై రోడ్డుపై కొట్టుమిట్లాడుతున్న వారిని సకాలంలో ఆస్పత్రికి తరలించిన వారికి ప్రోత్సాహకాలుఇవ్వాలని నిర్ణయించారు. వాస్తవంగా 2020 నాటికి రోడ్డు ప్రమాదాల మరణాలు సగానికి తగ్గించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నా అది సాధ్యం కాదనే వాస్తవాన్ని గ్రహించి లక్ష్యాన్ని 2030 నాటికి పొడిగించింది.అయినా ఆ లక్ష్యాన్ని చేరుకునే పరిస్థితులు కన్పించడంలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే ఈ ప్రమాదాలు మరింత పెరిగి మృతులు, క్షతగాత్రుల సంఖ్య అందుకోలేనంత స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. ప్రధానంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే విధానంలో సమగ్ర మార్పులు తేవాలి. మద్యం సేవించి మరణాలకు కారకులైన చోదకులను జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం లాంటి చర్యలు చేపట్టాలి.

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.



తిరువళ్ళువర్

వివేకవంతులతో గడిపిన సమయం మెరుగైనదైనట్లే, మంచి పుస్తకాలతో గడిపిన వయసు మెరుగైనదవుతుంది.



ఆర్థర్ మిల్లర్

# మన రైతులకు 'సాంకేతిక స్వాతంత్ర్యం' వచ్చేదెప్పుడు?

**భారత వ్యవసాయం అంతర్జాతీయ స్థాయికి చేరాలంటే కేంద్రప్రభుత్వం ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశంలో అన్ని పంటలకు, ప్రాంతాల రైతులకు అందచేయాలి. పండించిన పంటలను విదేశాలకు ఎగుమతిచేసేందుకు దీర్ఘకాలిక ప్రాతిపదికన ప్రణాళికలు తయారు చేయాలి. వ్యవసాయ ఆధార పరిశ్రమలు స్థాపించడానికి అవసరమైన పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం అనుమతులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. ఇతర దేశాల్లో భారతీయులు శాస్త్రవేత్తలుగా, ఇంజినీర్లుగా, డాక్టర్లుగా పారిశ్రామికవేత్తలుగా, ప్రపంచస్థాయికి చేరుకున్నారు. అందరికన్నా ఎక్కువగా కష్టపడి పేరు తెచ్చుకున్నారు. అందరితో పోటీపడగలుగుతున్నారు. రైతులు అంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తిలో నాణ్యత సాధించాలంటే అనేక అంశాలలో మార్పులు రావాల్సిన అవసరం ఉన్నది.**

చెంగల్ రెడ్డి

రైతులు ప్రతినిత్యం సమస్యలను ఎదుర్కొంటూనే ఉన్నారు. రైతులకు స్వతంత్రం వచ్చింది కానీ విముక్తి రాలేదు. వ్యవసాయం ప్రారంభించిన ప్రతి సంవత్సరం పంట ఎదుర్కొనే సమస్యలు రుణాల కొరత,విత్తనాల నాణ్యత, పురుగుమందులు, ఎరువుల ధరలు, సలహా ఇచ్చేవారు లేకపోవడం, కూలీలు అందుబాటులో ఉండకపోవడం, మార్కెట్లో మోసాలు, అధిక ఖర్చులు, తక్కువ ధర ఇవన్నీ చూస్తే రైతుకి తను ఎంత కష్టపడినా అభివృద్ధి లేదు, ఆదాయం లేదనేటువంటి విషయం అర్థమైపోతుంది. దానితో వైరాగ్యం వస్తుంది. బిడ్డలకు ప్రతినిత్యం బోధించేది చదువుకో పట్టణాలకు వెళ్లిపోయి ఉద్యోగం చేసుకోఅని. కారణం గత 30సంవత్సరాలలో ఉత్పత్తి పెరగలేదు. రాజకీయ నాయకులు హామీలు,ఉద్యోగులు వలన కష్టం తగ్గటంలేదు. లాభం కలగటం లేదు. ఎంతకాలం ఇలా కష్టపడాలో అనేటువంటి బాధకు అంతులేకుండా ఉంది.పరిష్కారాలు ఉన్నాయి. కానీ రైతులు సొంతంగా తెలుసుకునే దానికి అవకాశం లేదు.వాళ్లకి సంఘాలులేవు. కేంద్రప్రభుత్వ విధాన లోపాలు, మార్కెట్ మోసాలు, విదేశాల్లో అభివృద్ధి, రైతులకు చెప్పే దిక్కులేదు. దీనివలన రైతులకు ఈ నిరాశనిస్పృహాలు ఎక్కువవుతున్నాయి. నీరు, కరెంటు, ఎరువులు, రుణాలు ఇస్తున్నామని పాలకులు చెప్తున్నారు కానీ రైతులెందుకు ఎవరికి లాభం రావడం లేదు. ప్రతి ఐదు సంవత్సరాలకు అప్పులు పెరిగిపోతున్నాయి. రైతు సాధికార సంస్థలైన పంచాయతీరాజ్, నీటికీరువా సంఘాలు, సహకార సంఘాలు మార్కెట్ కమిటీలు అన్నింటిని రాజకీయాలు నిర్వీర్యం చేశాయి. అన్ని రంగాలలో ప్రపంచస్థాయికి చేరిన భారత దేశం వ్యవసాయరంగంలో అట్టడుగున ఉన్నది. భారతదేశంలో 2004లో హెక్టారుకు పత్తి ఉత్పత్తి 446 కిలోలు, 2024లో 470కిలోలు. చైనాలో 2004లో హెక్టారుకి 496 కిలోలు, 2024లో ఉత్పత్తి 1990 కిలోలకు పెరిగినది. మొక్కజొన్న భారతదేశంలో హెక్టారుకు 6100 కిలో, అమెరికాలో 11వేల కిలోలు,సోయాబీన్ మనదేశంలో హెక్టారుకు 1200వేల కిలోలు, బ్రెజిల్ దేశంలో 3600 కిలోలు. అమెరికా, బ్రెజిల్ చైనాలో అధిక ఉత్పత్తికి కారణం కేవలం అధిక ఉత్పత్తి రోగ నిరోధక మార్పిడి విత్తనాలు. అమెరికాలో 2002 సంవత్సరం నుండి మొక్కజొన్న, సోయా, టమాటో, ఆపిల్, బంగాళాదుంప తదితర అనేక పంటల ద్వారా రైతులు లాభాలు పొందగలుగుతున్నారు. భారత ప్రభుత్వం 2007 సంవత్సరం అమెరికా, బ్రెజిల్ దేశాలలో అక్కడి రైతులు పండించిన జన్యుమార్పిడి తిండి పదార్థాలను భారతదేశంలోకి దిగుమతికి అనుమతించింది. భారత ప్రభుత్వం జన్యుమార్పిడి వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందచేయవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వానికి ఉంది. కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం భారత రైతుల అతిముఖ్య సమస్య. వ్యవసాయాన్ని యాంత్రీకరణ చేయడంలో కేంద్రప్రభుత్వం కనీస ఫలితాలను సాధించలేకపో



యింది. అమెరికా, చైనాలో పంటలలో దాదాపు 70 శాతం ప్రాసెసింగ్ చేయగలిగారు. భారత్‌లో ఇది కేవలం ఐదు శాతం మాత్రమే. రైతులు 75 సంవత్సరాల నుంచి పార్లమెంట్‌కు, అసెంబ్లీ, పంచాయితీ ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నారు. ప్రతినిత్యం వాళ్లు ఎదుర్కొనే సమస్యలలో ఎటువంటి మార్పులు లేవు. పంటకు రోగం వస్తే షాపు యజమాని చెప్పినట్లు మందులు కొడతారు. కానీ వ్యవసాయ అధికారి దగ్గరకు వెళ్లి సలహా తీసుకోరు. ఎందుకంటే వాళ్లకు వ్యవసాయ అధికారి మీద నమ్మకం లేదు. దానికి కారణం ఆ వ్యవసాయ అధికారి అందుబాటులో ఉండరు. యాభై సంవత్సరాల క్రితం మార్కెట్ చట్టం చేశారు. యార్డులు కట్టారు కానీ అందులో రైతులకు ప్రమేయం లేదు. రైతులు ఎన్నుకోబడిన మార్కెట్ కమిటీ నడుపుతారు కానీ యాభై సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న పార్టీ నాయకుడిని చైర్మన్‌గా మార్కెట్ కమిటీ సభ్యులుగా నియమిస్తారు. ప్రతి మార్కెట్ యార్డులో కూరగాయలు పండ్ల విషయంలో 25 నుంచి 30 శాతం కమిషన్లు ఉంటాయి. ధరలను కట్టుబాటు చేస్తారు. ఇది రాజకీయ నాయకులకు, ఉద్యోగులకు తెలుసు. కానీ ఎవరు దీని విషయం మాట్లాడరు. రైతులకు ఏజెంట్లు చేసే మోసం తెలుసు కానీ అదుపు చేసే శక్తి లేదు. అలాగే పెట్టుబడి ఖర్చులు, విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు, ట్రాక్టర్, బాడుగ, కూలీలు ప్రతి సంవత్సరం అధికమవుతున్నాయి. ఖర్చుకు తగిన ధర రాదు. ప్రభుత్వం ఆహార ధాన్యాలు, నూనె గింజలు, పప్పుధాన్యాల కనీస మద్దతు ధరలు ప్రకటించింది. కానీ మద్దతు ధరల ప్రకారం వ్యాపారులు, పరిశ్రమలు ఎగుమతిదారులు కచ్చితంగా కొనుగోలు చేయాలని కేంద్రప్రభుత్వం చట్టం చేయలేదు. రైతుల ధరలను ఎక్కువ కానీవ్వకుండా ఎగుమతులను నిలిపివేసి దిగుమతులు చేసి ధరలను అదుపు చేస్తుంది. అభివృద్ధి చెందిన అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లో రైతులు పంటల వారి సంఘాలుగా ఏర్పడి ప్రతి సంవత్సరం ఎంత పంట అవసరం. ఆహారానికి, పరిశ్రమలకు, ఎగుమతులకు అని ప్రభుత్వం, వ్యాపారస్తులు, శాస్త్రవేత్తల సలహాల మేరకు నిర్ణయిస్తారు. అధిక పంట పండించకుండా రైతుల భూములు సాగు నిలిపివేయడానికి ప్రభుత్వం సబ్సిడీలు ఇస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితంగా పంటవారి సంఘాల సలహాల మేరకు నిర్ణయాలు తీసుకుంటారు. భారత వ్యవసాయం అంతర్జాతీయస్థాయికి చేరాలంటే కేంద్రప్రభుత్వం ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశంలో అన్ని పంటలకు, ప్రాంతాల రైతులకు అందచేయాలి. పండించిన పంటలను విదేశాలకు ఎగుమతిచేసేందుకు దీర్ఘకాలిక ప్రాతిపదికన ప్రణాళికలు తయారు చేయాలి. వ్యవసాయ ఆధార పరిశ్రమలు స్థాపించడానికి అవసరమైన పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం అనుమతులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. ఇతర దేశాల్లో భారతీయులు శాస్త్రవేత్తలుగా, ఇంజినీర్లుగా, డాక్టర్లుగా పారిశ్రామికవేత్తలుగా, ప్రపంచస్థాయికి చేరుకున్నారు. అందరికన్నా ఎక్కువగా కష్టపడి పేరు తెచ్చుకున్నారు. అందరితో పోటీపడగలుగుతున్నారు.రైతులుఅంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తిలో నాణ్యత సాధించాలంటే అనేక అంశాలలో మార్పులు రావాల్సిన అవసరం ఉన్నది. ●

# పేదరిక అగ్నికి ఆజ్యం పోస్తున్న విపత్తులు!

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

పేదరికం ఓ బహువ్యాధి లక్షణంగా మారి ప్రపంచ మానవాళిని పట్టి పీడిస్తున్నది. పేదరికం ఒక ఆర్థిక సమస్య మాత్రమే కాదు, అది ఒక బహుముఖీన సమస్యలతో కూడిన విషవలయం. పేదరికంతో నిరక్షరాస్యత, మానవ హక్కుల ఉల్లంఘన, హింస, దోపిడీల, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, జీవన ప్రమాణాలు, అసురక్షిత గృహవసతులు, పోషకాహార లోపం, ఆరోగ్య అభద్రత, ఆకలిచావులు వంటివి ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా 1990 విశ్వజనాభాలో 36 శాతం దారిద్ర్యరేఖ దిగువన ఉండగా, 2018 గణాంకాల ప్రకారం 8 శాతం మాత్రమే ఉన్నారని తేలింది. దక్షిణ ఆసియా, సబ్‌సహారా ఆఫ్రికావాసులు అధికశాతం పేదరికం అనుభవిస్తున్నారని అంచనా. విశ్వవ్యాప్తంగా 55 శాతం జనాభాకు కనీసం ఒక సామాజిక రక్షణతో కూడిన ఆర్థిక చేయూతకు దూరంగా ఉన్నారని తేలింది. 1987లో జోసఫ్ వ్రెసిన్స్కి చొరవతో ఫ్రాన్స్, పారిస్ నగరంలో పేదరికం, ఆకలి చావులు, హింస, ప్రాణభయం బారినపడిన ప్రపంచ పౌరుల సమస్యలను చర్చించేందుకు ఒక లక్ష మందితో సమావేశం ఏర్పాటు చేయడం, 1992లో ఈ తీవ్ర సమస్యలకు స్పందించిన ఐక్యరాజ్యసమితి 17అక్టోబర్ రోజున ప్రతియేటా 'అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం' పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం 2024 థీమ్‌గా 'శాంతియుత సమ్మిళిత అభివృద్ధికి సామాజిక, వ్యవస్థీకృత దుర్వినియోగాలకు అంతం పలుకుదాం' అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పించుట జరుగుతున్నది. పేదల దుస్థితిని సానుభూతితో ఆకళింపు చేసుకొని, పేదరిక నిర్మూలనకు సదాలోచనలు, క్షేత్రస్థాయి ఆచరణలు చేయడానికి ఈ రోజును పాటించాలని సూచిస్తున్నారు. ఆర్థిక అసమానతలను తగ్గించడం, పేదల బడుగు బలహీన వర్గాల సుస్థిరాభివృద్ధికి కృషి చేయడం ప్రభుత్వాల కనీస బాధ్యత అవుతుంది. 2015లో ఐరాస రూపొందించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 ప్రకారం 2030 నాటికి పేదరికం, ఆకలి లేని ప్రపంచం అవతరించే దిశలో కార్యక్రమాలు రూపొందించాలని మార్గనిర్దేశనం చేస్తున్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకోవడం, వారి గోడును సానుభూతితో ఆలకించడం, పేదరిక నిర్మూలనకు సరైన కార్యాచరణ చేపట్టడం ప్రస్తుత కర్తవ్యంగా ప్రపంచ దేశాలు భావించాలి. పేద పిల్లలకు (బాలురు, బాలికలు) విద్య అందించడంతో భవిష్యత్తులో వారికి ఆర్థికాదాయం పెరగడం, పేదరికం, నిరుద్యోగం తగ్గడం జరుగుతాయి. బాలలకు



ఆర్థిక, పౌర, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక హక్కులను కల్పించడానికి కృషి చేయాలి. ఆహార పదార్థాల ప్రజాపంపిణీ, వైద్యసదుపాయాల కల్పన, సురక్షిత నీరు, పరిసరాల పరిశుభ్రత, గర్భవతులకు పోషకాహారం అందించడం, ఉపాధి కల్పన లాంటి ప్రభుత్వచర్యలు పేదరికాన్ని తగ్గించవచ్చు. అధిక జనాభాగల భారత్‌లో 6.5 శాతం (73 మిలియన్లు)ప్రజలు దారిద్ర్యరేఖ దిగువన ఉన్నారని, గత దశాబ్ద కాలంలో 271 మిలియన్లను పేదరిక ఊబిలోంచి బయటకు తీసుకురావడం జరిగిందని నివేదికలు తెలుపుతున్నాయి. ఇండియాలోని ఒక శాతంగా ఉన్న ధనవంతులే 73 శాతం సంపదను అనుభవిస్తుండగా, 670 మిలియన్ల పేదల ఆదాయం ఒక శాతం మాత్రమే పెరిగిందని అంచనా వేశారు. మనదేశంలో అధిక జనాభా, వ్యవసాయ ఉత్పత్తుల తగ్గుదల, మౌలిక వసతులలేమి, ఆర్థికవృద్ధి రేటు తగ్గడం,ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తక్కువగా ఉండడం, వైద్య ఆరోగ్య వసతుల కొరత, సామాజిక కారణాలు, శ్రమదోపిడీ, వాతావరణ కారకాలు లాంటి సమస్యలతో పేదరికం ప్రబలటం జరుగుతున్నది. భారత ప్రభుత్వం ఐఆర్‌డిపి, జవహర్ రోజ్‌గార్ యోజన, గ్రామీణ గృహవసతి, పనుల కల్పన, వృధాప్య పెన్షన్, అన్నపూర్ణ పథకం, గ్రామీణ ఉపాధి కల్పన, నేషనల్ అర్బన్ లైవ్ లీహుడ్ మిషన్, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన, ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజనలాంటి పథకాలతో పేదరిక నిర్మూలన కార్యక్రమాలు అమలుచేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాపంపిణీ ద్వారా ఆహార ధాన్యాలను అందిస్తూ, పలు పథకాలతో పేదరిక నిర్మూలన దిశగా చేయూతను ఇస్తున్నారు. భారతదేశంలో పేదరికం ఫలితంగా శిశుమరణాలు (సాలీనా 1.4 మిలియన్లు), పోషకాహార లోపం (61 మిలియన్లు), బాలకార్మిక దురాచారం (12.5 మిలియన్లు) బాలల అవిద్య (25శాతం)బాల్య వివాహాలు (44.5 శాతం) హెచ్‌ఐవి-ఎయిడ్స్ (2.7మిలియన్లు) లాంటి దుష్పరిణామాలు కలుగుతున్నాయి. ప్రజలకు పని కల్పన, పోషకాహార భద్రత, అందరికీ ఉచితవిద్య అమలు ద్వారా మాత్రమే సమాజం ఆరోగ్యంగా, పేదరికానికి దూరంగా జీవించగలుగుతారు. గత దశాబ్దకాలంలో విపత్తులవల్ల పేదలు అదనంగా143-163మిలియన్లు పెరిగే ప్రమాదంతో పాటుగా మిలియన్ల ప్రజలకు తీవ్ర ఆకలి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని తెలుస్తున్నది. కరోనా విజృంభనతో ఆహార పదార్థాల సరఫరాలో ఆటంకం ఏర్పడటం,ఆహార కొరత ఎదురు కావడం,నిరుద్యోగం పెరగడం, కొనుగోలు సామర్థ్యంతగ్గడం విధిగా జరగడం చూశాం. వాతావరణ ప్రతికూలమార్పులు, విపత్తులు, కరవులు లాంటి ఏ ఉపద్రవం ఎగిసినా పేదలే ముందు తీవ్రంగా ప్రభావితం కావడం సర్వదా సహజంగా జరుగుతున్నది.పేదరిక నిర్మూలనలో ప్రభుత్వాలు,స్వచ్ఛంద సంస్థలు, పౌరసమాజం తమ చేయూతను అందిస్తూ, మానవ హక్కులకు పట్టంకట్టి, ఆకలి చావులు లేని సంతోష తోరణాలు నిండిన భారతాన్ని నిర్మించుకుందాం. ●

# ప్రజావాక్కు



## కెనడాతో భగ్గుమన్న దౌత్యం

సిక్కు వేర్పాటువాది, ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్‌హత్యోదంతం తాజాపరిణామాలు ఒక్కసారి భారత్, కెనడా దౌత్య సంబంధాల్లో మంటలు రాజేశాయి. నిజ్జర్ హత్యకేసు అనుమానితుల జాబితాలో కెనడాలోని భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ పేరు చేర్చడంతో భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి అందుకు నిరసనగా ఆరుగురు కెనడా దౌత్యవేత్తలను బహిష్కరించి అక్టోబర్ 19లోపు దేశం విడిచి వెళ్లాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. కెనడాలో ప్రవాస భారతీయులపై తరచుగా దాడులు జరుగుతున్నాయి.అక్కడి హిందూ ఆలయాలను ధ్వంసం చేస్తున్నారు. ఈ చర్యలపై స్పష్టమైన ఆధారాలతో భారత్ ఫిర్యాదు చేస్తున్నా ఖలిస్తాన్ తీవ్రవాదుల రాజకీయ మద్దతున్న కెనడా ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకునేందుకు నిరాకరిస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రుజువు కాని నేరానికి శిక్ష

వేరే దేశాలలో ఏమోకాని మనదేశంలో మాత్రం నేరం చేశారనేనెపంతో ముందుగా జైళ్లలోవేస్తారు. ఆ తరువాత పనిని కోర్టులు ఏళ్ల తరబడి వాయిదాల మీద వాయిదాల వేసుకుంటూ వచ్చి ఎప్పటికో తీర్పులు చెబుతాయి. చిన్న నేరానికి ఏ రెండేళ్ల శిక్ష పడిందనుకుందాం. కానీ అప్పటికే ఎన్నో ఏళ్లు కారాగారవాస శిక్షను అనుభవిస్తాడు. ప్రొఫెసర్ సాయిబాబా విషయంలో ఇదే జరిగింది. పదేళ్ల కారాగారశిక్షను అనుభవించాక నిర్దోషిగా కోర్టువారు విడిచిపెట్టారు.న్యాయం చెప్పడానికింత జాప్యమా! ఈ సూత్రాలు న్యాయస్థానాలకు, ప్రభుత్వాలకు తెలియనివి కాదు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## కక్షసాధింపు తగని పని

తప్పు చేసినవారిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలి. కఠినంగ శిక్షించాలి. అంతేకాని తమకు గిట్టని వారు పదవిలో ఉన్నారనే కోపంతో ఏ తప్పు చేయకపోయినా వారిపైదర్యాప్తు సంస్థలని ఉసిగొల్పడం విచారణల పేరిట వేధించడం, నెలల తరబడి జైళ్లలో ఉంచటం, ప్రజల నుంచి దూరం చేయడం సరికాదు. ఇంత చేసి వీరు సాధించింది ఏంటి?

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## ఎంఎంటిఎస్‌ల సంఖ్యను పెంచాలి

సామాన్యులకు అందుబాటులో ఉన్న ప్రయాణ మార్గం ఎంఎంటిఎస్. ట్రాఫిక్ సమస్యలకు చెక్‌పెట్టే ఈ రైళ్లు నగర ప్రజల జీవితంలో భాగం అయ్యాయి. మరి అంతటి గొప్ప రవాణా వ్యవస్థను రైల్వే అధికారులు తగ్గించడం భావ్యం కాదు. నిత్యం నగరంలో ఎందరో ఉద్యోగులు చాలా సౌకర్యంగా చవకగా ఉండే ఈ ఎంఎంటిఎస్‌లను వినియోగిస్తున్నారు. అటువంటి తరుణంలో వీటి రవాణా కుదించడం సరైన వేళకు రాకపోవడం నగర ప్రయాణికులకు ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. ముఖ్యంగా మహిళలకు ఎంతో భద్రతాపరంగా అందుబాటులో ఉన్న ఈ రైళ్ల సంఖ్యను పెంపొందించాలి. అందుకు కొంత మేర ఛార్జీలు పెంచినా ప్రయాణీకులకు పెద్దగా ఇబ్బంది ఉండదు. కానీ రెండు దశాబ్దాలుగా వీటిపై ఆధారపడిన నగర ప్రయాణికులకు మరింత చేరువ అయ్యేలా చూడాలి.

-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

## భయపెడుతున్న రోడ్డు ప్రమాదాలు

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య భయం గొలిపే స్థాయిలో పెరిగిపోతోంది. ఏ వార్తాపత్రికలను తిరగేసినా భయంకరమైన రోడ్డు ప్రమాదాల్లో పదుల సంఖ్యలో మృత్యువాతకు గురైన అభాగ్యుల ఫొటోలు ప్రతిరోజూ పత్రికలలో దర్శనమిస్తాయి. వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయాయి. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా తయారుకావడం, ట్రాఫిక్ నిబంధనలను కనీసం పాటించకపోవడం, మితిమీరిన వేగం, కాలం చెల్లిన వాహనాలు,పరిమితికి మించిన లోడ్ పరుగులు తీసే లారీలు, ట్యాంకర్లు రోడ్డు ప్రమాణాలకు నేపథ్యంగా నిలుస్తున్నాయన్నది వాస్తవం. దీనికితోడు ఇటీవల కాలంలో సెల్ రైడింగ్ విపరీతంగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

-సింగు లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్‌జిల్లా

## అధ్వాన్నంగా మారిన జాతీయ రహదారి

హన్మకొండ జిల్లా నుండి మంచిర్యాల వరకు గల జాతీయ రహదారి గోతుల మయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం ఈ రహదారి గుండా వేలాది వాహనాలు ప్రయాణిస్తాయి. ఇసుక లారీలు కూడా ప్రయాణించడం వల్ల రోడ్డు కంకర తేలి పెద్ద పెద్ద గోతులు ఏర్పడి రోజుకు అనేక ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతూ ఉన్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేసి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని మనవి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

# ఆన్‌లైన్ గేమింగ్‌లో కరిగిపోతున్న పిల్లల భవిత

మేకిరి దామోదర్

విస్తృత రూపంలో సమాజమే, సూక్ష్మ రూపంలో బడి. ఆ తరగతి గది రేపటి పరిపూర్ణ వ్యక్తిత్వం గల పౌర సమాజాన్ని తయారు చేసే విజ్ఞాన కర్మాగారం. ఇల్లు-బడి బాల్యానికి బంగారుభవిష్యత్తును అందించే కేంద్రాలు.ఇంట్లో, బడిలో, సమాజంలో ఆధునిక పరికరాల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. ఇలా ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం అతిగా చూస్తున్న అమెరికా, స్వీడన్ బాలలు మేధో పరిజ్ఞానంలో వెనుకబడి ఉన్నారు. అలాగే పుస్తక పఠనం మీద అధికంగా ఆధారపడిన ఇటలీ, హంగరీ దేశాల బాలల ప్రజ్ఞ చాలా మెరుగ్గా ఉందంటున్నారు ప్రొఫెసర్ మోనిక రోజన్. నూతన టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది. సద్వినియోగం చేసుకోవచ్చు. దుర్వినియోగమూ చేసుకోవచ్చు. పిల్లలు మొబైల్ ఫోన్ల మాయలో పడి తమ విలువైన కాలాన్ని,సహజ మేధస్సుతో ఆలోచించే స్పృహను కోల్పోతున్నారు. అంతేకాదు?యువత, పెద్దలు, ఆడ, మగ, వృద్ధులు అనే తేడాలేకుండా ఈ ఆధునిక పరికరాల వినియోగం శృతిమించడంతో సమాజం మానసిక సమస్యలతో అనారోగ్యం పాలవుతుంది. పిల్లలను చదువు నుండి కుటుంబం నుండి దూరం చేస్తున్న ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లను కట్టడి చేయకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆ తర్వాత 'చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టే' అవుతుంది.పిల్లలు ఫోన్ ఉంటేనే అన్నం తింటారు. చెప్పిన మాట వింటారు. ఆన్‌లైన్‌లో ఆడుతూనే గంటలకు గంటలు గడిపేస్తుంటారు. లేదంటే ఏడుస్తుంటారు. చివరికి ఆఏడుపు ఆపాలన్నా ఫోనుతోనే సాధ్యం అనే స్థాయికి నేటి పిల్లల పరిస్థితి దిగజారింది. చదువుతో సంబంధం లేకుండా అందరూ దీనిబాధ్యులే, బాధితులే. ఈ ఆధునిక మానసిక దౌర్భాగ్యంతో పిల్లలు సహజమేధస్సుతో ఆలోచించే సృజనాత్మకత, వినూత్నత కోల్పోతున్నారు. పిల్లలు ఫోనేలోకం, ఆన్‌లైన్ ఆట లేనిదే పూట గడువదనేలా తయారయ్యారు. ఆన్‌లైన్ గేములలో తుపాకులతో కాల్చేసే విధ్వంసకరమైనవే ఎక్కువగా ఉంటున్నాయి. కొట్టుకోవడం, చంపుకోవడమే లక్ష్యంగా ఉండే ఆటల మూలంగా ఆ చిన్నారుల మనసులు ప్రతికూల ఆలోచనలతో నిండిపోతున్నాయి. పబ్జీ, బ్లూవెల్ లాంటివైతే మరణాలకు కారణం అవుతున్నాయి. ఇలా ఫోన్లకు బానిసైన పిల్లలసంఖ్య నానాటికీ పెరిగిపోతున్నది. మితిమీరి ఫోన్లకు బానిసలైన వారంతా పెద్దయ్యాక బెట్టింగు, ఇతర చెడువ్యసనాలకు లోనవుతారనే నిపుణుల సూచనలను తల్లిదండ్రులు, ప్రభుత్వాలు పట్టించుకొని తక్షణమే ఆన్‌లైన్ గేమింగ్ వ్యవహారానికి అడ్డుకట్ట వేయాలి. దీనికి బానిసలుగా పిల్లలు, యువకులు, పెద్దలు, వృద్ధులు అనే తేడా లేకుండా ఫోన్ వినియోగం పెరిగిపోయి సమాజం గాడి తప్పుతుంది. చదువుకున్న వారు అనే తేడా లేనేలేదు. ఫోన్ అతిగా వాడడంవల్ల జరిగే దుష్పరిణామాలు తెలిసిన వారు కూడా ఈ ఆన్‌లైన్ గేమింగ్ వేధింపుల నుండిపిల్లల్ని దూరం చేయలేకపోతున్నారు. విపరీతమైన ఫోన్ వాడకంతో రేపటి భావితరం 'మానసిక, శారీరక సమస్యల పౌర సమాజం'గా పరిణమించనుంది.ఇలా పిల్లల భవిష్యత్తుతో ఆటాడేస్తున్న ఆన్‌లైన్ గేమ్‌లను సమూలంగా కట్టడి చేయాలి. ఈ ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణపై అధ్యయనం చేసి పొంచి ఉన్న తీవ్ర పరిణామాలనుండి బయటపడేయడానికి మన దేశంలోని తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఒక అధికారిక కమిటీని నియమించింది.ఈ కమిటీలో సభ్యులుగా ప్రభుత్వ విశ్రాంత ఐఎఎస్, ఐపిఎస్, ప్రొఫెసర్లను నియమించింది. తమిళనాడు ఆన్‌లైన్ గేమింగ్ ఆథారిటీ ఈ సంస్థ దీని ప్రభావం ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని రాష్ట్రాన్ని అప్రమత్తం చేసింది. కట్టడిచేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. దీని ద్వారా ఆన్‌లైన్ గేమింగ్ వ్యవస్థను నిషేధించినట్లు తెలుస్తోంది. తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా ఈ సంస్థ చేసిన ప్రాథమిక సర్వేలో పలు కీలక విషయాలు వెల్లడయ్యాయి. పాఠశాలలు, కళాశాలలో చదువుతున్న దాదాపు రెండులక్షల మంది విద్యార్థులపై సర్వేనిర్వహించగా వారిలో 20 శాతం మంది ఆన్‌లైన్ గేములకు, సామాజిక మాధ్యమాలకు బానిసలు అయ్యారని తెలిసింది. సర్వేకోసం పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, యాజమాన్యాల సహకారం తీసుకున్నారు.ఆన్‌లైన్ గేములు ఎక్కువగా ఆడుతున్న విద్యార్థులకు కంటిచూపు సమస్యలు వచ్చాయని 67 శాతం మంది ఉపాధ్యాయులు చెప్పారు. బానిసైన విద్యార్థుల తెలివితేటలు, చురుగ్గా ఆలోచించడం బాగా తగ్గిందని 74శాతం మంది వెల్లడించారు. ఈ అధికారులు నిర్వహించిన సర్వేలో ప్రత్యేకించి ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం విద్యార్థుల్లో గతఐదుయేళ్లుగా ఎక్కువవుతూ వస్తోందని, ఎలక్ట్రానిక్ పరికరాలు అందుబాటులో లేకపోతే పిల్లల మానసిక స్థితి ఆందోళనకరంగా మారుతుందని చెప్తున్నారు. విద్యార్థుల్లో ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం విచ్చలవిడిగా పెరిగిపోతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. వారి ప్రస్తుత దినచర్యపై ప్రత్యేక పర్యవేక్షణ చాలా అవసరం. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు వచ్చేందుకు ప్రత్యేక ప్రణాళిక చేపట్టాల్సి ఉంది.విద్యార్థులకు మంచిఅలవాట్లు అలవడేలామనస్తత్వశాస్త్ర నిపుణులు, మానసిక వైద్యుల సహాయాన్ని తీసుకొని కౌన్సిలింగ్ చేయించాల్సిన అవసరం ఎంతో ఉంది. మన రాష్ట్రంలో అనుమతిలేని ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లను రద్దు లేదానియంత్రించాలి. ప్రభుత్వం ఆమోదించిన గేమ్‌లేమార్కెట్లోకి వచ్చేలా చూడాలి. ఎక్కడైనా అతిక్రమించినట్లు కనిపిస్తే వారిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవాలి. ఈ ఆన్‌లైన్ గేమింగ్ సమస్యలు, ఆన్‌లైన్ వ్యాపారాలమూలంగా రాష్ట్రంలో దేశంలో పిల్లలు,యువత ప్రాణాలు కోల్పోతున్న దుష్పరిణామాలను చూస్తున్నాం. ఈ పెనుముప్పు నుంచిబాల్యాన్ని కాపాడుకోవడం కోసం చైనా, జపాన్ తరహాలో తక్షణమే స్పందించి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సమష్టి బాధ్యతతో వెంటనే నియంత్రణా చర్యలుచేపట్టాలి. విద్యార్థుల మానసిక భద్రత, భరోసా కోసం తల్లిదండ్రులు, ప్రభుత్వాలు సామాజిక మానసిక నిపుణుల సూచనలు పాటిస్తూ రేపటి ఆరోగ్యవంతమైన సమాజం కోసం నేటి పిల్లల్లో ఆన్‌లైన్ గేమింగ్ వ్యవహారాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతోఉంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

17-10Pg5.qxd:17-10Pg5.qxd 1/1/02 6:48 AM Page 1







బుధవారం తమిళనాడులో కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయమైన దృశ్యం

# వరద ముంపులో తమిళనాడు

## చెన్నై, మరో పది జిల్లాల్లో కుండపోత

### స్తంభించిన జనజీవనం, రవాణాకు అంతరాయం

### పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు మూసివేత

**చెన్నై, అక్టోబరు16:** చెన్నైలో కుండపోత వర్షం కురిసింది. వీధులన్ని నదుల్లా, వాడలన్నీ చెరువుల్లా మారాయి. దీంతో జనజీవనం స్తంభించింది. పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు మూసివేసారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా రాజధాని నగరం చెన్నై సహా నాలుగు జిల్లాల్లోనూ ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. నాలుగు జిల్లాల్లో జనజీవనం స్తంభించింది. తిరువళ్లూరు, చెంగల్పట్టు, కాంచీపురం జిల్లాల్లో చల్లటి గాలులతో వాన జల్లులు ప్రారంభమయ్యాయి. సౌత్ చెన్నై, సెంట్రల్ చెన్నై, నార్త్ చెన్నై తదితర ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురిశాయి.

ముఖ్యంగా మెట్రోరైలు మార్గం పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పరిస్థితి అధ్వా న్నంగా మారింది. ఆ ప్రాంతాల్లో వర్షపునీరంతా వరదలా ప్రవహించడంతో వాహనాల రాకపో కలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కోయం బేడు మెట్రో ఫ్లైఓవర్ దిగువ పూందమల్లి రహదారి వైపు వర్షపు నీరు వరదలా ప్రవహించడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనాలు, పార్యరిస్ కార్నర్ వైపు వెళ్లే వాహనాలు నత్తనడకన నడిచాయి. పురుషవాక్కం రిథ్రడ్స్ రోడ్డులో వర్షపు నీరు పొంగి ప్రవహించింది. అయనావరం నూర్‌హోటల్ బస్టాపు నుంచి సిగ్నల్ వరకు సుమారు వంద మీటర్ల వరకు అడుగు మేర వర్షపు నీరు ప్రవహించడంతో వాహనాలన్నీ నత్తనడకన నడిచాయి. అయనా వరం ఇఎస్ఐ ఆసుపత్రివద్ద వర్షపునీరు వెళ్లేందుకు సరైన మార్గం లేక ఆ ప్రాంతం చెరువును తలపించింది. పురుషవాక్కం పాత మోక్షం థియేటర్ వద్ద వాననీటితో మురుగునీరు కూడా కలవటంతో దుర్వాసన వెదజల్లింది. దీంతో పాదచారులు కూడా ఆ మార్గంలో నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దాస్ ప్రకాష్ బస్టాప్ వద్ద రహదారి పూర్తిగా కనిపించనంతగా వర్షపు నీరు పొంగి ప్రవహించింది. నగరానికి వాణిజ్య కేంద్రమైన టినగర్‌లోనూ రహదారులన్నీ జలమయమయ్యాయి. అక్కడి రాష్ట్ర చలనచిత్ర కార్మిక సంఘం భవన ప్రాంతం టినగర్ బస్‌స్టేషన్ చుట్టూ మెకాలిలోతున వర్షపునీరు ప్రవహించింది. రహదారుల్లో వర్షపు నీటిలో వందలాది వాహనాలు నీరు చేరి కదలకుండా మొరాయించాయి.

నగరంలోని యాభైకి పైగా ప్రధాన రహదారులలో చెరువును తలపించేవిధంగా వర్షపు నీరు వరదలా ప్రవహించాయి. పెన ుగాలులకు కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలాయి. అగ్నిమాపక సిబ్బంది, విపత్తుల నిర్వహణ బృందం, పోలీసులు కూలిన చెట్లను తొల గించారు. భారీ వర్షాలకు సబ్‌వేలలోనూ వర్షపు నీరు పొంగి ప్రవహించింది. ఆ మార్గంలో వెళ్లాల్సి న వాహనాలను మరోదారికి మళ్లించారు. ఇక నగరంలో 20కి పైగా సబ్‌వేలలో చేరిన వర్షపు నీటిని భారీ మోటార్ల ద్వారా తొల గించారు. తాంబరం, ఆవడి పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు పల్లపు ప్రాంతాలన్నీ దీవుల్లా మారాయి. ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.



బుధవారం శ్రీనగర్‌లో ఒమర్ ప్రమాణ స్వీకారానికి హాజరైన రాహుల్, ప్రియాంకతో ఫరూఖ్ అబ్దుల్లా

### జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్‌అబ్దుల్లాకు

# ప్రధాని మోడీ శుభాకాంక్షలు



**శ్రీనగర్, అక్టోబరు 16:** జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు ప్రధాని నరేంద్రమోడీ శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పటి జమ్మూకాశ్మీర్ రాష్ట్రం జమ్మూకాశ్మీర్, లడఖ్‌లుగా రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విడిపోయిన చాలా రోజుల తర్వాత తొలిసారి జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఘన విజయం సాధించడంతో.. ఆ పార్టీ అగ్రనేత ముఖ్యమంత్రి అయ్యారు. దాంతో కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకాశ్మీర్‌కు తొలి ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా గుర్తింపు పొందారు. జమ్మూకాశ్మీర్ ప్రాంతానికి బుధవారం తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జమ్మూకాశ్మీర్ ప్రాంత అభివృద్ధికోసం తాము ఒమర్ అబ్దుల్లా సర్కారుతో కలిసి పనిచేస్తామని చెప్పారు. కాగా ఒమర్ అబ్దుల్లా బుధవారం మధ్యాహ్నం జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సక్సేనా ఆయన చేత ప్రమాణం చేయించారు.

శ్రీనగర్‌లోని షేర్-ఇ-కాశ్మీర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆయన ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. వారిలో కాంగ్రెస్‌అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ, యుపి మాజీ సిఎం అఖిలేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు. కాగా ప్రమాణస్వీకారానికి ముందు ఒమర్ అబ్దుల్లా కూడా జమ్మూకాశ్మీర్ అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తానని చెప్పారు.

# జమ్మూకాశ్మీర్‌లో భారీ అగ్నిప్రమాదం

## 68 ఇళ్లు దగ్ధం

**శ్రీనగర్, అక్టోబరు 16:** జమ్ముకశ్మీర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఒక గ్రామంలో సుమారు 68 ఇళ్లు దగ్ధమయ్యాయి. ఇళ్లు కాలిపోవడంతో నివాసితులు రోడ్డు పాలయ్యారు. స్పందించిన అధికారులు బాధితులకు తాత్కాలిక ఏర్పాటు చేశారు. కిష్త్వార్‌లోని ముల్వార్వాన్ గ్రామంలో మంటలు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదంలో 68ఇళ్లు కాలిపోయాయి. దీంతో వందలాది మంది నిర్వాసితులు కట్టుబట్టలతో మిగిలారు. చలి వాతావరణం నేపథ్యంలో పిల్లలు, వృద్ధులు చాలా ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఇళ్లు కోల్పోయిన బాధితులు కోరారు. కాగా, సమాచారం తెలుసుకున్న అధికారులు స్పందించారు. అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన వారికి తాత్కాలిక టెంట్లలో ఆశ్రయం కల్పించారు. బాధిత కుటుంబాలకు ఆహారం, దుస్తులు, వైద్య, సహాయక సామగ్రిని అందించినట్లు కిష్త్వార్ డిప్యూటీ కమిషనర్ రాజేష్‌కుమార్ తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే విపత్తు నిర్వహణ బృందాలను సంఘటనా స్థలానికి పంపినట్లుచెప్పారు. మరోవైపు అగ్ని ప్రమాదంలో 40 ఇళ్లు దెబ్బతిన్నట్లు మొదట తెలిసిందని, అయితే మొత్తం 68 ఇళ్లు కాలిపోయాయని చెప్పారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయంతోపాటు పునరావాసాన్ని కల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు.

## పెట్రోల్ ట్యాంక్ పేలి 90 మందికి పైగా మృతి



**అబుజా, అక్టోబర్ 16:** నైజీరియాలో ఘోర ప్రమాదం జరిగింది. పెట్రోల్ ట్యాంక్ పేలటంతో 90 మందికి పైగా మృతి చెందిన దుర్ఘటన చోటు చేసుకుంది. జిగావా రాష్ట్రంలోని మజియా పట్టణంలో మంగళవారం అర్థరాత్రి 12:30 గంటలకు కనో నుంచి బయలుదేరిన ఒక పెట్రోల్ ట్యాంకర్ ప్రమాదానికి గురైంది. ట్యాంకర్‌పై డ్రైవర్ నియంత్రణ కోల్పోవటంతో హైవేపై బోల్తా పడింది. ఇది తెలిసి కొందరు స్థానికులు ఇంధనం కోసం ట్యాంకర్ దగ్గరకు వెళ్లి, పెట్రోల్ తీసుకుంటుండగానే పెద్ద ఎత్తున మంటలు వ్యాపించటంతో, ఒక్కసారిగా ట్యాంకర్ పేలిపోయింది. ప్రమాదంలో 94 మంది మృతిచెందారని స్థానిక పోలీసులు తెలిపారు. సుమారు 50మంది వరకు గాయపడ్డారు. మృతులసంఖ్య పెరగవచ్చని సమాచారం.

# పాక్ ప్రభుత్వానికి జైశంకర్ చురకలు



**ఇస్లామాబాద్, అక్టోబరు 16:** పాకిస్థాన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ)లో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రసంగిస్తూ, పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి చురకలు వేశారు. సీమాంతర ఉగ్రవాదం గురించి మాట్లాడి, విమర్శలు కురిపించారు. భారత్, పాక్‌ల మధ్య సంబంధాల వైఫల్యం గురించి ఆత్మపరిశీలన చేసుకోమని, విశ్వాసం, తోడ్పాటు, మైత్రి వంటివి మృగ్యమైతే, పొరుగువారికి దూరమవుతారని వ్యాఖ్యలు చేశారు. "సరిహద్దు ప్రాంతాల్లో తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటువాద కార్యకలాపాలు ఉండటం వల్ల ఇరు దేశాలకు వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాలకు ఎటువంటి అవకాశం ఉండదు" అని జైశంకర్ పేర్కొన్నారు. ఆయన తన ప్రసంగంలో ఎక్కడా పాకిస్థాన్ పేరును సూటిగా ప్రస్తావించలేదు. సమావేశం పూర్తయిన వెంటనే జైశంకర్ ట్విటర్ వేదికగా ఇలా పోస్టు చేశారు. "ఇస్లామాబాద్‌లో జరిగిన ఎస్‌సిఓ సదస్సులో మనదేశ ప్రకటనను వినిపించాను. అలజడులతో నిండి ఉన్న ప్రపంచంలో మనం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నాం. అందుకు దీటుగా ఎస్‌సిఓ స్పందన ఉండాలి" అని మాట్లాడుతూ, మరిన్ని అంశాలను గురించి ప్రస్తావించారు. 2019లో పుల్వామాలో సిఆర్‌పిఎఫ్ జవాన్లతో ఉన్న కాన్వాయ్‌పై ఉగ్రమూకల దాడి జరిగింది. అప్పటి ఆ దుర్ఘటనలో 40 మంది వీర జవాన్లు మరణించగా, మరో ఎనిమిది మంది తీవ్రంగా క్షతగాత్రులైనారు.

ఇందుకు ప్రతిగా భారత వాయుసేన ఫిబ్రవరి 26న పాక్ భూభాగంలోని బాలాకోట్‌లోని జైషే మహమ్మద్ ఉగ్రస్థావరాలపై వైమానిక దాడులు జరిపి, బాంబులు కురిపించింది. దీంతో ఉగ్రవాదాన్ని ఎన్నడూ సహించేదే లేదని పాక్‌తో సహా ప్రపంచదేశాలన్నిటికీ భారత్ గట్టిగానే సమాధానం చెప్పింది. తర్వాత నుంచి ఇరు దేశాల సంబంధాలు దెబ్బతిన్నాయి. కాగా, ఎస్‌సిఓ సదస్సుకు హాజరైన సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మంగళవారం రాత్రి తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. అనంతరం జైశంకర్, షెహబాజ్ షరీఫ్‌లు కరచాలనం చేసుకొని కొంత సమయం సంభాషించారు. జైశంకర్ నాయకత్వంలో భారత బృందం ఎస్‌సిఓ సదస్సుకు హాజరైంది. పాకిస్తాన్‌లో భారత విదేశీవ్యవహారాల శాఖ మంత్రి పర్యటించటం తొమ్మిదేళ్ల తర్వాత ఇదే మొదటిసారి. గతంలో 2015 డిసెంబర్‌లో ఆనాటి విదేశీవ్యవహారాల శాఖ మంత్రి సుష్మాస్వరాజ్ పాకిస్తాన్‌లో పర్యటన చేశారు.

## యుపీలో కోర్టు విచారణకు హాజరైన అసదుద్దీన్ ఒవైసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు16:** ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసి ఉత్తరప్రదేశ్‌లో విచారణకు హాజరయ్యారు. 2022 ఫిబ్రవరి 3న యుపి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జరిగిన కాల్పుల ఘటనపై హాపూర్ కోర్టులో జరిగిన విచారణకు అసదుద్దీన్ హాజరయ్యారు. ఓవైసి కోర్టుకు హాజరైన సందర్భంగా కోర్టు పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు పూర్వపరాల్లోకి వెళితే ఉత్తరప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలప్రచారం ముగించుకుని తిరిగి హైదరాబాద్ వచ్చేందుకని ఢిల్లీకి బయల్దేరిన ఎంఐఎం పార్టీ చీఫ్ అసదుద్దీన్‌పై దండగులు కాల్పులు జరిపారు. దుండగులు తన కారుపై మూడు నుంచి నాలుగు రౌండ్ల కాల్పులకు పాల్పడినట్లు అసదుద్దీన్ ఒవైసీ అప్పట్లో మీడియాకు వెల్లడించారు. కాగా అసదుద్దీన్ వాహనంపై కాలులు జరిపిన ఇద్దరు వ్యక్తులకు బెయిల్ మంజూరు చేస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను గతంలో సుప్రీంకోర్టు రద్దు చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ హాపూర్ కోర్టులో కొనసాగుతుంది.

# ఒమర్ అబ్దుల్లా కొలువులో ఒకే మహిళా మంత్రి

## గతంలో ఆమెపై 20 సార్లు హత్యాయత్నం



**శ్రీనగర్, అక్టోబర్ 16:** కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. నేషనల్ కాన్ఫరెన్స్ లీడర్ ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేయగా ఆయనతోపాటు ప్రమాణం చేసిన మంత్రుల్లో ఒకే ఒక్క మహిళ ఉన్నారు. ఆమే సకీనా ఈటూ. సకీనా దక్షిణ కశ్మీర్‌కు చెందిన కుల్గామ్ జిల్లాలోని డీహెజ్ పోరా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆమె పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి గుల్జార్ అహ్మద్ దర్‌పై 17,449 ఓట్ల మెజారిటీతో గెలుపు దక్కించుకున్నారు. ప్రముఖ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఆమె నేషనల్ కాన్ఫరెన్స్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఆమె తండ్రి వలీ మోహమ్మద్ ఈటూ. పార్టీలో కీలకంగా వ్యవహరించారు. జమ్మూకశ్మీర్‌అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. ఆయన 1994లో హత్యకు గురయ్యారు. ఆ తర్వాత తండ్రి వారసత్వాన్ని అందుకుని ముందుకు సాగుతోన్న ఆమె సోదరుడిని 2001లో ఉగ్రవాదులు బలిగొన్నారు. అప్పుడు ఆమె వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. తండ్రి, సోదరుడి మరణాలతో వెనకడుగు వేయని ఆమె రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఆమెపై కూడా 20 సార్లకు పైగా హత్యాయత్నాలు జరిగాయి. వాటన్నింటిని దాటుకుని జమ్మూకశ్మీర్ ప్రభుత్వంలో వివిధ హోదాల్లో పనిచేశారు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వర్తించారు. పర్యాటకశాఖ, విద్యాశాఖ సహాయమంత్రిగా పనిచేశారు. 2008 నుంచి 2014 వరకు సామాజిక సంక్షేమ మంత్రిగా ఉన్నారు. 53 ఏళ్ల వయసులో తాజాగా కేబినెట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. జమ్మూకశ్మీర్‌లో ప్రజాదరణ ఉన్న అతి కొద్దిమంది మహిళా నేతల్లో ఈమె ఒకరు. సామాజిక సంక్షేమం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారు. జమ్మూలోని నౌషెరా నుంచి ఎన్నికైన సురిందర్ చౌధరి ఈ రోజు డిప్యూటీ సిఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. జమ్మూప్రాంతం ప్రజల గళాన్ని వినిపించేందుకు ఆయన్ను ఈ పదవికి ఎంపిక చేసినట్లు ముఖ్యమంత్రి ఒమర్‌అబ్దుల్లా వెల్లడించారు. ఈ ప్రభుత్వంలో తమకు ప్రాతినిథ్యం వహించేవారు లేరని జమ్మూప్రజలు బాధపడాల్సి న పనిలేదు. ఆ ప్రాంతం నుంచి ఉపముఖ్యమంత్రిని ఎంపిక చేశాను. దీంతో ఈ ప్రభుత్వం తమదని స్థానిక ప్రజలు భావిస్తారు అని సిఎం అన్నారు.

## వాయు కాలుష్యం: పంజాబ్, హార్యానా ప్రభుత్వాలపై

# సుప్రీం కోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 16:** ఢిల్లీ, ఎన్సీ ఆర్ ప్రాంతాల్లో క్షీణిస్తున్న వాయు కాలుష్యం కేసులో పంజాబ్, హార్యానా ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పంట వ్యర్థాల దహనం సమస్యను పరిష్కరించేందుకు ఆ రాష్ట్రాలు ఎలాంటి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని మండిపడింది. ఈ మేరకు పంజాబ్, హార్యానా రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు సమన్లు జారీ చేసింది. అక్టోబరు 23న వ్యక్తిగతంగా హాజరై పరిస్థితిని విచారించాలని సర్వోన్నత న్యాయస్థానం తమ ఆదేశాల్లో పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ అభయ్ అసానుద్దీన్ అమానుల్లా, ఆగస్టిన్ జార్జ్ మాషిస్‌లతో కూడిన ధర్మాసనం దేశాలు ఇచ్చింది. కాలుష్య నిరోధక చట్టాలను ఉల్లంఘించిన వ్యక్తులను విచారించాలంటూ జూన్ 2021న తాము జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని రెండు రాష్ట్రాలపై మండిపడింది. తమ ఉత్తర్వులను పాటించకపోతే కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించింది. కాగా దేశ రాజధాని ఢిల్లీలో ప్రతి శీతాకాలం గాలి నాణ్యత దారుణంగా పడిపోతూ ఉంటుంది. దీనికి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హార్యానాల్లో పంట వ్యర్థాల దహనమే ప్రధాన కారణంగా మారుతోంది. దీనిపై కొంతకాలంగా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. అనేకసార్లు చట్టాన్ని ఉల్లంఘించిన నేపథ్యంలో పంజాబ్ ప్రభుత్వం తనను తాను నిస్స హాయతగా ప్రకటించుకోవాలని కోర్టు చీవాట్లు పెట్టింది. ఇక మేము ఏం చేయలేము మేము నిస్స హాయులమని వారిని వారే ప్రకటించుకోనివ్వండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

అయితే పంజాబ్, హార్యానా రెండూ గత మూడు సంవత్స రాలుగా చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై, ముఖ్యంగా పంట వ్యర్థాలను కాల్చే రైతులపై చర్యలు తీసుకోలేదని, కేవలం నామ మాత్రపు జరిమానాలు మాత్రమే విధించాయని కోర్టు పేర్కొంది. ఢిల్లీ, ఎన్సీ ఆర్ పరిధిలో వాయు నాణ్యతను పర్యవేక్షించి, నియంత్రించాల్సి న కేంద్ర ప్రభుత్వ ప్యానెల్ ఎయిర్ క్వాలిటీ మెనేజ్‌మెంట్ కమిషన్‌పై కూడా తీవ్రంగా విరుచుకుపడింది. పంట వ్యర్థాల కాల్చివేతను నియంత్రించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారని సిఏక్యూఎంను సుప్రీం అడిగింది. ఇదేమీ రాజకీయ అంశం కాదని పేర్కొంది. ఉల్లంఘనల కట్టడిలో విఫలమైనందుకుగాను పంజాబ్, హార్యానా ప్రభుత్వ అధికారులపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

## ముంబైలో భారీ అగ్నిప్రమాదం ముగ్గురు సజీవదహనం

**ముంబై, అక్టోబరు 16:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఘోర అగ్రప్రమాదం సంభవించింది. లోఖండ్‌వాలా కాంప్లెక్స్ లోని ఓ నివాస భవనంలో మంటలు చెలరేగి ముగ్గురు మృత్యువాత పడ్డారు. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అంధేరి ప్రాంతంలోని లోఖండ్‌వాలా కాంప్లెక్స్ వద్ద 4వ క్రాస్‌రోడ్డులో ఉన్న 14 అంతస్తుల రియా ప్యాలెస్‌లో బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. భవనంలోని 10వ అంతస్తులో మంటలు వ్యాపించాయి. స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు సజీవ దహనం కాగా.. పలువురికి తీవ్ర గాయాలైనట్లు అధికారులు తెలిపారు.

# బంగ్లాదేశ్‌లో ఐసిస్ జెండాలతో విద్యార్థుల భారీ ర్యాలీ

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో హసీనా సర్కారు పతనం అయ్యాక అక్కడి పరిస్థితులు రోజు రోజుకూ దిగజారుతున్నాయి. నిత్యం హిందువులతో పాటు మైనారిటీ వర్గాలపై దాడులుజరగడం, ప్రార్థనా స్థలాలను ధ్వంసంచేయడం, తమకు గిట్టని రాజకీయ నాయకుల ఇళ్లు, ఆస్తు లను తగులపెట్టడం, అడ్డువచ్చినవారిని చంపేయడం వంటివి నిత్యకృత్యమవడం తెలిసిందే. దీనిపై భారత్‌లో అనేక వర్గాలు తమ ఆందోళనను వ్యక్తంచేయగా అలాంటిదేమి లేదని అక్కడి తాత్కాలిక సర్కారు బుకాయిస్తున్న తరుణంలో బుధవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. వందలసంఖ్యలో విద్యార్థులు ఐసిస్ జెండాలు పట్టుకుని భారత్‌లో నిషేధించబడ్డ హిజ్బుత్ తెహ్రీర్ అనే ఉగ్రవాద సంస్థ ఆధ్వర్యంలో ఖిలిపా రాజ్యం కోసం నినాదాలు చేయడం సంచలనం రేపింది. భారత్‌లో హిందు మత గురువు మహమ్మద్ ప్రవక్తను అవమాన పరిచాడని, దీనిపై విచారించి, సదరు నాయకుడిని బంగ్లాలోనే శిక్షించాలని ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు పదే పదే నినదించారు.

ఈ సంస్థపై బంగ్లాదేశ్‌లోనూ నిషేధం వుండగా దీనిని ఎత్తివేయాలని దాని నాయకుడు మహఫుజ్‌ఆలం దేశ తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌ను కోరసాగాడు. ఈ ర్యా లీలో బంగ్లాదేశ్‌లో పేరుగాంచిన యూనివర్శిటీల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. బంగ్లాదేశ్‌లో వెంటనే ఖిలిపా రాజ్యం స్థాపించాలని వారు డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో హసీనా సర్కారు పతనం అనంతరం, ఆమె భారత్‌కు వలప వచ్చాక ఆ దేశంలో జైళ్లలో వున్న కరుడుగట్టిన వేలాది మంది ఉగ్రవాదులను తాత్కాలిక సర్కారు క్షమాభిక్ష పేరుతో విడుదల చేయడం ఉగ్రవాద సంస్థలకు కొత్తఊపిరులు వచ్చినట్లయ్యింది. ఇలా బయటకు వచ్చిన ఉగ్రవాదులు విద్యార్థులతో కలిసి బుధవారం నాడు రాజధాని ఢాకాలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న వారు ఐసిస్ జెండాలను చేతబూనడంతో పాటు ఖిలిపా రాజ్యం కావాలని నినాదాలు చేశారు. ఈర్యాలీని పోలీసులు అడ్డుకోక పోవడం అక్కడి శాంతికాముకులను, ప్రజాస్వామ్యవాదులను తీవ్రంగా కలచి వేసింది. బంగ్లాదేశ్‌లో నెలకొంటున్న పరిణామాలు ఆ దేశాన్ని మరో ఆఫ్ఘనిస్తాన్ వైపు తీసుకు వెళుతున్నాయని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. కాగా ఈ పరిణామాల నేపథ్యంలో బంగ్లాదేశ్...భారత్ సరిహద్దుల వద్ద భద్రతా బలగాలు నిరంతరం అప్రమత్తంగా వుండసాగారు. బంగ్లాదేశ్‌కు భారత్‌కు మధ్య 1600 కిలోమీటర్లకు పైగా సుదీర్ఘ సరిహద్దు వుంది. సరి హద్దుల నుంచి ఎవరుభారత్‌లోకి అక్రమంగారాకుండా చూసేందుకు సరిహద్దు భద్రతా బలగాలు 24 గంటలు పహారా కాస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో వున్న చెక్ పోస్టులవద్ద రాకపోకల కోసంవుండే మార్గాలవద్ద కూడా అనుమతులు వున్న వారినే అనుమతిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో హసీనా సర్కారు పతనం తరువాత వేల సం ఖ్యలో హిందువులు, మైనారిటీలు భారత్‌లో ఆశ్రయం కోరుతుండడం విదితమే.

## లెబనాన్‌లో హెజ్‌బొల్లా ఉగ్రవాదుల భూగర్భ సొరంగాలు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ఇజ్రాయెల్‌పై వరుసగా దాడులు చేస్తున్న హెజ్‌బొల్లా ఉగ్రవాదులపై ఎదురు దాడులకు దిగి వారిని కకావికలం చేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం తాజాగా ఆ సంస్థ భూగర్భంలో తమ పొరుగు దేశం లెబనాన్‌లో రహస్యంగా నిర్మించిన భూగర్భ సొరంగాలను మీడియాకు విడుదల చేసింది. ఇజ్రాయెల్ సరిహద్దులోగల లెబనాన్ దేశంలో ఈ రహస్య సొరంగాలను ఇజ్రాయిల్ తాజాగా గుర్తించింది. ఇజ్రాయిల్‌పై ఏడాది క్రితం దాడులకు దిగిన హమాస్ ఉగ్రవాదులు పాలస్తీనా ఆధీనంలో గల గాజా పట్టిలో ఇలాంటి భూగర్భ సొరంగాలను నిర్మించుకోవడం తెలిసిందే. వీటిని ఇజ్రాయిల్ సైన్యం కొన్ని నెలల క్రితం ధ్వంసం చేయడంతో పాటు వాటిని సమూలంగా నిర్మూలించడం విదితమే. ఇప్పుడు ఇజ్రాయిల్‌కు మరో వైపున వున్న లెబనాన్‌లో వుంటూ దాడులకు దిగుతున్న హెజ్‌బొల్లా ఉగ్రవాదులపై ఇజ్రాయిల్ సైన్యం చేస్తున్న ఎదురు దాడుల్లో అటువంటి రహస్య సొరంగాలు బయటపడ్డాయి. ఈ రహస్య సొరంగాలు గాజా పట్టిలో హమాస్ సొరంగాలను మించి వున్నట్లు ఇజ్రాయిల్ సైన్యం మీడియాకు వీడియోలను విడుదల చేసింది. ఈ సొరంగాలలో బైక్‌లు నడిపేందుకు వీలుగా రోడ్లు నిర్మించారు. ఈ సొరంగాలలో ఉగ్రవా దులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా రహస్య గదులు వుండగా వీటితో పాటు క్షిపణులు, భారీగా ఆయుధాలు, మందు గుండు సామాగ్రిని నిలువ వుంచేందుకు వేరు గా గదులు వున్నాయి. ఈ గదులు గోదాములను తలపించేలా వున్నట్లు ఇజ్రాయిల్ సైన్యం గుర్తించింది. ఉగ్రవాదులకు కొన్ని నెలలకు సరిపడినంత ఆహార నిలువలు, డ్రై ఫ్రూట్స్, వెలుతురు కోసం లైట్లు వాడేందుకు జనరేటర్లు, చిన్నపాటి ఆసుపత్రులు వుండడం గమనార్హం. చిన్నస్థాయి కాలనీలను తలపించే విధంగా ఈ సొరంగాలు వుండడం ఇజ్రాయిల్ సైన్యాన్ని ఆశ్చర్య పరిచింది. వీటిని పూర్తిగా నిర్మూలిస్తామని ఇజ్రాయిల్ ప్రకటించింది.

17-10Pg6exHMNWJQE.qxd:17-10Pg6exHMNWJQE.qxd 1/1/02 7:07 AM Page 1





శ్రీకాళహస్తీశ్వరాలయంలో అక్టోపస్ సమావేశం

## ఆలయ, భక్తుల రక్షణపై అప్రమత్తత అవసరం ఒక దారి గుండా ప్రవేశం మరో దారిలో బయటకు పరిశీలించండి: తిరుపతయ్య

**శ్రీకాళహస్తి,అక్టోబరు 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ రక్షణతోపాటు భక్తుల రక్షణపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని బుధవారం ఆలయంలో జరిగిన అక్టోపస్ సమావేశంలో డివైయస్‌పి తిరుపతయ్య సూచించారు. ఆలయంలో రక్షణతో పాటు ఆలయానికి వచ్చే భక్తులు ఒక దారి గుండా రావటం మరో దారి గుండా బయటకు వెళ్ల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. సమావేశానికి ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అక్టోపస్ డివైయస్‌పి తిరుపతయ్య, సిఐ ఎం, రామ చంద్రనాయక్ వారి బృందం రాగా ఆల యానికి సంబంధించిన సిబ్బంది,అధికారులు, ఎస్‌పిఎఫ్, సెక్యూరిటి ప్రముఖులు, పోలీస్, రెవెన్యూ, వైద్య, అగ్నిమాపక సిబ్బంది హాజర య్యారు.

**తీవ్ర వాదుల చూపు ఉంటుంది జాగ్రత్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ ఆలయం తమిళనాడు సరిహద్దుల్లో ఉందని అయితే ఈ ఆలయానికి సంబంధించి పరిశీలిస్తే తూర్పు వైపు కొండలు ఉండటంతో భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందని అక్టోపస్ డివైయస్‌పి తిరుమలయ్య సూచించారు. ఆలయానికి ఒక వేళ తీవ్రవాదుల నిఘాతో దాడి జరిగితే ఆలయాన్ని ఎలా రక్షించాలని, అలాగే సురక్షితంగా భక్తులను బయటకుఎలా తీసుకురావాలనే అంశంపై సిబ్బందికి సూచనలు చేసారు.ఆలయానికి సంబంధించిన భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు.ఒక వేళ తీవ్ర వాదులు ఆటాక్ చేస్తే పోలీసులు, అగ్నిమాపక దళం ఎలా స్పందించాలనే అంశంపై డివైయస్‌పి వివరించారు. ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పలు సందేహాలను అడిగి తెలుసుకున్నారు.రక్షణ విషయంలో యువకులను నియమించుకోవాలన్నారు. ఆలయ పరిసరాలను పరిశీలించారు. గోపురాల వద్ద నిఘా పరిశీలించారు.ఈ సమావేశంలో డెప్యూటీ ఇవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఓలు లోకేష్‌రెడ్డి, హేమ మాలిని, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, సియస్ఓ నాగ భూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్ పెక్టర్ సుదర్శనం నాయుడు, సిఐ గోపి,అగ్నిమాపక దళ అధికారులు హాజరయ్యారు.



## శివయ్య సేవలో సినీ నటులు జీవిత రాజశేఖర్

**శ్రీకాళహస్తి, అక్టోబరు 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సినీనటులు పూజలు జరిపించుకున్నారు. ఆలయంలో నిర్వహిస్తున్న పూజల్లో అతిదుల తాకిడి పెరుగుతుంది. ఈ నేపధ్యంలో తెలుగు చలనచిత్ర నటులు జీవిత, రాజశేఖర్‌లు కుటుంబసభ్యులతో ఆలయానికి వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. దర్శనానంతరం వారికి వేదపండితులు ఆశీర్వదించారు.



బుధవారం హుండీ లెక్కింపు పర్యవేక్షిస్తున్న దుర్గగుడి ఇఓ కెఎస్ రామారావు

## నేడు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ

### హుండీల లెక్కింపుల ద్వారా రు.3కోట్ల 50లక్షల ఆదాయం

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు16, ప్రభాతవార్త :** ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణను నేడు ఆశ్వయుజ శుక్లపక్ష పౌర్ణమి సందర్భంగా ఉదయం 5.55 గంటలకు శ్రీ దుర్గమ్మవారి గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద ప్రారంభిస్తామని ఇఓ కెఎస్‌రామారావు తెలిపారు.

**హుండీలెక్కింపులు:** దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను బుధవారం లెక్కింగా రు.3,50,28,700లు నగదు, 272 గ్రాముల బంగారం, 9కెజిల 325 గ్రాముల వెండి లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఇఓ పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపుల్లో విదేశీకరెన్సి 285 యుఎస్‌ఏ డాలర్లు, యుఎఇ 20 దిర్హామ్స్, ఒమన్ 0.5 రియల్స్ 100 బైసా, మలేషియా 2 రింగెట్లు, ఇంగ్లాండ్ 20 పౌండ్లు, కెనడా 50 డాలర్లు, కువైట్ 5 దినార్లు, సౌదీ 15 రియాల్స్, ఇంగ్లాండ్ 15 పౌండ్లు, ఆస్ట్రేలియా 160 డాలర్లు, సింగపూర్ 6 డాలర్లు లభించాయని ఇఓ తెలిపారు. అలాగే గురువారం కూడా హుండీ లెక్కింపులు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఓ రత్నరాజు, దేవదాయ శాఖాధికారులు, ఏఇఓలు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు.

**అలరించిన ఆదిదంపతుల నృత్యకేళి:** ఆదిదంపతుల నృత్య అభినయం భక్తజనాలను అలరించింది. బుధవారం కళావేదికపై దాచేపల్లి లక్ష్మీ సుదేష్ణ, గ్రీష్మప్రియ, పి హారిణిలు కూచిపూడి నృత్యశైలిలో బ్రహ్మమొక్కటే, బ్రహ్మాంజలి లను కూడా ప్రదర్శించారు.



నృత్యరీతులతో అలరిస్తున్న కళాకారులు

## ప్రజాదర్బార్ విజ్ఞప్తికి స్పందించిన మంత్రి లోకేష్

### ప్రాణాపాయ స్థితిలో ఉన్న 14రోజుల పసికందుకు వైద్యసాయం

### మంత్రి చొరవతో శిశువుకు పునర్జన్మ



**మంగళగిరి,అక్టోబరు 16,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్ 14రోజులు పసికందుకు పునర్జన్మ నిచ్చింది.తమ బిడ్డ చావుబతుకుల మద్యకొట్టుమిట్టాడుతున్నాడని వైద్యసాయం చేసి ఆదుకోవాలంటూ ప్రజా దర్బార్‌కు తరలి వచ్చి వేడుకున్న ఆ తల్లిదండ్రలకు లోకేష్ భరోసా ఇచ్చారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందించి పసికందు ప్రాణాలను కాపాడారు.ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన చదల వెంకట మహేశ్వరరావుకు రెండోసంతానంగా మగ శిశువు జన్మించాడు. 14రోజులకు శిశువు రాత్రిళ్ళు ఏడుస్తుండడం పాలు తాగకపోవడంతో సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు.అయితే శిశువుకు ప్లేట్ లెట్స్ పడిపోయి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తీసుకు వెళ్లాలని వైద్యులు సూచించారు.దీంతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్ళాగా చికిత్సకు భారీగా ఖర్చవుతుందని తెలిపారు.గిరిజన కుటుంబానికి చెందిన మహేశ్వరరావు ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడం,మరోవైపు కన్న బిడ్డకు మృత్యువు ముంచుకొస్తుండడంతో ఎటూ పాలుపోని పరిస్థితి,దీంతో మిత్రుడి సలహామేరకు గతనెల 27న అర్ధరాత్రి ఉండవల్లిలోని మంత్రి నారా లోకేష్ నివాసం వద్దకు చేరుకున్నాడు. ఆరోజు ఉదయం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్‌ను కలసి మరో 5నిమిషాల్లో తన బిడ్డ చనిపోతాడని,ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి లోకేష్, వైద్యానికి అవసరమైన సాయాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించి శిశువు ప్రాణాలను నిలిపారు. 14రోజుల పాటు చికిత్స పొందిన తమ బిడ్డ ఆరోగ్యంగా ఇంటికి తిరిగి రావడంతో తల్లిదండ్రుల ఎంతో సంతోషపడ్డారు.

నేటి ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్‌ను కలసి ఆయన చేసిన సాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.తాము జన్మజన్మలా రుణపడి ఉంటామని కనీ న్నటీ పర్యంతమయ్యారు. ధైర్యంగా ఉం డాలని,అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి వారికి భరోసా ఇచ్చారు.

## పోలీసుల అదుపులో సుజాతక్క

### మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**కొత్తగూడెం క్రైం, అక్టోబరు 16 ప్రభాతవార్త:** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు దివంగత కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్ జీ భార్య పోతుల కల్పన అలియాస్ సుజాతక్కను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తెలంగాణలోని కొత్తగూడెంలో ఉండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఆమె సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇంచార్జిగా పనిచేస్తున్నారు. కేంద్ర కమిటీ సభ్యురాలిగా పని చేస్తున్నారు. ఆమె కల్పన అలియాస్ సుజాతక్క, మైనబాయి, పద్మ, ఝాన్సీ బాయిని పోలీసులు పక్కా సమాచారంతో అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఆమె భర్త కిషన్‌జీ కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్న సమయంలో 2011లో పశ్చిమ బెంగాల్ జార్‌గ్రామ్‌లోని బురిషోల్ జరిగిన ఎదురుకాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. కిషన్‌జీ స్వస్థలం పెద్దపల్లి జిల్లా. ఆయన సోదరుడు సైతం మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన అజ్ఞాతంలో ఉన్నారు. కిషన్‌జీ భార్య సుజాతక్క సైతం పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. కిషన్‌జీ ఎన్‌కౌంటర్‌లో చనిపోయినప్పటి నుంచి ఆమె కోసం వెతుకుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె వయస్సు 60 సంవత్సరాలు. అయితే ఛత్తీస్‌గడ్ సౌత్ బస్తర్ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో ఉంటున్నారని, పార్టీ నిర్మాణ బాధ్యతలు చూసుకునే ఆమె ఎందుకు బయటకు వచ్చారనే విషయం తెలియరాలేదు. అయితే వైద్య పరీక్షల కోసం మహబూబ్ నగర్‌కువచ్చారా? షెల్టర్ జోన్‌లో ఉంటున్నారా? అన్న సమాచారం తెలియాల్సి ఉంది. ఆమెను ఎప్పుడు, ఎక్కడ.? అరెస్టు చేశారన్న వివరాలు సైతం వెల్లడి కావాల్సి ఉంది. సుజాతక్క, క్రాంతి కారీ జనతన్ సర్కార్ వ్యవహారాల్లోనూ కీలక బాధ్యతలు చూస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆమెను అరెస్టుపై పోలీసు వర్గాలు అధికారిక ప్రకటన చేయలేదు.

## గచ్చిబౌలి అత్యాచారం కేసులో నిందితుడు ఆటోడ్రైవర్ అరెస్టు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 16, ప్రభాత వార్త:** సంచలనం సృష్టించిన గచ్చిబౌలి మహిళ అత్యాచారం కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అర్ధరాత్రి తన ఆటో ఎక్కిన యువతిపై నిందితుడు అత్యాచారం చేసి తీవ్రంగా గాయపరిచి అక్కడి నుంచి పారిపోయాడు. సిసి కెమెరాల ఆధారంగా ఆటోను గుర్తించిన పోలీసులు నిందితుడిని లింగంపల్లి గోపినగర్‌కు చెందిన ఆటోడ్రైవర్‌గా గుర్తించి మియాపూర్‌లో ఉండగా పోలీసులు అరెస్టు చేశారు. ఘటన వివరాలిలా ఉన్నాయి. నల్గొండ జిల్లా కేతిపల్లి మండలం కోలా పాహాడ్‌కు చెందిన జంగం ప్రవీణ్(24) లింగంపల్లి పరిధిలోని గోపినగర్‌లో ఉంటూ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కాగా సోమవారం అర్ధరాత్రి 2 గంటల కు లింగంపల్లి చౌరస్తా వద్ద బాధిత యువతి(32) త్రిపుల్‌ఐటి జంక్షన్ వెళ్లేం దుకు ప్రవీణ్ ఆటో (ఎపి23 వి3877) ఎక్కింది.అప్పటికే మద్యం మత్తులో ఉన్న నిందితుడు ప్రవీణ్ సదరు యువతిని పథకం ప్రకారమే మజీద్‌బండ కమాన్ దాటాక ప్రధాన రహదారి ఫుట్‌పాత్ మీద ఉన్న జీహెచ్‌ఎంసీ అద్దె ఫుట్ స్టాల్ వెనుకకు ఆటోను మళ్లించాడు. అనంతరం వెనుక సీటులో కూర్చున్న బాధిత యువతిపై దాడిచేసి అత్యాచారం చేశాడు. స్థానికులు డయల్ 100కు ఫోన్ చేయడంతో పోలీసుల సహాయంతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితురాలు ఫిర్యాదు చేసింది. అనంతరం బాధితురాలిని వైద్యపరీక్షల కోసం కొండాపూర్ ఆసుపత్రికి తరలించారు. మంగళ వారం సాయంత్రం బాధితురాలికి కౌన్సెలింగ్ నిర్వహించి వైద్యపరీక్షలు నిర్వహిం చడంతో పాటు పూర్తి వివరాలు సేకరించారు.

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ తవ్వకానికి ఆధునిక మిషనరీ

### సొరంగం ద్వారా రూ.200కోట్లు ఆదా

### ప్రాజెక్టు కోసం రూ. 4,637 కోట్లు విడుదల

### ఎస్ఎల్‌బిసి హైలెవెల్ కెనాల్ లైనింగ్‌కు 440కోట్లు

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమ గట్టుకాలువ టన్నెల్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి రూ.4637కోట్ల విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేశామని 2026డిసెంబర్ నాటికి ఈ ప్రాజెక్టును పూర్తిచేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం జలసౌధలో ఆయన దేవరకొండ, మిర్యాలగూడ అసెంబ్లీ నియోజక వర్గాల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30టిఎంసిల సమార్థనయంతో ఎస్ఎల్‌బిసి టన్నెల్ రోజుకు 4వేల క్యూసెక్కుల నీటిని అందించగల సామర్థ్యం ఉందని చెప్పారు. ప్రపంచంలోనే మధ్యవర్తిత్వ పర్యవేక్షణలేకుండా నిర్మించిన టన్నెల్‌గా మారుతుందని అన్నారు. మొత్తం 44కి.మి నిడివి కలిగిన టన్నెల్‌లో 9.5కిమి ఇంకా తవ్వాల్సి ఉందని ఆయన తెలిపారు,. జెపి అసోసియేషన్ ఉయుఎస్‌భాగస్వామనయంతో టన్నెల్ గ్రావిటి ద్వారా నడుస్తుందని దీనివల్ల సంవత్సరంకు రూ.200కోట్లు ఆదా అవుతుందని తెలిపారు,. ఫ్లోరైడ్ ప్రభావిత జిల్లాకు మేలు చేస్తుందని ఆయన తెలిపారు. ఎస్ఎల్‌బిసి హై లెవల్ కెనాల్ లైనింగ్ పనులు రూ.440 కోట్ల వ్యయంతో పూర్తి అవుతుందని దీనివల్ల నాలుగు లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. దిండి ప్రాజెక్టు 3.41 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని తెలిపారు. నక్కలగండి త్వరగా పూర్తిచేస్తామనితెలిపారు. బిఆర్ఎస్‌హయాంలో చెక్‌డ్యామ్‌లు నిర్మించారని అవి నాణ్యత లేకపోవడంతో దెబ్బతిన్నాయని వాటిపైఇ కుంభకోణంపై విచారణ జరుపుతామని భాధ్యులపై చర్యలు ఉంటాయని తెలిపారు. దేవరకొండలో పలు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు పూర్తి చేసి 47708 ఎకరాలకు నీరు అందిస్తామని తెలిపారు. సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నీటిపారుదలశాఖ సలహాదారు ఆదిత్యనాథ్, దాస్, రాహుల్‌బొజ్జన తదితరలు పాల్గొన్నారు.

## స్టెరిలైట్ కంపెనీతో టి ఫైబర్ ఒప్పందం

### యువతకు శిక్షణ.. ఉపాధికి అవకాశం: టిఎస్ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** స్టెరిలైట్ కంపెనీతో టి ఫైబర్ ఒప్పందం కుదుర్చుకుందని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ ఒప్పందం వల్ల వందలాది మంది యువత శిక్షణ పొందబోతున్నారని వెల్లడించారు. శిక్షణ పొందిన వారు టెలికాం ఇండస్ట్రీలో ఉపాధి దక్కించుకోబోతున్నారని తెలిపారు. నైపుణ్యాల చొరవ విషయంలో ఈ ఒప్పందం తమ ప్రభుత్వం తీసుకున్న మరో ప్రధాన నిర్ణయం అన్నారు. బుధవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లా డారు. ఫైబర్ కనెక్టివిటీ కోసం రూ.1600కోట్ల తో పాటు చివరి మైల్ స్టోన్ వరకు ఫైబర్ కనెక్టివిటీ అందించేలా అటవీశాఖ నుంచి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియాను కోరినట్లు తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్- బెంగుళూరు మధ్య ఏఐ కారిడార్ నిర్మించబోతున్నామని, యువతకు నైపుణ్యశిక్షణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చగా, రాష్ట్ర ఖజనా వడ్డీలు కట్టడానికే సరిపోతుందన్నారు.



## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 16:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కను సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ కలిశారు. జూబ్లీహిల్స్ లోని సిఎం నివాసంలో ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ నెల 19న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్న మ్యూజిక్ కాన్సర్ట్‌కు రేవంత్, భట్టి విక్రమార్కను దేవిశ్రీ ప్రసాద్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారికి ఆహ్వానపత్రిక అందజేశారు. ఆయనతో పాటు సినీనిర్మాత బండ్ల గణేష్ కూడా ఉన్నారు.

## పత్తి కొనుగోలుకు 148 జిన్నింగ్ మిల్లుల నోటిఫై

### తెలంగాణ మార్కెటింగ్ శాఖ వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకున్నట్లు మార్కెటింగ్ శాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా తెలంగాణలో మొత్తంగా 148 జిన్నింగ్ మిల్లులను నోటిఫై చేసినట్లు చెప్పారు.

ఈ మేరకు మార్కెటింగ్ శాఖ డైరక్టర్ పేరుతో ఒక ప్రకటన విడుదల చేశారు. కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకొచ్చే రైతులు వారు తమ తమ ఆధార్ కార్డులను కూడా తేవాలని స్పష్టం చేశారు. రైతుల బ్యాంకు ఖాతానంబరుకు ఆధార్‌తో లింక్ ఉండాలన్నారు. ఫోన్‌కు వచ్చే ఓటీపీ ఆధారంగా పత్తి కొనుగోళ్లు జరుగుతాయని చెప్పారు.

వాట్సాప్ ద్వారా కొనుగోలు కేంద్రాల వివరాలు తెలుసుకునే వెసులుబాటు రైతులకు కల్పించినట్లు చెప్పారు. కాగా రాష్ట్రంలో మొత్తం 321 జిన్నింగ్ మిల్లులు టెండర్లలో పాల్గొన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం మార్కెట్లలో 30 నుండి 35 శాతం తేమ గల పత్తికి 5 వేల రూపాయల నుండి 6,950 రూపాయల వరకూ ధర పలుకుతోందిన వెల్లడించారు.

అయితే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు కేంద్రాల్లో 8 నుండి 12 శాతం వరకూ తేమ ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలిపారు.

## భారీ వర్షాలతో జలమయమైన లోతట్టు ప్రాంతాలు

### ప్రజలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి,అక్టోబరు 16 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా తూర్పు నియోజకవర్గాలైన శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో ఇటు ఈశాన్య రుతుపవనాలు, మరో వైపు బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం తుఫాను వర్షాలు ప్రజల్ని వణికిస్తున్నాయి. రెండు రోజులుగా ఎడతెరపిలేని వర్షాలతో జన జీవనం స్థంభించింది. ఎండాకాలంలో కూడా లేనివిధంగా వారం రోజులుగా ఎండలతో తల్లడిల్లిన జనానికి మూడు రోజులుగా వర్షాలు ఉపశమనాన్ని ఇచ్చారు. బుధవారం అందిన సమాచారం మేరకు రెండు రోజుల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 230 మి.మీల వర్షపాతం నమోదైంది.ఈ ప్రాంత సాధారణ సగటు వర్షపాతం 229 మి.మీలు కాగా రెండు రోజుల్లోనే నెల వర్షపాతం నమోదైంది. దాంతో చెరువులకు నీరు చేరుతుంది. అయితే అంతంత మాత్రంగా ఉన్న రోడ్డు సదుపాయాలు ఇంకా ధ్వంసమయ్యాయి. పట్టణంలోనూ, గ్రామాల్లోని దళిత,గిరిజన కాలనీల్లో వర్షపు నీరు చేరటంతో ఇబ్బందిగా మారింది.

**ఎస్‌డికె నగర్‌లో పరిస్థితి అస్తవ్యస్తం:** శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్‌డికె నగర్‌లో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఈ కాలనీలో బహుళ అంతస్థుల భవనాలు వెలుస్తున్నాయి. అయితే ఇక్కడ గతంలో పని చేసిన మున్సిపల్ అధికారులు రోడ్లు,లేఅవుట్ల ప్లాట్ల కన్నా రెండు అడుగుల ఎత్తుగా మురుగునీటి కాలువలు నిర్మించారు. దాంతో వర్షపు నీరు ఎటూ వెళ్ళలేక ఇళ్ళు పడవల్లా మారాయి. ఇక ఈ ప్రాంతాల్లో సరైన రోడ్లు లేదు. కాలనీ సగం వరకు సిమెంటు రోడ్డు 15 సంవత్సరాల క్రితం వేసారు. అవికూడా వర్షాలకు శిధిలమయ్యాయి. దాంతో ఈ ప్రాంతాల్లో రాకపోకలు అగమ్యగోచరంగా మారింది.

**జోరు వానలో ఎంఎల్‌ఏ పరిశీలనలు:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రేణిగుంట,ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు,పట్టణంలోని పలు ప్రాంతాల్లో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి వర్షాలను సైతం లెక్క చేయక పర్యటించారు.గ్రామాల్లోని గిరిజన,దళితకాలనీల్లో చోటు చేసుకున్న అనిశ్చిత పరిస్థితిని గుర్తించి వెంటనే అధికారులకు సమాచారం అందించి సమస్యను పరిష్కరిం చాలని కోరుతున్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన ఫోన్‌కు కాల్ చేయమని వెంటనే తాను అక్కడ ఉంటానని 'ప్రజలకు నేనున్నాను' అని భరోసా ఇచ్చారు. ఏర్పేడు మండలంలోని మోదుగుల పాళెం వద్ద స్వర్ణముఖి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆ గ్రామస్థులతో చర్చించారు. ఇక్కడ వరద తగ్గుతునే హైలెవల్ కాజ్‌వే నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులకు సూచించారు.

**చెంచులక్ష్మీ కాలనీ పరిస్థితి దయనీయం:** శ్రీకాళహస్తి పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి వెనుక ఉన్న చెంచులక్ష్మీ కాలనీలో వివిధ వర్గాల ప్రజలు నివాసముంటున్నారు. ఇక్కడ రెండు వర్షాలతో పరిస్థితి దయనీయంగా మారింది. ఇక్కడి కాలనీలో నివాసముంటున్న వారందరూ రోజూ రెక్కాడితే కానీ డొక్కాడదు. మూడు రోజులు ఎడతె రపిలేని వర్షాలతో బతుకు జీవనం స్థంభించింది.అంతేకాక కాలనీ చుట్టూ వర్షపు నీరు కురిసింది. ఇక్కడ శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కమిషనర్ బి.గిరికుమార్‌ను పిలిపించి జెసిబిలను ఏర్పాటు చేసి అర్ధగంట లోపు నీటిని మళ్ళించారు. కాగా వర్షపు నీరు వెళ్ళి కన్నలి కాలువ లో నిండిన పూడికను తొలగించారు.చెత్త చెదారాలను ప్రత్యేక జెసిబిలతో తొలగించారు.

**జనానికి అందుబాటులో ఉండండి:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్‌తో చర్చించి ప్రజలకు అందుబాటులో ఉండాలని కాలనీల్లో ప్రజలకు పునరావస కేంద్రాల్లో భోజన సదుపాయం కల్పించాలని ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి సూచించారు.



గౌరవ స్పీకర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన డీఎఫ్‌ఓ

వివరాలు 8లో..



అంతర్గత రహదారులను ప్రధాన రహదారులకు అనుసంధానించాలి

మెట్రోపాలిటన్ కమీషనర్ కే.ఎస్ విశ్వనాథన్ ని వి.ఎం.ఆర్.డి.ఏ ఆఫీసులో కలిసిన విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్

వివరాలు 8లో..





# కోర్టు కేసుకు హాజరయ్యేందుకు నేడు మంత్రి నారా లోకేష్ రాక

విశాఖపట్నం, అక్టోబర్, 16, ప్రభాతవార్త

కోర్టు కేసుకు హాజరయ్యేందుకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ గురువారం నగరానికి రానున్నారు. రాత్రి 10 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడినుండి రోడ్డు మార్గాన ఎన్టీఆర్ భవన్ కు చేరుకొని రాత్రి అక్కడే బస్ చేస్తారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఎన్టీఆర్ భవన్ నుండి బయలుదేరి ఆయన 10 45 గంటలకు విశాఖ డిస్ట్రిక్ట్ కోర్టు చేరుకుంటారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు అక్కడే ఉండి అనంతరం ఎన్టీఆర్ భవన్ కు చేరుకుంటారు. రాత్రి ఎన్టీఆర్ భవన్‌లోనే బస చేయనున్నారు.


ఇప్పుడు మన అనంతపురంలో...

వైభవ్ జ్యూయలర్స్ గొప్ప ప్రారంభం



8 లో..

కోస్తా ఆంధ్రా & తెలంగాణలో ప్రముఖ ప్రాధాన్యత కలిగి వినియోగదారుల ఆధరాభిమానాలతో విశాఖపట్నం, గాజువాక, గోపాలపట్నం, అనకాపల్లి, కాకినాడ, రాజమహేంద్రవరం, తుని, పార్వతీపురం, బొబ్బిలి, శ్రీకాకుళం, విజయనగరం, రాజాం, దిల్సుక్నగర్, ఎ.ఎస్.రావ్ నగర్ ఒ మంచిర్యాల, తెలంగాణలలో 15 బ్రాంచీలతో వైభవ్ జ్యూయలర్స్ (మనోజ్ వైభవ్ జెమ్స్ 'ఎన్' జ్యూయలర్స్ లిమిటెడ్) ప్రసిద్ధి పొందింది. ఉత్తమ నాణ్యత మరియు అనువైన ధరలతో విభిన్న డిజైన్లలో బంగారు ఆభరణాలు, వజ్రాభరణములు, ప్లాటినం, రత్నాలు మరియు వెండి ఆభరణములు, పూజా వస్తువులుతో అసంఖ్యాక ఆభరణాల శ్రేణి కలిగి, అసాధారణ అమ్మకాలతో కస్టమర్ల ఆమోదం పొందిన విషయం విదితమే.






## 30 వార్డు తాడివీధిలో నూతన సామాజిక, అంగన్వాడీ భవనాలు ప్రారంభం

ప్రారంభించిన గౌరవ ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

11 లో..



## కూనవరం అటవీ రేంజ్ పరిధిలో పెద్ద పులి సంచారం

- సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు
- అడవిలో కెమెరా ట్రాప్‌లతో అన్వేషణ
- పెద్ద పులి అవాసానికి తరలించే పనిలో అటవీ అధికారులు

మిగతా 8 లో..



## విశాఖపట్నానికి తలమానికంగా అల్లూరి సీతారామరాజు ఎయిర్ పోర్ట్

జిఎంఆర్ అధికారులతో భేటీ అయిన ఎంపీ శ్రీభరత్

ఎయిర్ పోర్టు కేంద్రంలో ఎంపీ విస్తృత పర్యటన



8 లో..

## చేతివృత్తులకు పూర్వ వైభవం

ప్రధాని విశ్వకర్మ యోజన శిక్షణ తరగతుల్లో భీమిలి ఎమ్మెల్యే గంటా



8 లో..



## ఇది నా గెలుపు కాదు సమిష్టి గెలుపు

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌రావు

11లో

## కోటి రూపాయలు పైగా విలువైన పల్లాడియం లోహం స్వాధీనం

- నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన పరవాడ పోలీసులు
- దొంగతనం జరిగిన నాలుగు రోజుల్లో నిందితుల్ని అరెస్ట్ చేసిన పరవాడ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ

వివరాలు 8లో..



## ఇళ్ల నిర్మాణాల పనులను మరింత వేగవంతం చేయాలి

గొల్లలపాలెం -2 లేఅవుట్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

8 లో..



## కాంట్రాక్ట్ అగ్రిమెంట్‌పై విశాఖపట్నం పోర్ట్, హిందూస్తాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ సంతకాలు

8లో



## ఊరు మధ్యలో మద్యం దుకాణం వద్దంటూ యువకులు, స్థానికులు, మహిళలు, నిరసన..

ఎక్సైజ్ శాఖ, రూరల్ పోలీసులు రావడంతో తాత్కాలికంగా సద్దుమణిగిన వివాదం...

ఏటికొప్పాక గ్రామంలో ఉదయం నుండి తీవ్ర ఉద్రిక్తత...

8 లో..

# ఇప్పుడు మన అనంతపురంలో ..
# వైభవ్ జ్యూయలర్స్ గొప్ప ప్రారంభం

**అనంతపురం, అక్టోబర్, 16, ప్రభాతవార్త**

కోస్తా ఆంధ్రా & తెలంగాణలో ప్రముఖ ప్రాధాన్యత కలిగి వినియోగదారుల ఆధరాభిమానాలతో విశాఖపట్నం, గాజువాక, గోపాలపట్నం, అనకాపల్లి, కాకినాడ, రాజమహేంద్రవరం, తుని, పార్వతీపురం, బొబ్బిలి, శ్రీకాకుళం, విజయనగరం, రాజాం, దిల్సుక్నగర్, ఎ.ఎస్.రావ్ నగర్ & మంచిర్యాల, తెలంగాణలలో 15 బ్రాంచీలతో వైభవ్ జ్యూయలర్స్ (మనోజ్ వైభవ్ జెమ్స్ 'ఎన్' జ్యూయలర్స్ లిమిటెడ్) ప్రసిద్ధి పొందింది. ఉత్తమ నాణ్యత మరియు అనువైన ధరలతో విభిన్న డిజైన్లలో బంగారు ఆభరణాలు, వజ్రాభరణములు, ప్లాటినం, రత్నాలు మరియు వెండి ఆభరణములు, పూజా వస్తువులుతో అసంఖ్యాక ఆభరణాల శ్రేణి కలిగి, అసాధారణ అమ్మకాలతో కస్టమర్ల ఆమోదం పొందిన విషయం విదితమే.

అనంతపురము, రాజు రోడ్, కమలా నగర్ రోడ్లో వైభవ్ జ్యూయలరీ 16వ షోరూం విశిష్ట అతిథిలు అమిలినేని సురేంద్ర బాబు, శాసనసభ్యులు- కళ్యాణదుర్గం, దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, శాసనసభ్యులు అనంతపురం బ్రాంచిని బుధవారం ప్రారంభించారు. అంజనా సిన్హా ఐపిఎస్ డైరెక్టర్ జనరల్,ఎస్పిఎఫ్ ఎపీ, మిట్టా వంశీకృష్ణ, స్టేట్ ప్రెసిడెంట్ బీజేపీ యువ మోర్చా - ఆంధ్రప్రదేశ్, గోంట్ల సుబ్బరాయుడు శెట్టి, ఐ.టి.సి డీలర్- అనంతపురం వైభవ్ సంస్థల సి.ఎమ్.డి భారత మల్లికా రత్నకుమారి గ్రంధి, హోల్‌టైమ్ డైరెక్టర్, సాయి కీర్తన గ్రంధి, సి.ఓ.ఓ గొంట్ల రాఖాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింధూరి వెంకటేష్, అమరేంద్ర గ్రంధి ఎం.డి. వైభవ్ జ్యూయలర్స్, ఏలూరు, గోంట్ల ఉదయ్ కుమార్, అనంతపురం, కంకటాల మల్లిక్ సి. ఎమ్. డి., కంకటాల టెక్స్‌టైల్స్ (ప్రై లిమిటెడ్, విశాఖపట్నం, పైడా కృష్ణ ప్రసాద్, పైడా విద్యాసంస్థలు, విశాఖపట్నం. ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విశిష్ట అతిథులు మాట్లాడుతూ అనంతపురం పట్టణవాసులకు ఎగ్జిబిషన్స్ ద్వారా సుపరిచితమైన విశాఖపట్నం వైభవ్ జ్యూయలర్స్ తమ విస్తృతమైన శ్రేణి మరియు అద్భుతమైన పనితనంగల ఆభరణాలను ఇప్పుడు అనంతపురము మరియు చుట్టుప్రక్కల ఉన్న వినియోగదారులకు అందించటం శుభపరిణామమని, అభినందనీయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా వైభవ్ సంస్థల సి.ఎమ్.డి శ్రీమతి భారత మల్లికా రత్న కుమారి గ్రంధి మాట్లాడుతూ వినియోగదారులకు అద్భుత శ్రేణిషాపింగ్ అనుభవంతో పాటు విస్తృత శ్రేణిలో 916 హాల్మార్క్ బంగారు ఆభరణాలు, సర్టిఫైడ్ డైమండ్స్, ఇన్స్పైర్డ్, హ్యాండ్ క్రాఫ్ట్ మరియు క్యూరేటెడ్ "విశేష" ఫైన్ జ్యూయలరీ, 925 స్వచ్ఛత కలిగి 100 శాతం తిరిగి కొనుగోలు హామీ గల స్టెర్లింగ్ సిల్వర్ వస్తువులను, సాధారణ వెండి వస్తువులు మరియు జ్యూయలరీ అందించాలనే ఉద్దేశ్యంతో నేడు తమ వైభవ్ జ్యూయలరీ 16వ షోరూమ్ను అనంతపురములో ప్రారంభించుచున్నామని తెలియజేశారు. ప్రారంభోత్సవ కానుకగా బంగారు ఆభరణములపై తరుగు (విఎ) 9 శాతం నుండి మరియు రూ.250 వరకు తగ్గింపు ప్రతి గ్రాముకు బంగారు ఆభరణములపై, సాధారణ వెండి వస్తువులను తయారీ ఛార్జీలు లేకుండా తమ అనంతపురము షోరూమ్లో అందిస్తున్నామని, వినియోగదారులు తమ సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన "మన అనంతపురము గురించి తెలుసుకుందాం కాంటెస్ట్" డ్రాలో గెలుపొందిన 10 మంది విజేతలు (ఒక్కొక్కరికి 1 గ్రాము 22 క్యారెట్ బంగారు కాయిన్)లను అందజేస్తారు.

# చేతివృత్తులకు పూర్వ వైభవం

### ప్రధాని విశ్వకర్మ యోజన శిక్షణ తరగతుల్లో భీమిలి ఎమ్మెల్యే గంటా





**ఆనందపురం, అక్టోబర్, 16, ప్రభాతవాం**

చేతివృత్తుల వారికి పూర్వ వైభవం తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం అవగాహన, శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి తదితర 18 రకాల చేతి వృత్తుల వారికి ఆర్థిక స్వావలంబన కలిగించేలా శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ప్రభుత్వం రూ.1 లక్ష నుంచి రూ.3 లక్షల వరకూ రుణ సదుపాయం కల్పిస్తోందని వివరించారు. ఎంత గొప్ప వస్తువైనా సరైన మార్కెటింగ్ లేకపోతే తయారీదారుడు నష్టపోతాడని, అలాంటి కీలకమైన బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవడం ప్రశంసనీయమన్నారు. డిజిటల్ చెల్లింపుల వల్ల వ్యాపార పరిధి మరింత విస్తృతమవుతుందని చెప్పారు. ఈ పథకం గురించి చేతివృత్తుల వారికి తెలియజేసే ప్రచార బాధ్యతను పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తీసుకుని విజయవంతం చేయాలని కోరారు. భీమిలిలోని భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలు సహా పెందుర్తి నియోజకవర్గంలోని పెందుర్తి మండలంతో కలిపి 10 వేల మందిని గుర్తించగా 2 వేల మందిని ఈ పథకానికి ఎంపిక చేశారని తెలిపారు. దేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెడుతున్న ప్రధాని మోడీ, అపారమైన పాలనా అనుభవం గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనా పథకం బ్రోచర్ ను గంటా విడుదల చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోరాడ రాజబాబు, రామానాయుడు, బి.ఆర్.బి.నాయుడు, రాజు, తాత్రాజు అప్పారావు, భీమిలి ఎంపీడీఓ హనుమంతరావు, ఆనందపురం ఈఓఆర్డీ సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రహదారులను ప్రధాన రహదారులకు అనుసంధానించాలి

### మెట్రోపాలిటన్ కమీషనర్ కే.ఎస్ విశ్వనాథన్ ని విఎంఆర్డిఏ ఆఫీసులో కలిసిన విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్

**విశాఖపట్నం, అక్టోబర్, 16, ప్రభాతవార్త**



విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధికి అవకాశం ఉన్న చోట బృహత్తర ప్రణాళికా రహదారులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి సాధ్యమైనంత త్వరగా చేపట్టాలని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ మెట్రోపాలిటన్ కమీషనర్ కే.ఎస్ విశ్వనాథన్ కు తెలిపారు..బుధవారం ఆయన విఎంఆర్డిఏ కార్యాలయంలో మెట్రోపాలిటన్ కమీషనర్ కే.ఎస్ విశ్వనాథన్ ను కలుసుకున్నారు..అనంతరం విశాఖ నగరం , పరిసర ప్రాంతాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై క్షుణ్ణంగా చర్చించారు. ప్రస్తుతం జరుగుతున్న మౌలిక వసతుల కల్పన పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ మరియు కార్యదర్శి కె రమేష్, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, చీఫ్ అర్బన్ ప్లానర్, కార్యనిర్వహక ఇంజినీర్ బలరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ అగ్రిమెంట్‌పై విశాఖపట్నం పోర్ట్, హిందూస్తాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ సంతకాలు

**విశాఖపట్నం, అక్టోబర్, 16, ప్రభాతవార్త**

విశాఖపట్నం పోర్ట్ మరియు హిందూస్తాన్ షిప్ యార్డ్ లిమిటెడ్‌లు కాంట్రాక్టు ఒప్పందంపై బుధవారం సంతకాలు చేశాయి. పోర్ట్ డిప్యూటీ కన్జర్వేటర్ కెప్టెన్ టి శ్రీనివాస్ హిందుస్థాన్ షిప్ యార్డ్ డైరెక్టర్ కమాండర్ గిరిదీప్ సింగ్ లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా 60 టన్నుల సామర్థ్యం కలిగిన బొలార్డ్ పుల్ టగ్‌ను HSL నిర్మించి పోర్ట్ కు అందించనుంది. ఇందుకోసం ఒప్పంద తేదీ నుంచి 18 నెలల సమయం పడుతుంది. ఈ టగ్ అత్యాధునిక సాంకేతికతతో కూడిన, భద్రతా ప్రమాణాలను అనుసరించి రూపొందించనున్నారు. పోర్ట్ హార్బర్‌లో నౌకల నిరంతరంగా కదలికలను సులభతరం చేయడంలో కీలక పాత్ర పోషించనుంది. రాబోయే రోజుల్లో కార్గో ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడుతుంది. ఈ వివరాలను పోర్ట్ కార్యదర్శి శ్రీ టి వేణు గోపాల్ మీడియా కు వెల్లడించారు.

# విశాఖపట్నానికి తలమానికంగా అల్లూరి సీతారామరాజు ఎయిర్ పోర్ట్ : ఎంపీ శ్రీభరత్

### జీఎంఆర్ అధికారులతో భేటీ అయిన ఎంపీ శ్రీభరత్
### ఎయిర్ పోర్టు కేంద్రంలో విస్తృత పర్యటన చేసిన ఎంపీ.

**విశాఖపట్నం, అక్టోబర్, 16, ప్రభాతవార్త**

విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ భోగాపురంలోని నిర్మాణంలో ఉన్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రగతిపై జీఎంఆర్ సంస్థ అధికారులతో విస్తృతంగా బుధవారం చర్చలు జరిపారు. ఈ సందర్భంగా, ప్రాజెక్ట్ యొక్క ప్రస్తుత పనులు, డిజైన్, భవిష్యత్ ప్రణాళికలు వంటి అంశాలపై కీలక సూచనలు చేశారు.

**50 ఏళ్ల దృష్టిలో ఉంచుకుని నిర్మాణం**

భోగాపురం విమానాశ్రయం రాబోయే 50 సంవత్సరాల వరకు ఎటువంటి అవాంతరాలు లేకుండా సాఫీగా నడిచేలా, ప్రత్యేకంగా తీరప్రాంత వాతావరణ పరిస్థితులకు తగ్గట్టుగా మెటీరియల్ ఎంపిక, మెయింటెనెన్స్ ప్రణాళికలు పకడ్బందీగా ఉండాలని ఎంపీ శ్రీభరత్ గారు సూచించారు.

**రాకపోకలకు సులభతరం**

విశాఖపట్నం నగరం నుంచి భోగాపురం విమానాశ్రయానికి రాకపోకలు సులభతరం చేయడానికి అవసరమైన మార్గాల అభివృద్ధిపై కూడా ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. విమానాశ్రయానికి వచ్చే ప్రయాణీకులకు ట్రాఫిక్‌ను తగ్గించడం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం లక్ష్యంగా ఎలివేటెడ్ మెట్రో, హైవే కారిడార్, బీచ్ కారిడార్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

**విరివిగా రహదారి విస్తరణలు**

భోగాపురం విమానాశ్రయం చుట్టుపక్కల ప్రాంతాలకు మరింత చేరువగా ఉండేందుకు మారికవలస-తిమ్మాపురం, భీమిలి-తగరపువలస, బోయపాలెం-మంగమారిపేట, కొత్తవలస-ఎన్‌హెచ్16, రాజాపులోవ-దివీస్ వంటి రహదారి విస్తరణలకు ప్రాధాన్యత ఇస్తామని, వీటిని త్వరగా పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విమానాశ్రయ పనులు 45% పూర్తయ్యాయని, 27% టార్గెట్‌ను అధిగమించి పనులు వేగంగా కొనసాగుతున్నాయని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. వచ్చే డిసెంబర్ నాటికి %ాుజ% టవర్ పూర్తి స్థాయిలో ప్రారంభమవుతుందని కూడా పేర్కొన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఖచ్చితంగా ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా మారబోతుందని, ఈ ప్రాజెక్టు విశాఖపట్నం ప్రాంతానికి ఎంతో మేలు చేయబోతోందని ఎంపీ శ్రీభరత్ అన్నారు.. ఈ సమావేశం లో ఎంపీ శ్రీభరత్ తో పాటు ఆంధ్ర ప్రదేశ్ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, విశాఖపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాల పనులను మరింత వేగవంతం చేయాలి

### గొల్లలపాలెం -2 లేఅవుట్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్







**విశాఖపట్నం, అక్టోబర్, 16, ప్రభాతవార్త**

ఇళ్ల నిర్మాణాల పనుల్లో మరింత జోరు పెంచాలని, నిర్ణీత కాలంలోగా పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ గృహ నిర్మాణ శాఖ అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా సబ్బవరం మండలం గొల్లలపాలెం -2 లేఅవుట్లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను బుధవారం ఆయన పరిశీలించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా లేఅవుట్ కు వెళ్లిన ఆయన అక్కడ నిర్మాణ పరిస్థితులను గమనించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్టేజ్ అప్డేషన్ పనులను రోజువారీ లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని, ప్రతి రోజూ నివేదికను పంపించాలని సూచించారు. రోజువారీ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని పనులను పర్యవేక్షించాలని అధికారులకు చెప్పారు. తగినంత మంది సిబ్బందిని, కార్మికులను అందుబాటులో ఉంచుకోవాలని, పనుల్లో జాప్యం జరగకుండా చూసుకోవాలని గుత్తేదారులకు చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత కాలంలో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేందుకు అధికారులు కృషి చేయాలని, దానికి గుత్తేదారులు పూర్తిగా సహకరించాలని పేర్కొన్నారు. లేఅవుట్లో తాజా పరిస్థితులను, నిర్మాణాల వివరాలను గృహ నిర్మాణ శాఖ పీడీ ఆళ్ల శ్రీనివాసరావు, స్థానిక అధికారులు కలెక్టర్ కు వివరించారు.

# కోటి రూపాయలు పైగా విలువైన పల్లాడియం లోహం స్వాధీనం

### నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన పరవాడ పోలీసులు
### దొంగతనం జరిగిన నాలుగు రోజుల్లో నిందితుల్ని అరెస్ట్ చేసిన పరవాడ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ

**అనకాపల్లి, అక్టోబర్, 16, ప్రభాతవార్త**



సుమారు కోటి రూపాయల విలువైన పలాడియం మెటల్ ను చోరీ చేసిన నిందితులను పరవాడ పోలీసులు నాలుగు రోజులలో పట్టుకుని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు. నిందితులు ఏ 1, చింతకాయల రాజు (ముత్యాలమ్మ పాలెం), ఏ 2 ముద్దనూరు వినీత్ వర్మ (విజయనగరం జిల్లా), ఏ 3 చింతకాయల మురళీ (ముత్యాలమ్మ పాలెం), ఏ 4 కనుమూరి రామచంద్ర రాజు (అక్కిరెడ్డిపాలెం) లను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఫార్మాసిటీ లో రవీంద్ర హీరేయస్ కంపెనీ, కార్బన్ ఉత్ప్రేరకాలపై సపోర్టు చేసే మెటల్ తయారీలో ఉందని, ఈ ఉత్ప్రేరకాలు అనేక ఫార్మా కంపెనీలు ఉపయోగించే పల్లాడియం అనే ఖరీదైన లోహంతో తయారు అవుతాయని అన్నారు. యూనిట్ ప్రధాన వ్యాపారం తాజా ఉత్ప్రేరకాన్ని తయారు చేయడం, వాడిన ఉత్ప్రేరకం (క్యాటలిస్ట్ ) యొక్క రీ-సైక్లింగ్. ఆ ప్రక్రియలో పల్లాడియం మెటల్‌ను డ్రైయర్‌లలో ఉంచి ఆరబెడతారని అన్నారు. ఈనెల 9 న ప్రొడక్షన్ బ్లాక్‌లో ఉన్న డ్రైయర్‌లో రాత్రిపూట ఆరబెట్టడం కోసం 4.2 కిలోల పల్లాడియం ను సాయంత్రం 4 గంటల సమయంలో ఉంచారని, దానికి తాళం కూడా వేశారని అన్నారు. ఆ రోజు కూడా ఎప్పటిలాగే ఉదయం 8 గంటలకు ప్లాంట్ పనిచేస్తూ సాయంత్రం 4 గంటల మూసి వేయబడిందని, మరుసటి రోజు ఉదయం 08:20 గంటల సమయంలో తాళం కప్ప లేకపోవడం, డ్రైయర్ తెరవబడి అందులో నుంచి పల్లాడియం మెటల్ ను దొంగతనం చేసినట్లుగా కంపెనీ యాజమాన్యం గుర్తించారని అన్నారు. అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన్ రావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ పర్యవేక్షణలో 15 వ తేదీ సాయంత్రం 7 గంటలకు తానం శ్మశాన వాటిక వద్ద పై నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారు నుంచి ఈ కేసులో చోరీ అయిన మొత్తం పల్లాడియం మెటల్ ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నలుగురు నిందితులు ఈనెల 05 సాయంత్రం లంకెలపాలెం ఓ హోటల్‌లో కలుసుకుని పల్లాడియం చోరీకి ప్రణాళిక వేసిరని, వారి ప్లాన్‌లో భాగంగా ఏ 2 %ు% ఏ 4 అదే రోజున %జజ% కెమెరాలను ఆపివేసి, డ్రైయర్ లాక్ యొక్క మారు తాళం చెవిని కూడా తయారు చేసి సిద్ధం చేసుకున్నారని, తరువాత వారు ప్లాన్‌లో భాగంగా ఏ 1 %ు% ఏ 3 ఇద్దరు కలిసి తేదీ 9వ తేదీ రాత్రి ప్లాంట్ యొక్క గోడను దూకి లోపలకి ప్రవేశించి మారు తాళం చెవి తో డ్రైయర్ కు ఉన్న తాళం తీసి లోపల ఉన్న పల్లాడియం మెటల్ చోరీ కి పాల్పడ్డారని చెప్పార. ఏ 1 తన ఇంటి వద్ద పల్లాడియంను భద్రపరిచారని, దొంగిలించబడిన పల్లాడియంను విక్రయించడానికి రిసీవర్ల కోసం వెతుకుతున్నారని, అదే సమయంలో వారు పోలీసులకు పట్టుబడ్డారని తెలిపారు. ఈ కేసుని నాలుగు రోజులలో ఛేదించి మొత్తం చోరీ అయిన కోటి రూపాయిల కు పైగా విలువ కలిగిన పల్లాడియం మెటల్ ను స్వాధీనం చేసుకున్నందుకు పరవాడ ఇన్‌స్పెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, సిసిఎస్ ఎస్ఐ పి.రమేష్, పరవాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎఎస్ఐ బి.వై.నాయుడు, కానిస్టేబుల్ జివివిఎస్.నాయుడు, కె.హేమంత్ లను ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

### మద్యం దుకాణం ఊరు మధ్యలో వద్దంటూ
# యువకులు స్థానికులు, మహిళలు,నిరసన..

### ఎక్సైజ్ శాఖ, రూరల్ పోలీసులు రావడంతో తాత్కాలికంగా సద్దుమణిగిన వివాదం...
### ఏటికొప్పాక గ్రామంలో ఉదయం నుండి తీవ్రఉద్రిక్తత...



**ఎలమంచిలి, అక్టోబర్, 16, ప్రభాతవార్త**



నేటి నుండి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీ విధానం ద్వారా మద్యం దుకాణాలు దక్కించుకున్న వారు బుధవారం నుండి ప్రారంభించారు ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పట్టణములో నాలుగు మద్యం దుకాణాలు మండల పరిధిలో మూడు దుకాణాలకు ప్రభుత్వం ప్రకటించింది పట్టణములో నాలుగు మద్యం దుకాణాలను ప్రారంభించారు మండలంలోని ఏటికొప్పాక గ్రామంలో ఊరు మధ్యలో మద్యం దుకాణం వద్దు అంటూ స్థానికులు , మహిళలు యువకులు,నిరసన వ్యక్తం చేశారు ఊరు మధ్యలో మద్యం దుకాణానికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ఇటు అధికారులను మద్యం దుకాణాన్ని ఊరు మధ్యలో మీరు ఎలా పెడతారు అంటూ నిలదీశారు దీంతో ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఘర్షణ వాతావరణం నెలకొంది ఎక్సైజ్ ప్రొహిబిషన్ సిఐ రూరల్ ఎస్సై ఇరువురు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ఇరువురిని శాంతింప చేసి ప్రభుత్వం ప్రకటించిన పాలసీ ప్రకారమే మద్యం షాపు ఏర్పాటు చేస్తారని అంతేగాని ఎవరికి నచ్చినట్టు వారు మద్యం దుకాణం ఏర్పాటు చేయాలని ప్రజలకు మహిళలకు యువకులకు తెలిపారు దీంతో అందరూ శాంతించి పరిస్థితి అదుపులోకి వచ్చింది.

# కూనవరం అటవీ రేంజ్ పరిధిలో పెద్ద పులి సంచారం

### -సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు
### -అడవిలో కెమెరా ట్రాప్ లతో అన్వేషణ
### -పెద్ద పులి అవాసానికి తరలించే పనిలో అటవీ అధికారులు



**కూనవరం అక్టోబర్, 16, ప్రభాతవార్త**

కూనవరం అటవీ రేంజ్ పరిధిలో పెద్ద పులి సంచరిస్తుండటంతో సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ శాఖ ఆదేశాలు జరిచేసింది.రేంజ్ పరిధిలోని దూగుట్ట, తాటిలంక, పాలగూడెం, అటవీ ప్రాంతాలలో ఈ పెద్ద పులి సంచరిస్తున్నట్లు తెలియడంతో అటవీ శాఖ సిబ్బంది అప్రమత్తం కావడం జరిగింది.అటవీ ప్రాంతం నుండి దారితప్పి సంచరిస్తున్నట్లు దాని అవాసా నికి తరలించే ప్రయత్నాలు ముమ్మరంగా కొసాగిస్తున్నట్లు స్థానిక రేంజ్ అధికారి కరుణాకర్ బుధవారం తెలిపారు.ముందుగా తాటిలంక గ్రామస్తులు ఈ వేలి ముద్రలను గుర్తించి ఫారెస్ట్ శాఖకు తెలపడం జరిగింది.విషయం తెలుసుకున్న వెంటనే పెద్ద పులి వేలి ముద్రలు గా ధ్రువీకరించి సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.కూళ్లపాడు, కాచవరం, నర్సింగపేట తదితర గ్రామాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ శాఖ దండోరా వేయించడం కూడా జరిగింది.ఇప్పటివరకు పెద్ద పులి వల్ల పశువులకు గాని, మనుసులకు గాని ఎటువంటి హాని జరగలేదని, అడవిలో పెద్ద పులి జాడ కనుగొనేందుకు కెమెరా ట్రాప్ లను అమర్చడం జరిగిందని ఫారెస్ట్ శాఖ అధికారులు తెలిపారు.డిఎఫ్ఓ బబితా, సబ్ డి ఎఫ్ ఓ రాఘవరావుల ఆదేశాలతో 30 మంది సిబ్బంది పులిని అన్వేసించే పనిలో ఉన్నట్లు రేంజ్ అధికారి తెలిపారు.ఫారెస్ట్ సిబ్బందితో పాటు స్థానిక ఎస్ఐ లత శ్రీ బుధవారం పెద్ద పులిని అన్వేసించే పని లో ఉన్నట్లు రేంజ్ అధికారి తెలిపారు.పెద్ద పులికి ఎటువంటి హాని తలపెట్టవద్దని, అటవీ ప్రాంతంలోని దాని అవాసానికి తరలించే పనిలో ఫారెస్ట్ శాఖ కృషి చేస్తుందని, పరిసర గ్రామాల ప్రజలను ఫారెస్ట్ అధికారులు కోరడం జరిగింది.ఏది ఏమైనా పెద్ద పులి సంచరిస్తుందని తెలియడంతో సమీప గ్రామాల ప్రజలు భయంతో భీతుల్లు తున్నారు.

# గౌరవ స్పీకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన డీఎఫ్ఓ



**నర్సీపట్నం అక్టోబర్, 16 ప్రభాతవార్త**

నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీ.ఎఫ్.ఓ శ్యామ్యూల్ గారు బుధవారం గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారిని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, స్పీకర్ గారు 1999-2000లో తాను అటవీ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో నర్సీపట్నం బీట్లోని అరిలోవా రిజర్వ్ ఫారెస్ట్లో ఏర్పాటు చేసిన ఔషధ మొక్కల తోట (దన్వంత్రివనం)ను అభివృద్ధి చేయాల్సిందిగా సూచనలు చేశారు. అలాగే, స్థానికంగా ఎక్కువ డిమాండ్ ఉన్న సరుగుడు మొక్కల నర్సరీ ఏర్పాటుచేయాలని సూచించారు.

## ఉపాధ్యాయులను నియమించాలి : సర్పంచ్ శాంతి



డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్16 ప్రభాతవార్త

మండలంలోని లైగండ పంచాయతీ పనస పుట్టు గ్రామంలో ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని ఆ పంచాయతీ సర్పంచ్ శాంతి బుధవారం తెలిపారు. గత రెండు నెలల నుంచి ఉన్న ఉపాధ్యాయుని స్టడీ సెలవుపై వెళ్లిపోవడంతో ఆ స్థానంలో వేరే ఉపాధ్యాయుని నియమించవలసి ఉన్నప్ప టికీ ఉపాధ్యాయులను నియమించకుండా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆమె అన్నారు. గతంలో విద్యాశాఖ అధికారి, ఏటి డబ్ల్యూ పలుమార్లు విన్నవించిన ఇప్పటికి నియమించకుండా నిర్లక్ష్యం చేయడంతో చదువులకు దూరమై బడి బయట ఉంటున్నారని ఆమె అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధ్యాయులను నియమించాలని ఆమె అన్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని ఆమె అన్నారు.

## విషాదంలో ఉద్దండపురం, నెల్లిపూడి గ్రామాలు -కన్నీరు మున్నీరై విలపించిన కుటుంబాలు..





నక్కపల్లి,అక్టోబర్16 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కసింకోట జాతీయ రహదారిపై మంగళవారం అర్ధ రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని నెల్లిపూడి గ్రామానికి చెందిన బర్నికుల రాజేష్, ఉద్దండ పురం గ్రామానికి చెందిన కురందాసు ప్రతాప్ యువకులు ఇరువురి మృతి చెందడంతో ఆ గ్రామాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. గ్రామంలో పని దొరక్క పట్టణంలో పనిచేసుకుందామని వెళ్లిన ఆ ఇరువురి యువకులు పని ముగించుకొని సొంత గ్రామాలకు బైక్పై వస్తుండగా వెనుక నుంచి వాహనం ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.! ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఆ కుటుంబాల్లో ఒక్కసారిగా విషాదఛాయలు అలముకున్నాయి. ప్రతాప్, రాజేష్ ఇరువురు విశాఖపట్నంలో ఒకరు డ్రైవర్గా, మరొకరు మీరే చోట పని చేసుకుంటున్నారు. మీరు ఎక్కడ ఎక్కడ ఇరువురికి వివాహం కాలేదు. అండగా ఉంటారు అనుకున్న బిడ్డలు ఒక్కసారిగా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడంతో ఆ తల్లి దండ్రులు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరై విలపిస్తున్నారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆ గ్రామ సర్పంచులు కొడుకులు సురేష్ వర్మ, పొడగట్ల వెంకటేశ్వరరావులు కుటుంబసభ్యులను ఓదార్చారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా చట్టాన్ని అమలు చేయాలి

### మద్యం దుకాణాలు స్థానిక ఆదివాసీలకు మాత్రమే కేటాయించాలి



పాడేరు,అక్టోబర్16, ప్రభాతవార్త

పీసా చట్టాన్ని ధిక్కరించి ప్రభుత్వం నిర్వహించిన మద్యం దుకాణాలను రద్దు చేయాలని సి.పి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాడేరు జిల్లా కేంద్రంలో సి.పి.ఎం కార్యాలయంలో సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ మద్యం దుకాణాలు కేటా యింపు విధానం ఆదివాసీ చట్టాలను ప్రభుత్వం ఉల్లంఘించింది. లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి మద్యం దుకాణాలు కేటాయించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కనీసం గ్రామ సభతో సంప్రదింపులు కూడ లేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5వ షెడ్యూల్డ్ ప్రాంతల్లో సుమారు 46 మండలాలు పూర్తిగా ఏజన్సీ ప్రాంతాల్లో ఉందని, మరికొన్ని మండలంలో పాక్షిక ఏజెన్సీ గ్రామాలు ఉన్నాయి. ఇటీవల కాలంలో ప్రభుత్వం ప్రకటించిన మద్యం దుకాణాలు కేటాయింపు విధానం ఆదివాసీ హక్కులు, చట్టాలను ఉల్లంఘించడం దారుణం. పీసా గ్రామ సభ ఆమోదం లేకుండ మద్యం దుకాణాలు కేటాయించడం రాజ్యాంగ విరుద్ధం. 2011లోనే పీసా నిబంధనలు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం ఉల్లంఘించింది. మద్యం దుకాణాలు ఏర్పాటు, లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభకు మాత్రమే సంపూర్ణ అధికారం ఉందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 40 మద్యం దుకాణాలకు సుమారు 2300 దరఖాస్తు, పార్వతీ పురం మన్యం జిల్లా పరిధిలో 30 ప్రభుత్వ మద్యం దుకాణాలకు 2400 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కూడ గిరిజనేతరులు, సిండికేట్లు బినామీతో పాటు మైదాన ప్రాంత గిరిజనులతో దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం, సరిహద్దు జిల్లాల్లో ఉన్న వారుకూడా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో మద్యం దుకాణాలు కోరుతూ ప్రభుత్వానికి దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వ కావాలని పీసా చట్టాలను ఉల్లంఘించడం, పీసా ఎన్నికల్లో నిర్వహించకుండా వాయిదాలు వేస్తూ మద్యం దుకాణాలు కేటాయింపు ప్రక్రియ ప్రారంభించడం అన్యాయం. గత ప్రభుత్వం కన్న బిన్నంగా నూతన ప్రభుత్వ పాలన అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆచరణలో మాత్రం గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా లేదని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆదివాసీ హక్కులు ఉల్లంఘనపై ప్రతి పక్ష పార్టీలు, ముఖ్యంగా వైసీపి ఎమ్మెల్యేలు, ఎంపిలను ప్రజలు గెలిపిస్తే కనీసం స్పందించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.చిన్నయ్య పడాల్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందరరావు, పార్టీ నాయకులు కిల్లో సత్యనారాయణ తదితరాలు పాల్గొన్నారు.

## దేశీ విత్తన బ్యాంక్ ఏర్పాటు



పాడేరు, అక్టోబర్16, ప్రభాతవార్త

పాడేరు మండలం బొర్రమామిడి గ్రామంలో అమృత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దేశీ విత్తన బ్యాంకు బుధవారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో 10 గ్రామాల నుండి రైతులు వారి వద్ద నున్న దేశీ విత్తనాలను తీసుకొని వచ్చారు. మొత్తం 26 రకాల విత్తనాలను సేకరించారు. లాగిసపల్లి ఎంపీటీసీ రామకృష్ణ మాట్లాడుతూ రైతులు దేశీ విత్తనాలను ఉపయోగించాలనీ, అదే విధంగా మన సంప్రదాయ పంటలను కాపాడుకోవాలన్నారు. లయ సంస్థ నుండి ఈశ్వర్ మాట్లాడుతూ రైతులు ఇంటి వద్ద పండించిన ఆహారంను తీసుకోవాలి, బయట నుండి తీసుకోకూడదు, అలానే విత్తన బ్యాంకు యొక్క ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఎస్.కొత్తూరు నుండి 22 రకాల విత్తనాలు తీసుకొచ్చి మొదటి బహుమతి గెలుచుకున్నారు. 60 మంది రైతులు, ఎంపీటీసీ రామకృష్ణ, ఆదివాసీ మిత్ర నుండి శాలిని, లయ సంస్థ నుండి ఈశ్వర్, అమృత వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## యాజమాన్యం స్పందించకపోతే సమ్మెకు కాఫీ కార్మికులు సిద్ధంగా ఉండాలి



పాడేరు,అక్టోబర్16,ప్రభాతవార్త

యాజమాన్యం స్పందించకపోతే ఏ క్షణంలోనైనా సమ్మెకు కాఫీ కార్మికులు సిద్ధంగా ఉండాలని, కాఫీ కార్మిక సంఘం, గౌరవ అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్, కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.సుందర్రావు ఏపీఎఫ్డిసి యాజమాన్యానికి హెచ్చరించారు. బుధవారం పాడేరు డివిజనల్ మేనేజర్ కృష్ణబాబుకి డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును కార్యాలయంలో అందజేశారు. చిన్నయ్య పడాల్, సుందర్రావు మాట్లాడుతూ సంస్థలో ఉన్న కాఫీ తోటల పరిరక్షణకే కాఫీ కార్మిక సంఘం కట్టుబట్టి ఉందని గత పది సంవత్సరాలు తోటలు గాలిలోకి వదిలేసారని విమర్శించారు. కార్మికులకు సరైన పనులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు, 2002 సంవత్సరంలో రోజువారి కూలీలు నెలకు 1500 మంది పని చేసే వారిని, ప్రస్తుతం 500 మంది కూడా నెలకి రోజు కూలి దొరకడం లేదని దీనిని బట్టి కాఫీ తోటల పరిస్థితి ఏంటో అర్థమవుతుందని అన్నారు. గత 15సం.ల నుంచి ప్లాంటేషన్ కండక్టర్, రెగ్యులర్ ఉద్యోగులు రిటైర్మెంట్ అయితే ఆ స్థానంలో కొత్త ఉద్యోగులను ఇవ్వలేదని, తదనం తరం తోటల పర్యవేక్షణ క్షణించిందని వివరించారు. అందుకే క్షేత్రస్థాయి సిబ్బంది, 300 మంది నియ మిస్త్రే తప్ప, తోటల సంరక్షణ సాధ్యం కాదనిఅన్నారు. ప్రస్తుతం, 10వేల ఎకరాలు, 18 మంది, క్షేత్ర స్థాయి సిబ్బంది మాత్రమే పర్యవేక్షణలో తోటలు రక్షణ జరుగుతుందని ఇది సాధ్యం కాదని దీనితోపాటు అతి తక్కువ జీతాలు ఇస్తున్నారని ఇది చాలదని అన్నారు. కరువు భత్యం, పాయింట్లకు అనుగుణంగా కార్మికుల కూలిరేట్లు పెంచవలసి ఉందని, పర్మినెంట్ కార్మికుల క్వాటర్సు రిపేర్లు చేయాలని, మంచినీరు సౌకర్యం కల్పించాలని, పండగ అడ్వాన్సులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇవ్వలేదని, పని ప్రదేశంలో ప్రమా దాలు జరిగితే సమస్త యాజమాన్యమే మెడికల్ ఖర్చులు భరించాలని అగ్రిమెంట్లో ఉన్నప్పటికీ యాజ మాన్యం పక్కన పెట్టిందని అన్నారు. సమస్యలు పరిష్కరించాలని యెడల లేనిపక్షంలో అక్టోబర్ మొదటి వారం నుంచి ఏ క్షణాల్లో నుంచైనా కార్మికులు, ప్లాంటేషన్ వర్కర్స్ సమ్మెలోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నా రని యాజమాన్యానికి హెచ్చరించారు. కార్మికులు సుందర్ కుమార్, రామారావు, సిద్ధు, కాఫీ కార్మికులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ధరలు అనుగుణంగా కాఫీ రైతులకు గిట్టుబాటు ధర ప్రకటించాలి

### పర్చమెంట్ ధర కిలో రూ.500



పాడేరు,అక్టోబర్16,ప్రభాతవార్త

అరబిక్ చెర్రీ కాఫీ కిలో రూ.300. రోబస్ట చెర్రీ కిలో రూ.200 గిట్టు బాటు ధర ప్రకటించాలని ఆదివాసి గిరిజన కాఫీ రైతుల జాతీయ కమిటీ డిమాండ్ చేసింది. ఇటీవల కాఫీ ఎపెక్స్ కమిటీ 2024-25 ప్రకటించిన గిట్టుబాటు ధరలు పార్చమెంట్ కాఫీ కిలో 285- అరబిక్ చెర్రీ 150బి రోబోస్ట చెర్రీ రూ.80 ఆదివాసి గిరిజన కాఫీ రైతులు సంఘం జాతీయ నాయకులు పాలికి లక్కు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తక్షణమే ఎపెక్స్ కమిటీ కిలో పాస్మెంట్ ధర రూ.500 అరబిక్ చెర్రీ రూ.300 రోబస్టాచెర్రీ రూ.200 గిట్టు బాటు ధరలు ప్రకటించాలని ఆదివాసి గిరిజన కాఫీ రైతు సంఘం జాతీయ కమిటీ డిమాండ్ చేసారు. అరకు ఆర్గానిక్ కాఫీ ప్రపంచ వ్యాప్తంగా మంచి ధర ఉందని ప్రసారం చేస్తు పెద్దపెద్ద బహుళ జాతి సంస్థలకు లాభాలు చేకూర్చి కాఫీ రైతులకు తక్కువ ధర ఇచ్చే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానం తీవ్ర అన్యయం చేస్తుంది. 2008 నుండి కాఫీ బకాయిలు సుమారు 60 కోట్లు రూపాయలు రైతులకు విడుదల చేయాలేదు. 520 కోట్లుతో కాఫీ ప్రాజెక్ట్ తీసుకొచ్చి రైతులకు చిల్లి గవ్వ కూడా చెల్లించలేదు. రైతులకు బకాయిలు విడుదల చెయ్యాలని అనేక మార్లు ఆందోళన చేసిన ప్రభుత్వం విడుదల చెయ్యలేదని తక్షణమే రైతుల బకాయిలు విడుదల చెయ్యాలని, ఇటివల కాలంలో ఐటీడీఏకు ఐదు కోట్లు కాఫీ బోర్డు చెల్లించింది. చెల్లించి రెండు నెలలు అవుతున్న ఇప్పటికీ కాఫీ రైతులకు చెల్లించ లేదు. అది తక్షణమే చెల్లించాలని, ఆదివాసి గిరిజన కాఫీ రైతు సంఘంగా జాతీయ నాయకులు పాలికి లక్కు డిమాండ్ చేసారు. ఆదివాసీ గిరిజన కాఫీ రైతు సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లానాయకులు డి.బోజన్న, మత్స్యరాజు వణుగుపల్లి కాఫీ రైతులు పాల్గొన్నారు.

## కొయ్యూరు నూతన ఎంపీడీవోగా బి.రమేష్ నాయుడు



కొయ్యూరు అక్టోబర్ 16 ప్రభాతవార్త

కొయ్యూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.రమేష్ నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు నూతన ఎంపీడీవో రమేష్ నాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన మేరీ రోజ్ ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలానికి బదిలీ కాగా, నూతన ఎంపీడీవో రమేష్ నాయుడు సబ్బవరం నుండి బదిలీపై మండలానికి వచ్చినట్టు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## కూటమి ప్రభుత్వ నిర్ణయంతోనే పల్లెలకు మహర్దశ

### టిడిపి అరకు నియోజకవర్గం ఇంచార్జి దొన్నుదొర

అరకులోయ, అక్టోబర్ 16, ప్రభాతవార్త



పల్లె పండగ, పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాల ద్వారా గ్రామాలకు మహర్దశ చేకూరుతుందని తెలుగు దేశం పార్టీ అరకువేలి నియోజకవర్గ ఇన్చార్జి సియ్యారి దొన్నుదొర అన్నారు. పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా అరకులోయ మండలం బస్కీకి పంచాయతీ దుంగ్యపుట్ గ్రామాలలో దొన్ను దొర బుధవారం అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. దీనిలో భాగంగా రూ.1.5 కోట్లతో చేపట్టనున్న పనులకు సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చెందుతేనే రాష్ట్రం బాగుంటుందని, తద్వారా దేశం బలోపేతం అవుతుందన్నారు. గ్రామాభివృద్ధినే గాంధీజీ కోరుకున్నారని, ఆయన కన్న కలల దిశగానే ఎన్డీఏ కూటమి పాలన సాగిస్తుందన్నారు. పల్లె పండగ కార్యక్రమం తో గ్రామాలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ఈ ఐదేళ్ల కాలంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామపంచాయతీలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు కేటాయించడం శుభ పరిణామమన్నారు. ఒకేసారి 13,326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి, ఆ పనులకు ఇప్పుడు శంకుస్థాపన చేసి సంక్రాంతిలోగా పనులు పూర్తి అవ్వాలని లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వమూ ఈ తరహాలో గ్రామాల అభివృద్ధి కోసం సంకల్పం చేయలేదన్నారు. అందుకే ప్రతి చోట కూటమి ప్రభుత్వ నిర్ణయానికి ప్రశంసలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, వైస్ ఎంపిపి రామన్న, మాజీ సర్పంచ్ బలరాం, ఎస్టీ సెల్ అరకు అసెంబ్లీ కార్యదర్శి లైచోన్, వార్డు సభ్యులు సన్యాసి, సీనియర్ నాయకులు మాణిక్యం, కృష్ణమూర్తి, ఆనంద్, పరశురామ్, గోపాల్, నూకరాజు, కామేష్, ధర్మ రాజు, పరశురామ్, దాసు బాబు, కళ్యాణ్, సచివాలయం సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ గోవర్ధన్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ జ్యోతి, మహిళ పోలీసు ప్రియాంక, రాజు కుమార్, అరుణ్ కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం : గృహ నిర్మాణ శాఖ జిల్లా పిడి బాబు నాయక్

డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్ 16ప్రభాతవార్త



పీఎం జన్మన్ గృహ నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి బాబు నాయక్ చెప్పారు. బుధవారం అంత్రిగుడ పివిటిజి గ్రామంలో సందర్శించిన ఆయన పీఎం జన్మన్ గృహ నిర్మాణ పథకంపై పిపిటిజి గిరిజనులకు అవగాహన కల్పించి, నూతన గృహ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 730 మంజూరు కాగా మొదటి విడతలో432 నిర్మాణాలు చేపట్టగా, రెండో విడతలో70, మూడో విడతలో 9 చొప్పున నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. నిరుపేద గిరిజనులకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిందని,ఒక గృహానికి రూ.రెండు లక్షల 39వేలు చొప్పున ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. నిర్మాణాలు చేపట్టిన వారం రోజుల్లోనే బిల్లులు చెల్లించడం జరుగుతుందని మంజూరైన ప్రతి ఒక్క లబ్ధిదారులు గృహ నిర్మాణాలు ప్రారంభించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల హౌసింగ్ ఏఈ జి నాగేశ్వరరావు, గిజనులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనే ధ్యేయం

డుంబ్రిగుడ రూరల్, అక్టోబర్16, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వ లక్ష్యంతో గిరిజన గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనే ధ్యేయంగా శ్రీకారం చుట్టిందని తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బారావు అన్నారు. మండలంలోని గుంట సీమ, గుంట గన్నెల, రంగిలిసింగి పంచాయతీ కేంద్రాల్లో ఎంపీడీఓ ప్రేమ్ సాగర్ సమక్షంలో భూమిపూజ కార్యక్రమాను నిర్వహించారు. ఆయా పంచాయతీల సర్పంచులు నాగేశ్వరరావు, లక్ష్మీ, మోతిలాస్, ఎపీవో సూరిబాబు, యూనిట్ ఇన్చార్జిలు చినగెన్ను, జక్కయ్య, సింహాద్రి, బొంజుబాబు, దామోదర్, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి సమిష్టి కృషి

### మండలసమితి సమావేశంలో సిపిఐ నేతల తీర్మానం



కొయ్యూరు అక్టోబర్ 16 ప్రభాతవార్త

పార్టీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు, నేతలు మరింత సమిష్టి కృషి చేయాల్సి ఉందని మండల సిపిఐ నేతలు తీర్మానించారు. మండలం లోని రావణాపల్లి గ్రామంలో బుధ వారం కా.ఉల్లి సూరిబాబు అధ్యక్షతన మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, శాఖ కార్యదర్శిలకు దిశానిర్దేశం, ప్రజాసంఘాలైన గిరిజన సమాఖ్య, మహిళా సమాఖ్య, వ్యవసాయ కార్మిక సంఘం బలోపేతం, జీవో నెం.3 అంశాలపైనా అలాగే క్రీ.శే. కామ్రేడ్, జి.దేముడు వర్ధంతి ఈ నెల 26న నిర్వహించడం పైనా చర్చించారు. కార్యకర్తలు అభిమానులు ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనాలని సిపిఐ మండల కార్యదర్శి ఇరవాడ దేవుడు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు దర్శి సతీష్, వ్యవసాయ కార్మిక సంఘకార్య దర్శి వియ్యపు నానాజీ, రావణాపల్లి ఎంపీటీసీ ఇరువాడ సత్యవాణి. మండల గిరిజన సమాఖ్య అధ్యక్షుడు పొటుకూరి దారమల్లేష్, మాజీ ఎంపీటీసీ సీదరి నాగరాజు, మాజీ సర్పంచులు. కుడుముల రాజు, గుమ్మా రాంబాబు, ఇరువాడరాజు, మాదలసత్యనారాయణ, మహిళా సమాఖ్య కార్యదర్శి సుర్ల వరలక్ష్మి, సుర్ల రత్నం, సుర్ల పెంటమ్మా, సప్పి పూర్ణ, నాయుడు. తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం ఎంప్లాయిస్ గ్రీవెన్స్: జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు,అక్టోబర్16, ప్రభాతవార్త

ఈనెల 18వ తేదీ శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఎంప్లాయిస్ కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇకనుండి ప్రతి మూడవ శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగుల కోసం గ్రీవెన్స్ నిర్వహిస్తామని, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది అధికారులు ఈ గ్రీవెన్స్లో పాల్గొని వారి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఆరోజు ఉదయం యధావిధిగా మీకోసం కార్యక్రమం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహిస్తామని కలెక్టర్ వివరించారు.

## 18ఏళ్ళు నిండిన యువతకు ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ చెల్లించాలి

### సిపిఎం జిల్లా నేత పూనెం సత్యనారాయణ



వి.ఆర్.పురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసిత 18.ఏళ్ళు నిండిన యువతి, యువకులకు ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ చెల్లించాలని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబులు డిమాండ్ చేశారు. బుధవారం శ్రీరామగిరిలో కమ్మచ్చిచ్చు సత్యనారాయణ (సత్తిబాబు) అధ్యక్షతన సిపిఎం శాఖ మహాసభ జరిగింది. సభ ప్రారంభానికి ముందు సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి నాయకులు పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించారు. స్థూపం వద్ద సిపిఎం జెండాను మాజీ సర్పంచ్ పులి ధర్మరాజు ఎగరవేశారు. అనంతరం జరిగిన సభలో పూనెం. సత్యనారాయణ మాట్లాడారు. పాలక ప్రభుత్వాలు పోలవరం నిర్వాసితుల పట్ల సవతి తల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ముంపు పేరు చెప్పి గ్రామాల్లో అభివృద్ధి పనులు ఆపటం మరింత దుర్మార్గమన్నారు. పునరావాస కాలనీలకు తరలించే వరకు, గ్రామాల్లో అభివృద్ధి పనులు కొనసాగించాలని, రోడ్లు, డ్రైన్లు కనీస సౌకర్యాలను కొనసాగించాలన్నారు. మహాసభలో పార్టీ గతంలో చేపట్టిన కార్యక్రమాలు సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించారు. సిపిఎం నూతన శాఖ కార్యదర్శిగా ఆత్మకూరి కాంతారావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం మండల నాయకులు పంకు సత్తిబాబు, పులి సంతోష్ కుమార్, కారం సుం దరయ్య, వడ్లాది రమేష్, తోడం.రాజు, సి.హెచ్.సుబ్బారావు, సోడి మల్లయ్య, గోంది దారయ్య, గుండి పూడి లక్ష్మణరావు, పులి చంద్రావు, నాళ్ళారపు చంద్రావు, దారోగి బాబు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, నెర్రిబోయిన రాజు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి కృషి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,అక్టోబర్16, ప్రభాతవార్త



ప్రజా ప్రతినిధుల సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. అందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నిధులు కేటాయిస్తోందని పేర్కొన్నారు. బుధవారం పాడేరు మండలం గొండెలి, ఇరడాపల్లి పంచాయతీ లాడాపుట్టు గ్రామాల్లో పర్యటించి పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ తీర్మానాల ద్వారా గుర్తించిన అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం నిజంగా పల్లెలలో పండుగ వాతావరణం కనిపిస్తోందని, ఈ కార్యక్రమానికి పల్లె పండుగ పేరు పెట్టడం మనందరికీ సంతోషకరమని తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు కలెక్టర్ శ్రీకారం చుట్టారు. ఇరడాపల్లి పంచాయతీకి కావలసిన పనుల వివరాలు తెలుసుకొని వాటి మంజూరుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. గొండెలి గ్రామంలో ఇ-క్రాప్ నమోదును పరిశీలించిన కలెక్టర్ ప్రతి రైతు ఇ-క్రాప్ నందు పంటను నమోదు చేయించుకోవాలని సూచించారు. తద్వారా రైతు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతే ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంప్రదాయ పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మన జిల్లాలో అధిక శాతం పంటలు ఎరువులు లేకుండా పండిస్తున్నందున మంచి డిమాండ్ ఉందని, అదేవిధంగా అంతర్జాతీయంగా ఖ్యాతిగాంచిన అరకు కాఫీ, మిర్యాల పంటలను పండిస్తున్నారని తెలిపారు. రైతులు పంటను అధిక లాభాలకు అమ్ముకునే విధంగా మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా వ్యవసాయాదికారి ఎస్బిఎస్ నంద్, పాడేరు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, జనసేన పార్టీ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య, పలువురు మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 31కల్లా పక్కాఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలి..!

### లేకుంటే మరొకరికి కేటాయింపు- హౌసింగ్ ఏఈ గోవింద్



కొయ్యూరు అక్టోబర్ 16 ప్రభాతవార్త

పీఎం జన్ మాన్ పథకంలో భాగంగా పక్కా ఇల్లు మంజూరు కాబడిన పివిటిజి లబ్ధిదారులు ఈనెల 31 కల్లా తప్పనిసరిగా పనులను ప్రారంభించాలని (గ్రౌండింగ్ చేయాలని) లేదంటే, పనులను ప్రారంభించని లబ్ధిదారులకు వచ్చిన మంజూరును రద్దుచేసి, అర్హులైన వేరొకరికి కేటాయించడం జరుగుతుందని మండల హౌసింగ్ ఏఈ గోవింద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం మండలంలోని పలువురు పీఎం జన్మాన్ హౌసింగ్ లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన ఇలా వివరించారు. మండలంలో 2023-24సం.కి గాను 376, అలాగే 2024-25సం.కి గాను 386 మంది పీఎం జన్మాన్ లబ్ధిదారులను సర్వే ద్వారా గుర్తించడం జరిగిందని, వీరిలో 575 మంది లబ్ధిదారులకు పక్కాఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. అయితే వీరంతా నిబంధనల మేర ఈనెల 31 కల్లా ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాల్సి ఉందని, అలా కాని పక్షంలో ఆ ఇళ్లను మరొక అర్హులైన లబ్ధిదారులకు కేటాయించడం జరుగుతుందని వివరించారు. దీనిని గుర్తించి లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరిత గతిన ప్రారంభించాలని ఏఈ గోవిందు కోరారు.

## నల్లగొండలో కూటమినేతల పల్లె పండుగ

కొయ్యూరు అక్టోబర్ 16 ప్రభాతవార్త



మండలంలోని నల్లగొండ పంచాయితీ, నల్లగొండ కొత్తవీధి గ్రామంలో బుధవారం కూటమి నేతలు, సచివాలయ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది నేతృత్వంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని ఆడంబరంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్, పాడేరు ఇన్చార్జి ఈశ్వరి ఆదేశాల మేరకు బుధవారం నల్లగొండ కొత్త వీధి గ్రామంలో నిర్వహించిన పల్లె పండగ సందర్భంగా సిసి రోడ్లకు, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ట్రంచెస్ (ఇంకుడు గుంతలు)లకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ యూనిట్ ఇన్చార్జి లోతా సింహాచలం, గ్రామ సర్పంచ్ జంప రాజకుమారి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సోమేశ్ కుమార్, పంచాయితీ కార్యదర్శి జి అప్పారావు, విఆర్పిలు, ఎస్ దేవుడ్ రాజ్, ఎం గంగరాజు, టిడిపి సీనియర్ నాయకులు పల్లి అప్పారావు, పొట్టిక సింహాచలం, జంపా లోవరాజు, జంపా లక్ష్మణ్, 3వ వార్డ్ నెంబర్ జంపా నూకరాజు,మాజీవార్డ్ మెంబర్ జంపా నాగరత్నం, ఎన్ఆర్ఈజీ ఎస్ మేట్లు,జనసేన కార్యకర్త ఆర్. ఈశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

**తురబాలలో పల్లె పండుగ కార్యక్రమం..**

మండలంలోని డౌనూరు పంచాయతీ, తురబాల గ్రామంలో పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు పనులకు శంకుస్థాపనలు చేశారు. సర్పంచ్ పొట్టిక భవాని, ఎంపీటీసీబిడిజన అప్పారావు, సచివాలయ సిబ్బంది, ఉమ్మడి కూటమి నాయకులు బోనంగి సత్యవతి పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్ష ఫీజులను విద్యార్థులు చెల్లించాలి

పాడేరు,అక్టోబర్16, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2015-2019 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు సప్లమెంటరీ ఫీజు బిఏ బీకాం బీఎస్సీ సెకండ్ సెమిస్టర్ ఎగ్జామినేషన్ ఫీజు, 2015-2019 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన ఫోర్త్ సెమిస్టర్ ఎగ్జామినేషన్ ఫీజును అలాగే థర్డ్ సెమిస్టర్ 2020-22 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన సప్లమెంటరీ వారు పరీక్ష ఫీజును ఈ నెల 25 తేదీలోగా పరీక్ష ఫీజును కళాశాల ఆఫీసులో చెల్లించాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.వనము చిట్టిఅబ్బాయి బుధవారం తెలియజేశారు. అలాగే కళాశాలలో రెగ్యులర్గా చదివిన థర్డ్ సేమ్, ఫిఫ్త్ సెమ్ బిఏ బీకాం బీఎస్సీ అన్ని గ్రూపుల విద్యార్థులు ఈ నెల 22వ తేదీలోగా పరీక్ష ఫీజులను చెల్లించాలని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు.

## రాజవొమ్మంగి తహశీల్దారుగా సూర్యారావు



రాజవొమ్మంగి, అక్టోబరు 16, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల తహసీల్దారుగా కె.సూర్యారావు బుధవారం విధుల్లోకి చేరారు. కోనసీమ జిల్లా నుండి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకూ పనిచేసిన తహశీల్దార్ కరక సత్యనారాయణ దేవీపట్నం బదిలీపై వెళ్లారు. కార్యాలయంలో సిబ్బంది ఉండే అన్ని విభాగాలను ఆయన పరిశీలించారు. సీనియర్ అసిస్టెంట్, మండల సర్వేయర్లు ఇద్దరూ బదిలీపై వెళ్లారని జూనియర్ అసిస్టెంట్ సచిన్ కుమార్ తహశీల్దార్కు తెలిపారు. అనంతరం విఆర్వోలు, కార్యాలయ సిబ్బంది తహశీల్దారుని కలిసి పరిచయం చేసుకోవడం జరిగింది. రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె.సచిన్కుమార్, విఆర్వోలు భారతి, సూర్యాకాంతం, నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, భూలక్ష్మి, నానాజీ, రామదాసు, సర్వేయర్లు అప్పన్నబాబు, అప్పన్నరెడ్డి, సుభాషిణి, విజయలక్ష్మి, ఎలక్షన్ ఆపరేటర్ త్రినాథ్, సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నిర్దిష్ట అభ్యాసన వైకల్యాలపై ర్యాలీ

రాజవొమ్మంగి, అక్టోబరు 16, ప్రభాతవార్త




విద్యార్థుల్లో నిర్దిష్ట అభ్యాసన వైకల్యాలను గుర్తించి వారిలో పురోగతి పెంపొందించడానికి కృషి చేయాలని ఎం.ఇ.ఓ కె.వి.వి.సత్యనారాయణ దొర, టి.సూరయ్యరెడ్డి అన్నారు. ఐఇఆర్టీలు హరిత, శరత్ కుమార్ల ఆధ్వర్యంలో రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ జరిగింది. హెచ్.ఎం గోపాలకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులను అందరితో సమానంగా చూస్తూ వారిలో ప్రతిభను ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వం వీరి విద్యాభ్యాసానికి అందరితో సమానంగా తోడ్పాటును అందిస్తుందని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులు ఎవ్వరైతే ఉన్నారో వారిలో అభ్యాసనకు సంబంధించిన లోపాలు ఉంటాయని ఆ వైఖల్యాలను ప్రత్యేక శిక్షణ ద్వారా సరిదిద్దవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎం.ఇ.ఓ.లు కె.వి.వి.సత్యనారాయణ దొర, టి.సూరయ్యరెడ్డి, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వి.గోపాలకృష్ణ, మఠం ఉదయ్, పి.డి పాల్ బాబు, ఐఇఆర్టీలు హరిత, శరత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు రోజులు పాటు ఉపాధ్యాయులకు శిక్షణ



రాజవొమ్మంగి, అక్టోబరు 16, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో గురు, శుక్రవారాలు రెండు రోజులు పాటు ఉపాధ్యా యులకు శిక్షణ ఉంటుందని మండల విద్యాధికారి కె.వి.వి. సత్యనారాయణ దొర తెలిపారు. పాఠశాలలో విద్యలో వెనుకబడిన విద్యార్థులకు సులభతరంగా విద్యాబోధన చేయడంపై శిక్షణలో డి.ఆర్.పి.లు మఠం శేఖర్ బాబు, బీరబోయిన మురళీకృష్ణ వివరిస్తారని అన్నారు. మండలంలో గల అన్ని పాఠశాలల ఉపాధ్యాయులను రెండు రోజులు పాటు విభజించి శిక్షణ సాగుతుందని సత్యనారాయణదొర అన్నారు. కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ ఐదు విభాగాల్లో ఉద్యోగాలకు 145 దరకాస్తులు వచ్చాయని ఎం.ఇ.ఓ కె.వి.వి. సత్యనారాయణ దొర తెలిపారు. జిల్లా విద్యాధికారి కార్యాలయానికి ఈదరకాస్తులను అందించడం జరుగుతుందని అన్నారు. ఎం.ఇ.ఓలు కె.వి.వి.సత్యనారాయణ దొర, టి.సూరయ్య రెడ్డి.సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, సతీష్, మంగరాజు, ఆదినారాయణ రెడ్డి, సిబ్బంది ఉషాబాల, సుజాత, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

# అభిరామ్ గురుభవాని ఆధ్వర్యంలో భారీ అన్నదానం



ఆరిలోవ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

శ్రీ ఎర్నిదుర్గ మహంకాళి శవర్నరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని స్థానిక 12వ వార్డు పెదగదిలి ఈశ్వరిదేవీనగర్‌లో అభిరామ్ గురుభవాని ఆధ్వర్యంలో సుమారు 3వేల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ప్రసాదం స్వీకరించేందుకు వివిధ ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. భ క్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈశ్వరిదేవీనగర్ సంఘం సభ్యులు పలు ఏర్పాట్లు చేశారు. సాయంత్రం అమ్మవారి నిమర్జనా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఊరేగింపు, నేల వేషాలు, తీన్మార్, డీజే, మహిళలచే కర్రసాము వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

# నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఎక్స్టెన్షన్ సెంటర్ ప్రారంభం

జగదాంబ,అక్టోబర్ 16, ప్రభాతవార్త



విశాఖ నగరంలోని ఎఎంటిజెడ్ క్యాంపస్‌లో నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఎక్స్‌టెన్షన్ సెంటర్‌ను కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వశాఖ, ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి ప్రారం భించారు. కంపెనీ తరుపున కంపెనీ డైరెక్టర్ గంటా శ్రీకాంత్, సీనియర్ కన్సల్టెంట్ సిఎ వెయట్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి సమక్షంలో ఎఎంటిజెడ్‌లో దివంగత రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం 93 వజయంతి వేడుకలు నిర్వహించారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి విశాఖపట్నంలోని ఆంధ్రామెడికల్ టెక్ జోన్ క్యాంపస్‌లోని ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఎక్స్టెన్షన్ సెంటర్, సెంటర్‌లోని అభ్యర్థులతో నిమగ్నమయ్యిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువతకు నైపుణ్యశిక్షణ, ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు మరిన్ని మార్గాలను సృష్టించడం పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ చొరవ నొక్కి చెబుతుందన్నారు. ఈ కొత్త విస్తరణ కేంద్రం ఆ లోటును పరిష్కరించడానికి ప్రయత్నిస్తుందన్నారు.

# దంత సంరక్షణపై కోల్గేట్ అవగాహన ర్యాలీ

ఆరిలోవ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ఓరల్ కేర్‌లో మార్కెట్ లీడర్‌గా ఉన్న కోల్గేట్-పామోలివ్, కోల్గేట్ స్ట్రా ంగ్ టీత్ బ్రాండ్ క్రింద ది డైలీ గ్రిన్డ్ అనే సరికొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. భారతదేశం అంతటా తరచుగా చిరుతిళ్ళు తినడంలో విపరీతమైన పెరుగుదలపై ఈ ప్రచారం గురి పెట్టింది. ఈ విధంగా చూస్తే 44 శాతం మంది భారతీయులు రోజులో అన్ని సమయాలలో ఏదో ఒకటి తింటున్నారని లేదా తాగుతున్నారని తాజా అధ్యయనం వెల్లడించింది. ప్రతి రోజు తరచుగా చిరుతిళ్ళు తినడం వల్ల మన దంతాల నుండి కాల్షియం పోవడం తీవ్రతరమవుతుంది అనే వాస్తవాన్ని ఈ ప్రచారం దృశ్యరూపంలో హైలైట్ చేస్తుంది. ఈ కోల్గేట్ ప్రచారం రెండు వెర్షన్లలో విభిన్న ప్రేక్షకుల నేపథ్యానికి తగినట్టుగా రూపొందించబడింది.

# ఆద్యంతం ఆకట్టుకున్న త్రివేణి స్వర సంగమం

జగదాంబ,అక్టోబర్ 16, ప్రభాతవార్త



నగరానికి చెందిన ముగ్గురు గాయనీమణులు న్విహించిన 'త్రివేణి స్వర సంగమం' తెలుగు,హిందీ, పాటలతో అలరించింది. సమస్త వ్యవస్థాపకులు 'నారీ-భేరీ' సమర్పణలో సివి రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, శౌలజమిరాజ్ ముగ్గురు గాయనీమణులు సంయుక్తంగా ఆలపించిన తెలుగు హిందీ గీతాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రం ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విశాఖ పోర్టు విశ్రాంత అధికారి హరినాథ్‌బాబు, డాక్టర్ ఉషా చీరాల, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విశాఖ సాంస్కృతిక రంగానికి పేరుతెస్తున్న ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు అభినందనీయమన్నారు. కార్యక్రమానికి గిరిధర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.ఎంవిఆర్ నాగేశ్వరరావు స్వాగతవచనాలతో ప్రారంభమైన ఈ కార్యక్రమం అలనాటి మేటి సినీ గీతాలపనతో ఆకట్టుకున్నారు.ఈ ముగ్గురు గాయనీమణులకు బంగారయ్య, పుండరీకుమార్, సురేష్‌కన్నా, అమ్మరాజురామ్, ఎంవిఆర్ నాగేశ్వరరావు, భూపతిరావు తదితరులు సహగాయనిమణులతో మధురంగా ఆలపించారు.

# స్కోడా కైలాక్ క్యాంపెయిన్

ఆరిలోవ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

స్కోడా ఆటో ఈ ఏడాది ఫిబ్రవరిలో కాంపాక్ట్ ఎసువి ప్రకటనతో భారతదేశంలో తన బ్రాండ్కు మరింత ప్రాచుర్యాన్ని పెంచుకోవాలనే ఆకాంక్షనుయ స్పష్టం చేసిందని, తన నూతన వాహనానికి కైలాక్ అని నామకరణ చేసి దేశవ్యాప్తంగా క్యాంపెయిన్ను ప్రారంభించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ నూతన వాహనాన్ని నవంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శించనున్నారని, కైలాక్, స్కోడా ఆటో ఇండియా పలు రకాలు ఎసయువిలను ఆఫర్ చేస్తుండగా, ఇందులో కోడియాక్, స్కోడా ఆటో ఇండియా 2.0 నుంచి మొదటి లాంచ్ కూడా ఉండగా, ప్రాజెక్ట్, మిడ్-సైజ్ ఎసువి, కుషాక్ కూడా ఇందులో ఉన్నాయన్నారు.

# శ్రీకృష్ణలీలలు నృత్యరూపక కళాకారులకు ప్రశంసలు

జగదాంబ,అక్టోబర్ 16, ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానములు కొండపై ఇటీవల నిర్వహించిన సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో హనుమంతవాహనం ముందు విశాఖ నగరానికి చెందిన నృత్యభారతి డాన్స్ అకాడమి వ్యవస్థాపక నృత్య దర్శకురాలు వి.మౌనిక పట్నాయక్ సారథ్యంలో 30 మంది విద్యార్థుల శ్రీకృష్ణలీలలు నృత్యరూపకం ప్రదర్శించి దేవస్థానం అధికారుల ప్రశంసలను పొందారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ దేవదేవుని సన్నిధిలో శ్రీకృష్ణలీలలు నృత్యరూపకం ప్రదర్శించడం శ్రీ వేంకటేశ్వరస్వామి ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఇటువంటి చక్కని అవకాశం ఇచ్చిన తిరుమల తిరుపతిదేవస్థానం అధికారులకు, అన్నమయ్య సేవాట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలిపారు.శ్రీకృష్ణ లీలలు నృత్యరూపకం ప్రదర్శించిన కళాకారులందరిపై శ్రీవేంకటేశ్వరస్వామివారి దయ,కరుణా కటాక్షాలు ఉండాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ అభిలషించారు.

# హ్యూబాక్ గ్రూప్ కొనుగోలు కోసం డెఫినిటివ్ ఒప్పందం

ఆరిలోవ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

జర్మనీకి చెందిన హ్యూబాక్ గ్రూప్ యొక్క అసెట్, షేర్ల కొనుగోలుకు సంబంధించి డెఫినిటివ్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు సుదర్శన్ కెమికల్ ఇండస్ట్రీస్ వెల్లడించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఎస్‌సీఐఎల్ కార్యకలాపాలు, హ్యూబాక్ సాంకేతిక సామర్థ్యాల కలయికతో ఈ వ్యూహాత్మక కొనుగోలు ఒప్పందం ఒక అంతర్జాతీయ పిగ్మెంట్ కంపెనీ ఏర్పాటుకు దోహదపడుతుంది. ఎస్‌సీఐఎల్ ప్రోడక్ట్ పోర్ట్‌ఫోలియోను మెరుగుపరుస్తూ, విస్తృతంగా కస్టమర్లను సమకూరుస్తుంది. నాణ్యమైన ఎగ్జిక్యూషన్ నైపుణ్యాలు, సాంకేతిక సామర్థ్యాలతో అత్యుత్తమ పనితీరు కనపర్చే మేనేజ్‌మెంట్‌తో సంయుక్త కంపెనీకి రాజేశ్‌రాఠీ సారధ్యం వహిస్తారు.

# వాకర్స్ ఇంటర్నేషనల్ ఉద్యమంలో కీలకపాత్ర పోషిస్తున్న కమల్‌పెట్‌కు ఘనసత్కారం

మధురవాడ,అక్టోబర్ 16, ప్రభాతవార్త




వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా 101 గవర్నర్ కె.రంగారావు అధ్యక్షతన క్యాబినెట్ కౌన్సిల్ సమావేశం ఎంవిపి కాలనీలో గల ఐఐఎం కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ ఉద్యమంలో స్ఫూర్తివం తమైన కీలకపాత్ర పోషిస్తున్న సంఘసేవకులు వాకర్ సెంటర్ నేషనల్ పిఆర్ఒ కమల్‌పెట్ సేవలను కొనియాడుతూ ప్రతినిధులంతా ఘనంగా సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వాకర్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. విశాఖ జిల్లా పిఎం పాలెం వనతి వాకర్ అధ్యక్షురాలు జ్యోతి కమలసిల్వర్ డోనర్‌గాను, బి.పద్మజ ,పి.చిన్నారి, ఎ.సుజాత మహాత్మాగాంధీ ఫత్రీలోషిప్ ఎంజిఎఫ్‌లను ఇచ్చి గవర్నర్ కె.రంగారావు, కమల్‌బైద్ సత్కరించారు. ఆర్ సత్యనందం నండూరి రామకృష్ణ, ఉప్పలపాటి సుభాష్ ద్వారకానాథ్, నరసింహారావు,అప్పారావు, వెంకట్రావు, నాగార్జున శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ చేసిన తపాల రన్నర్‌కు సన్మానం.. చెక్కు అందజేత



రాజవొమ్మంగి, అక్టోబరు 16, ప్రభాతవార్త

మండలంలో గల వాతంగి..జడ్డంగి పోస్టాఫీసులు మధ్య రన్నర్‌గా 45సం. పాటు సేవలను అందించిన రన్నర్ ఈమని సత్యనారాయణ బుధవారం ఉద్యోగ విరమణ సందర్భంగా రాజవొమ్మంగి సబ్ పోస్టాఫీసులో సన్మాన కార్యక్రమం సబ్ పోస్ట్ మాస్టర్ ఎం.అజయ్ అధ్యక్షతన జరిగింది. పోస్టల్ అసిస్టెంట్ ప్రభాకర్, సీతారామరాజు, అన్ని పోస్టాఫీసుల బిపిఎంలు సత్యనారాయణను సన్మానించారు. కాకినాడ పోస్టల్ కోపరేటివ్ సొసైటీ ఏ.వి.ఎస్ స్వామీజీ రూ.70 వేలు చెక్‌ను సత్యనారాయణకు అందించారు. ఈకార్యక్రమంలో అజయ్, కాకర్లపూడి సీతారామరాజు, అప్పారావు, శివ, రామస్వామి, తాతయ్య, ఆనంద్, గవాస్కర్, మణికంఠ, దివాకర్, రాజేశ్వరి, అఖిల, దివ్య, సన్యాసిరావు, ఎలీషా, మహేష్, అందరూ పాల్గొన్నారు.

# తుమ్మల సాగునీటి లిఫ్ట్ ఇరిగేషన్‌కు మరమ్మత్తులు చేపట్టాలి

చింతూరు అక్టోబర్ 16 ప్రభాతవార్త



మండలంలోని తుమ్మల గ్రామంలో వ్యవసాయ సాగునీటి లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తుల గురవటంతో, రైతులకు సాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మరమ్మత్తులు చేపట్టి అందుబాటులోకి తేవాలని గ్రామ సమస్యలు పరిష్కరించాలని చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్కు సిపిఎం మండల నాయకులు, తుమ్మల గ్రామస్తులు వినతి పత్రం అందించడం జరిగినది. బుధవారం ఐటిడిఏ గ్రీవెన్స్‌కు తుమ్మల గ్రామంలోని రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తుమ్మల గ్రామస్తులు సిపిఎం బృందం దర్బార్లో ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్‌కు వినతిపత్రం అందించడం జరిగినది, సమస్యలపై స్పందిస్తూ పిఓ గ్రామాన్ని సందర్శించి వ్యవసాయ లిఫ్ట్ ఇరిగేషన్, గ్రామ సమస్యలను పరిశీలనకు గ్రామానికి వస్తానని సంబంధిత అధికారులతో లిఫ్ట్ ఇరిగేషన్, త్రీఫేస్ కరెంటు, ట్రాన్స్ఫారం ఏర్పాటు, గ్రామంలోని స్థానిక రోడ్లు, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. తుమ్మల గ్రామస్తులను ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి, సీసం సురేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సాగునీటి కొరకు మండలంలోని ఉన్న జీవనదు లపై ఉమ్మడి ఖమ్మం జిల్లాగా ఆనాటి సిపిఎం ప్రజాప్రతినిధులు కృషితో సాగునీటి లిఫ్ట్ ఇరిగేషన్లు ఏర్పాటు చేశారని విభజన అనంతరం గత 10సం.గా పాలకులు రైతు సమస్యలు కానీ, గ్రామ సామూహిక సమస్యలు కానీ, పరిష్కారానికి కృషి చేయలేదని నేటికీ గ్రామాల్లో అనేక సమస్యలు పేర్కొని పోయి ఉన్నాయని జీవనదులపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్లు, వాటికి కరెంటు సప్లై సమస్యలు వృధాగా ఉండటం వలన అనావృష్టి కాలాలలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని మండలంలోని శబరి, సీలేరు, చంద్ర వంక, సోకిలేరు, జీవనదులు, వాగులు అనేకం ఉన్న వాటిపై లిఫ్ట్ ఇరిగేషన్లు నిరుపయోగంగా ఉన్నాయని అన్నింటినీ మరమ్మత్తులు చేసి రైతాంగానికి అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా నాయకులు పల్లపు వెంకట్, పోడియం లక్ష్మణ్, మొట్టం రాజయ్య, కృష్ణంరాజు, సోడి రాజు, ముట్టు నాగేశ్వరరావు, భీష్మ రావు, కుంజ వీరయ్య, కూర వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా పల్లె పండుగ ప్రారంభం

## -పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..



నక్కపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

పల్లె బాగుంటే ప్రజలు బాగుంటారు గ్రామం బాగుంటుంది అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాలు మండలంలోని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు పర్యవేక్షణలో బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మండలంలో దేవవరం, గొడిచెర్ల, చీడిక, ముకుంద రాజుపేట, దోసలపాడు, రేబాక పంచాయతీల్లో ఆ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు సమక్షంలో పెద్ద ఎత్తున మండలం నుంచి తరలివచ్చిన కూటమి నాయకులు నాయకత్వంలో పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ నక్కపల్లి మండలానికి రాష్ట్రంలో ఒక్కరోజే ఉపముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు నిర్వహించిన గ్రామ సభల్లో వచ్చిన ప్రతిపాదనల మేరకు రెండు కోట్ల 21లక్షలు నక్కపల్లి మండలానికి మంజూరు అయిందని అందుకు సంబంధించి అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు సిద్ధమయ్యామని రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు ఒక్కసారే ప్రారంభమయ్యాయని అన్నారు. మండలస్థాయి అధికారులు ఏఈ నాగభూషణం, ఏపీవో భాగ్యవతి, సర్పంచులు, ఎంపీటీసీలు, గొర్ల రాఘవ కుమారి, అల్లు పార్వతి, మాజీ జడ్పిటిసిలు కురుందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, టిడిపి నాయకులు వెలగా శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణ్‌రావు, వైబోయిన రమణ సూర్యగణేష్, పెదపూడి శంకర్రావు, వైబోయిన రమణ, దార్లకృష్ణ, పక్కుర్తి నాగేశ్వరరావు, పక్కూర్తి రాజు, రెబాక సూరిబాబు, రమేష్, చిడిక రాజేంద్ర, దొరబాబు, కొరిమి సూర్య గణేష్, ఎన్డీఏ కూటమి నాయకులు కోసూరి శ్రీనివాసరావు, పోల్నాటి వీరబాబు, కోసూరు నానిబాబు పాల్గొన్నారు.

# కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించండి

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్

అరకులోయ, అక్టోబర్ 16, ప్రభాతవార్త



గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి అవసరమైన గైడెన్స్‌పై అవగాహన కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో కెరీర్ గైడెన్స్‌పై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు భవిష్యత్తులో ఏమవుతారు అనే దానిపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఇంజనీర్ కావాలంటే పది తర్వాత ఇంటర్మీడియట్‌లో ఏ గ్రూప్ తీసుకోవాలి, డాక్టర్ కావాలంటే ఏ గ్రూప్ తీసుకోవాలి అని అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటర్మీడియట్లో ఏ సబ్జెక్టు చదివితే ఏ విధంగా ఉన్నత చదువులకు వెళతాము వివరంగా చెప్పాలని అన్నారు. ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థల్లో ఎంబీఏ చదివితే ఉన్నతమైన ఉద్యోగాలు సాధించవచ్చని చెప్పారు. బీఎస్సీ అగ్రికల్చర్, బీఎస్సీ హార్టికల్చర్, ఇంజనీరింగ్, ఎంబిబిఎస్, కోర్సులు చదవడానికి తీసుకోవలసిన సబ్జెక్టులపై తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో శాఖ ఇన్చార్జి డిడి ఎల్.ఎల్.రజిని, 11 మండలాల ఏటిడబ్ల్యూఓలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టేల్ చిత్ర యూనిట్ సందడి.. 25న పొట్టేల్ చిత్రం విడుదల

## తెలంగాణ నేపథ్యంలో సాగే పొట్టేల్ చిత్రం

విశాఖపట్నం,అక్టోబర్ 16, ప్రభాతవార్త

ఈనెల 25న విడుదల కానుందని ప్రేక్షకులు విజయవంతం చేయాలని చిత్ర హీరోయిన్ అనన్య నాగళ్ళ కోరారు. పొట్టేల్ చిత్రం ప్రమోషన్ లో భాగంగా బస్సుయాత్ర నిర్వహించింది. విశాఖకు బుధవారం చేరుకున్న యూనిట్ సభ్యులు సాయంత్రం బీచ్ రోడ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా చిత్ర హీరోయిన్ అనన్య నాగళ్ళ మాట్లాడుతూ పొట్టేలు చిత్రం ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు తాను చేసిన చిత్రాల కంటే భిన్నంగా ఈ చిత్రం ఉంటుందన్నారు. ఈ చిత్రానికి పొట్టేల్ అనే పేరు పెట్టడం వెనక ఎంతో ఆసక్తికరమైన కథనం ఉంటుందన్నారు. హీరో యువన్ కృష్ణ మాట్లాడుతూ ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్‌కు, పాటలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది అన్నారు. ఈ చిత్రంలో సీనియర్ నటుడు అజయ్ పాత్ర ప్రేక్షకులను కట్టిపడేస్తుంది అన్నారు. నటుడు నోయల్ మాట్లాడుతూ ఈ చిత్రంలో తన క్యారెక్టర్ ప్రేక్షకులకు అమితంగా నచ్చుతుందని తెలిపారు. దర్శకుడు సాహిత్ మొతుకూరి అద్భుతంగా తీశారు అన్నారు. చిత్ర సహనిర్మాత నిశాంక్ రెడ్డి మాట్లాడుతూ అనేకమంది సీనియర్ నటులు నటిస్తున్నారు. తెలంగాణ నేపథ్యంలో సాగే ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుంది. ఈనెల 25న థియేటర్లలో ఈ చిత్రం విడుదల కానుందని, ప్రేక్షకులు తప్పక విజయవంతం చేయాలని కోరారు.



# శ్రీ పైడిమాంబ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న పాడేరు అన్నదాన ట్రస్ట్ చైర్మన్, ఆధ్యాత్మిక బృందం



పాడేరు,అక్టోబర్16,ప్రభాతవార్త

బుచ్చయ్యపేట మండలం చిన్న అప్పన్నపాలెం గ్రామంలో శ్రీ పైడిమాంబ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం బుదవారం ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి పాడేరు మణికంఠ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్ కుమార్, ఆధ్యాత్మిక బృంద సభ్యులు ముకుందరావు, ఉప్పల వెంకటరత్నం, ఎస్.డి రవి,సిద్దీనాతి కొండలరావు, కారం దేవుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ఉచితంగా అందించాలి : మాజీ ఎమ్మెల్యే గణేష్

## ఇసుక కోసం చేపడుతున్న శాంతి ర్యాలీకి తరలిరావాలని పిలుపు



నర్సీపట్నం, అక్టోబర్ 16,ప్రభాతవార్త

భవన కార్మికులకు వెంటనే ఇసుకను సరఫరా చేయాలని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పిలుపునిచ్చారు. బుధవారం తమ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ చెందిన వైసిపి నాయకులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీలు ఇచ్చినట్టుగా ఇసుకను ఉచితంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. 5000 మంది కుటుంబాలు భవన కార్మికులు మూడు నెలల నుంచి పస్తువులు ఉన్నారని వాటిని దృష్టిలో పెట్టుకుని అధికారులు ఇసుక సరఫరా చేయాలని కోరారు.ఈనెల 21 తారీఖున చేపడుతున్న శాంతి ర్యాలీకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భవన కార్మికులు తరలిరావాలని సుచించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీనియర్ పార్టీ నాయకులు నూతన ఎర్రాపాత్రుడు, డాక్టర్ లక్ష్మీకాంత్, మున్సిపాలిటీ నాయకులు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపిటిసిలు పలువురు పాల్గొన్నారు.

# నర్సీపట్నం ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి కుంటుపడింది

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



నర్సీపట్నం, అక్టోబర్ 16,ప్రభాతవార్త

వంద రోజుల కూటమి ప్రభుత్వంలో ప్రజలకు రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్న ఒక ఆశ కలిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రిణీయ సమావేశంలో చింతకాయల విజయ్ మాట్లాడుతూ నర్సీపట్నం ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు.మాజీ ఎమ్మెల్యే సంక్షేమాన్ని ఇదే అభివృద్ధి అని చూపిస్తున్నారని, ఎన్నికల నెల ముందు నాణ్యతలేని పనులు చేసే ప్రజలను మోసం చేశారని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో 2300 కోట్ల రూపాయలు అయ్యన్నపాత్రుడు నియోజకవర్గానికి తెచ్చి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.మాజీ ఎమ్మెల్యే ఎన్నికల ముందు నాతవరంలో దొంగ జీవో చూపించి జూనియర్ కాలేజీ తీసుకువచ్చామని అన్నారు. నర్సీపట్నం లో ఆర్ అండ్ ది డిపార్ట్మెంట్ కు అనుమతి లేకుండా బూడిదతో నాణ్యత లేని రోడ్డు వైడెనింగ్ పనులు చేపట్టారని అన్నారు.మాజీ ఎమ్మెల్యేకు నియోజకవర్గంలో ఏ గ్రామానికైనా ప్రత్యేకంగా సాధించుకున్న సత్తా, దమ్ము లేదని, అయ్యన్నపాత్రుడు గారి నాయకత్వంలో నియోజకవర్గానికి సుమారు 17.05 కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం తెచ్చామని ఆయన పేర్కొన్నాడు.14.36 కోట్ల రూపాయలు సిసి రోడ్ల నిర్మాణం కోసం తీసుకురావడం,తాండవ మరియు రావణపల్లి రిజర్వాయర్ గేట్ల మరమ్మతులు మరియు ఇతర ఇరిగేషన్ పనులకు కోటి 32 లక్షల రూపాయలు మంజూరు చేయడం, కృష్ణదేవిపేట ప్రధాన రహదారి వద్ద కల్వర్ట్ నిర్మాణానికి 43 లక్షల రూపాయలు శాంక్షన్ చేయడం. వర్గాలకు నష్టపోయిన రహదారులు, కల్వర్టులకు 96 లక్షల రూపాయలు గ్రాంట్‌గా పొందడం.విజయ్ అనేక అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ప్రస్తావిస్తూ, సుమారు 17 కోట్ల 5 లక్షల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి అయ్యన్నపాత్రుడు తీసుకు వచ్చారని, ఈ సాధనకు సత్తా ఉన్న నాయకుడికి సాధ్యమని అన్నారు.వీటితో పాటు, నర్సీపట్నం ప్రభు త్వాసుపత్రి పునరుద్ధరణ పనులను ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వం ఆసుపత్రిని బాగా నిర్లక్ష్యం చేయడంతో, డెలివరీలు క్ టార్చ్ లైట్స్‌లో చేయాల్సి వచ్చిందని, ఇప్పుడు ఆసుపత్రిని సక్రమ గాడిలో పెట్టి ప్రయత్నం చేస్తున్నామన్ తెలిపారు.అప్పటి ప్రభుత్వం హయాంలో ఇసుక మాయం కావడం గురించి ప్రశ్నించారు. ప్రతిమా ఇన్ఫ్రా సంస్థ పై 18.7 కోట్ల రూపాయల జరిమానా విధించామని, దొంగ ఇసుక స్కామ్‌పై విచారణ జరిగి త్వరలో నిజాలు బయటకు వస్తాయని చెప్పాడు.ప్రజల ఇబ్బందులను తొలగించి, త్వరలో ఇసుక అందుబాటులోకి తీసుకురావడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, కవి వర్మ చింటూ పాల్గొన్నారు.

# పల్లె పండుగ కార్యక్రమాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మాకవరపాలెం సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలో జంగాలపల్లి బి.ఎస్ పేట నారాయణరాజుపేట పోసిన పత్తి అగ్రహారం గ్రామాల్లో పల్లిపండి కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు బుధవారం జంగాలపల్లిలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి బాబు చెట్టు వరకు రూ, 20 లక్షలు ఖర్చుతో నిర్మించే సీసీ రోడ్డుకు శంకుస్థాప న చేశారు. అదేవిధంగా బిఎస్ పేట పి,పి,అగ్ర హారం నారాయణ రాజుపేట గ్రామాల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణం డ్రైనేజీ ఏర్పాటుకు కార్యక్రమం కార్య క్రమం చేపట్టారు. పల్లె పండుగ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్వై పాత్రుడు మండల టిడిపి సీనియర్ నాయకులు సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు ఎంపీడీవో సీతా మహాలక్ష్మి ఏపీవో వరలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో పల్లె పంటల కార్యక్రమం జరిగిన గ్రామాలకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు సింగంపల్లి వెంకటరమణ మండల తెలుగు యువత అధ్యక్షులు పాశపు సురేష్ సీనియర్ నాయకులు నర సత్యనారాయణ నారాయణరాజుపేట మాజీ సర్పంచ్ దుబాసి వెంకటగిరి అధిక సంఖ్యలో ప్రజలు మహిళలు హాజరయ్యారు.

# పరిహారం చెల్లించండి- తహశీల్దార్‌కు వినతి..

నక్కపల్లి,అక్టోబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట గ్రామ రెవెన్యూ పరిధిలో ఏపీఐఐసీ సేకరించిన భూసేకరణ విషయంలో పెండింగ్‌లో ఉన్న పరిహారం చెల్లించాలని తహశీల్దార్ ఆర్ నరసింహమూర్తికి రైతులు వినతి పత్రం అందజేశారు. బుధవారం గ్రామంలో జరిగిన గ్రామ సభలో సాగు, డిపారం, మొక్కలు, డబ్బులు అందని వారు వినతిపత్రం ద్వారా చెల్లించాలని కోరారు. తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం జిల్లా నాయకులు ఎం అప్పలరాజు, ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, ఐ టి డి పి కమిటీ సభ్యులు మడదా రాంబాబు, ఐటీడీ ఇంచార్జ్ కారే తాతాజీ, శ్రీనివాసరావు, కాశి, నూకరాజు, భూలోక, తదితరులు పాల్గొన్నారు.



# 50 వార్డ్‌లో తీరని సమస్యలు..!

- క్రీడా ప్రాంగణం లేదు. రైతు బజార్ లేదు.
- మాధవధారను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలి.

మాధవదార, అక్టోబర్, 16, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధి 50 వార్డులో తీరని సమస్యలు నెలకొనే ఉన్నాయి. 49,50, 51 51 వ వార్డు పరిధిలో క్రీడాకారులకు సరైన ఆట స్థలం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. వార్డులో అనే పార్కులో ఉన్న వాకింగ్ ట్రాక్, ఆధునిక పరికరాలతో వ్యాయామం చేయడానికి తప్ప, క్రికెట్ కబాడి, ఫుట్బాల్ ఆటలకు సరైన క్రీడా ప్రాంగణం లేదు. అదేవిధంగా ఈ ప్రాంతంలో రైతు బజార్ లేక కంచరపాలెం మర్రిపాలెం రైతు బజార్లకు ఇక్కడ ప్రజలు వేయ ప్రయాసలతో వెళ్లి కూరగాయలు తెచ్చుకుంటున్నారు. గతంలో కొన్ని రాజకీయ కారణాలతో మాధవధారుడా కాలనీ ఏర్పడవలసిన రైతు బజార్ తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రము మాధవధార మాధవస్వామి ఆలయ ప్రాంగణం నిత్యం జలధారతో తుల తూగుతూ చుట్టూ ఎత్తైన కొండలు, పువ్వులు, పండ్ల తోట తో నో పొల్యూషన్ జోన్ గా పేరుగాంచిన మాధవ్ దారను పర్యట ప్రాంతంగా ప్రకటించవలసిన అవసరం ఉంది. ఇక్కడ మాధవస్వామి వేణుగోపాలస్వామి, భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయాలకు నిత్యం భక్తులతో కలకలాడుతుంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టి సారించి 50 వార్డులో సమస్యలు పరిష్కరించాలని స్థానిక కోరుతున్నారు.

# తెలుగు సినిమా హీరోల తీరు మారాలి


### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ,మాజీ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు



మాధవదార, అక్టోబర్, 16, ప్రభాతవార్త

తెలుగు సినిమా హీరోలు తమిళ,మలయాళ హీరోలను చూసి చాలా నేర్చుకోవాలి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ,మాజీ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు.ఏ సామాజిక మాధ్యమైన కావొచ్చు కానీ దానికి,సమాజానికి మధ్య సజీవసంబంధం ఉండాలి.అప్పుడే అది కాలాలను తట్టుకొని నిలబడుతుంది.ప్రస్తుతం సినిమానే అత్యంత బలమైన సామాజిక మాధ్యమం.మాయ చేద్దాం,కనికట్టు చేద్దాం అంటే తాత్కాలికమైన ఎంటర్టైన్మెంట్ ఇచ్చేదాం అంటే కుదరదు.కోవిడ్ చాలా మార్పులు తెచ్చింది.ఒక మేజర్ సర్జరీ చేసి కూర్చోబెట్టింది.ఓటిటి పుణ్యమా అని ప్రపంచ సినిమా సగటు ప్రేక్షకుడి కనుపాపల మీద కదిలింది.ఫిల్మ్ మేకర్స్ కూడా తమ పందా మార్చుకున్నారు.సృజనత్మాక స్థాయిని పెంచుకుంటున్నారు.అయిన మన తెలుగు సినిమా హీరోలు కొలిచి లెక్క వేసుకునే మీటర్ సినిమా దగ్గరే ఆగిపోయారు.గాలిలో పది సుమోలా స్థాయి నుంచి వంద సుమోలా స్థాయికి వచ్చాం.ఒక తల తెగిపడే స్థాయి నుంచి వంద తలలు తెగిపడే స్థాయి వరకు వచ్చాం.కరెంటు పోతే జనరేటర్ తో లాగించేసినట్లు టెంపరరీ బావోద్వేగాన్నిచ్చి సర్దేస్తున్నాం.ఇప్పటికే తెలుగు ప్రేక్షకులు చాలా అవకాశాలు ఇచ్చారు.ఇప్పుడు ఓపిక తగ్గిపోతుంది.ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తున్నారు.అప్పట్లో ఎన్.టి.ఆర్,ఏ.ఎన్.ఆర్,కృష్ణలు మంచి సందేశాత్మక సినిమాలు చేసారు.ఇప్పుడున్న సీనియర్ హీరోలు పర బాషా హీరోలను చూసైన వారి గౌరవం మరియు తెలుగు ప్రజల గౌరవం కాపాడే సినిమాలు చెయ్యాలి.లేకపోతే పాత మలయాళి సినిమా లాంటివి చేసుకోని గడిపేయాలి.కనీసం పరువు కాపాడే సినిమాలు తీయాలి.మాట వింటే గుండెల్లో పెట్టుకుంటారు.కాదని అదే వరుస ఫాలో అయితే అటు ప్రేక్షకులు తెలుగు సినిమా కాంటాక్ట్ ను బ్లాక్ చేస్తాయి.కావున తెలుగు సినిమా ఇండస్ట్రీ మంచి సందేశాత్మక చిత్రాలు చేయాలనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ,మాజీ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరుతున్నట్లు తెలిపారు.

# అభివృద్ధి పనులకు గంటా శంకుస్థాపన



ఆనందపురం, అక్టోబర్, 16, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాలలో రూ.1.65 కోట్ల విలువైన ఉపాధి హామీ పథకం పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం శంకుస్థాపన చేశారు. గంభీరం పంచాయతీలో ఎస్.ఆర్.కాలేజీ నుంచి ఐ.ఐ.ఎం. వరకు రూ.30 లక్షలతో బీటీ రోడ్డు, శ్రీలక్ష్మి బ్రిక్ ఇండస్ట్రీ నుంచి ఎస్.ఆర్.కాలేజీ వరకూ రూ.40 లక్షలతో సీసీ రోడ్డు, వేములవలస సచివాలయం భవనం నుంచి ఐ.ఎం.ఎఫ్.ఎల్. లిక్కర్ డిపో వరకూ రూ.40 లక్షలతో సీసీ రోడ్డు, బోని రోడ్డు నుంచి ఎల్.వి.పాలెం కాలనీ మీదుగా ఆనందపురం మండల కార్యాలయం వరకూ రూ.40 లక్షలతో సీసీ రోడ్డు, పైడితలమ్మ ఆలయం నుంచి తర్లువాడ వరకూ రూ.15 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. మూడో రోజు పల్లె పండుగలో భాగంగా ఈ పనులకు శంకుస్థాపనలు జరిపారు. కూటమి నాయకులు కోరాడ రాజబాబు, రామానాయుడు, గంభీరం సర్పంచ్ వి.ధనలక్ష్మి, ఉప సర్పంచ్ నవీన్, బమ్మిడి సూర్యనారాయణ, బంగారు నాయుడు, అప్పలరాజు, బి.ఆర్.బి.నాయుడు, తాత్రాజు అప్పారావు, చంద్రకుమారి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాస్థాయి యోగా పోటీలకు

# శ్రీ వెంకట్ విద్యాపీఠ్ విద్యార్థులు




ఆనందపురం, అక్టోబర్, 16, ప్రభాతవార్త

మండలంలోని సొంట్యాం లో ఉన్న శ్రీ వెంకట్ విద్యాపీఠ్ విద్యార్థులు జిల్లా స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్టు విద్యా పీఠ్ అధ్యక్షుడు రొంగలి వేంకటేశ్వర రావు తెలిపారు. సింహాచలం లోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్సియల్ స్కూల్ లో ఇటీవల నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ యోగా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 13 మంది విద్యార్థులు ఈ నెల 18 న అనకాపల్లి జిల్లా వేంపాడు లో జరగనున్న జిల్లా స్థాయి యోగ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యా పీఠ్ పాఠశాల అధ్యక్షులు రొంగలి వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ పద్మ, ప్రిన్సిపాల్ సత్యవేణి, అభినందించారు.

# స్టార్టప్ ఇండియా, డిపిఐఐటితో అమెజాన్ ఇండియా భాగస్వామ్యం

విశాఖపట్నం, అక్టోబర్, 16, ప్రభాతవార్త

ఈ – కామర్స్ ద్వారా తమ వ్యాపారాలను నిర్మించడానికి మరియు వృద్ధి చేసుకోవడానికి స్టార్టప్‌లకు సాధికారత కల్పించే లక్ష్యంతో బహుళ కార్యక్రమాలను నిర్వహించటానికి డిపార్ట్మెంట్ ఫర్ ప్రోమోషన్ అఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి) ఆధ్వర్యంలో స్టార్టప్ ఇండియాతో కలిసి పని చేయనున్నట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. స్టార్టప్ ఇండియా పోర్టల్‌లోని ప్రత్యేక పేజీ ద్వారా అమెజాన్ ఇండియా యొక్క మార్కెట్‌ప్లేస్‌లో నమోదు చేసుకోవడం ద్వారా అర్హత కలిగిన స్టార్టప్‌లు ఇ-కామర్స్‌లో అవకాశాలను పొందేందుకు వీలుగా అమెజాన్ స్టార్టప్ ఇండియాతో సహకరిస్తుంది. అమెజాన్ స్టార్టప్‌లకుఅంకితమైన ఆన్‌బోర్డింగ్ అనుభవాన్ని అందిస్తుంది, ఇది దేశీయ మార్కెట్‌కు అవకాశాలను పొందడంలో సహాయపడుతుంది. అలాగే అమెజాన్ నాయకుల నుండి మార్గదర్శకత్వం, గో-టు-మార్కెట్ మద్దతు మరియు లాజిస్టిక్స్ మార్గదర్శకత్వం సైతం అందించనుంది. ఇంకా, తన సహేలీ ప్రోగ్రామ్ ద్వారా ఇ-కామర్స్‌లో మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించడానికి స్టార్టప్ ఇండియాతో భాగస్వామి అవుతుంది. ఈ భాగస్వామ్యం, భారతదేశంలోని చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాలకు నేతృత్వం వహించే అర్హతగల మహిళల ఇ-కామర్స్ ప్రయాణాలకు తోడ్పడేందుకు రూపొందించిన అధిక-ప్రభావ అభ్యాస కార్యక్రమాన్ని నడిపిస్తుంది. అమెజాన్ పే , అమెజాన్ ఇన్సెంటివ్‌లు, అమెజాన్ బిజినెస్, అమెజాన్ ట్రాన్స్పోర్ట్ , ఏడబ్ల్యుఎస్ , అమెజాన్ అడ్వర్టైజింగ్, మినిటివి సహా ఇందులో భాగమవుతాయని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

## మంచి కుటుంబ కథాచిత్రం

# ఎంత పని చేసావు చంటి - 25న విడుదల



విశాఖపట్నం, అక్టోబర్, 16, ప్రభాతవార్త

పి జె కె మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై శ్రీనివాస్ ఉలిశెట్టి హీరోగా, శాంతిప్రియ, హీరోయిన్లు గా ఉదయ్ కుమార్ దర్శకత్వంలో లడ్డే బ్రదర్స్ నిర్మించిన చిత్రం "ఎంత పని చేశావ్ చంటి" చిత్ర ప్రమోషన్ లో భాగంగా సిరిపురం లో గల ఒక హోటల్ లో బుధ వారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో సినిమా యూనిట్ తో పాటుగా జబర్దస్త్ టీమ్ ఆర్టిస్ట్ లు పాల్గొన్నారు. హీరో శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ సినిమా షుటింగ్ మొత్తం విశాఖలో జరిగింది అన్నారు. ఈ సినిమా అక్టోబర్ 25 న విడుదల అవుతుంది అన్నారు. తాను నటించిన తొలి సినిమా ఇదే అన్నారు. నిర్మాత, దర్శకుల నమ్మకం నిలబెట్టుకునేల నటించాను. ఇక 25 న రిజల్ట్ చూడాలి అన్నారు. ఆడవాళ్ళకు మాత్రమే ట్యాగ్ లైన్ తో సినిమా విడుదల చేస్తున్నాం. కుటుంబంలో జరిగే సంఘటనలు ఆధారంగా సినిమా తెరకెక్కింది. మంచి జరిగితే తట్టుకోలేము అన్నారు. నరసాపురంలో 19 న ఆడియో ఫంక్షన్ జరుగుతుంది. సినిమా ప్రీ రిలీజ్ రిలీజ్ ఈవెంట్ డాబా గార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం లో ఈనెల 22 వ తేదీన జరుతుంది అని తెలిపారు. జబర్దస్త్ అప్పారావు కి మరింత పేరు తెచ్చేలా పాత్ర చేశారు. మనిషి లోపల ఇంకోలా వుంటారు. ఏ సర్టిఫికెట్ వున్నా సరే అందరూ చూడదగ్గ సినిమా అన్నారు. పవన్ సిద్దార్థ్ వీనుల విందుగా సంగీతం అందించారు అని ప్రశంసించారు. అందరి లో కామన్ గా వున్న పాయింట్ తీసుకుని సినిమా వుంటుంది. చంటి పాత్ర వివాహం అయిన వ్యక్తి లో అంతర్గతం గా వుండే లక్షణాలు సినిమాలో చూపించాము అని పేర్కొన్నారు. హీరోయిన్ నీహారిక మాట్లాడుతూ, ఈ మధ్య కాలంలో కుటుంబ సమేతంగా చూసే సినిమాలు రాలేదు. ఈ నేపథ్యంలో ఇటువంటి సినిమా చేయడం ఆనందంగా ఉందని అన్నారు. తన పాత్ర కుటుంబం, సమాజంలో ఎదుర్కొన్న సంఘటనలు ఆధారంగా సినిమా తెరకెక్కింది అన్నారు. డైరెక్టర్ ఉదయ కుమార్ మాట్లాడుతూ, తాను గతంలో తస్మాత్ జాగ్రత్త సినిమా తీసాను అని గుర్తు చేశారు. ఇది పూర్తిగా కుటుంబ కదా చిత్రం. నూతన నటీనటులు నటించారు. విశాఖ రామానాయుడు స్టూడియోలో షుటింగ్ చేశాం అన్నారు. విశాఖలో ఇంకా షుటింగ్ చేయని ఎన్నో లోకేషన్లు పుష్కలంగా వున్నాయి అన్నారు. భార్యా భర్తలు అన్యోన్యం కథతో సినిమా వుంటుంది. ఇందులో ఐదు పాటలు వున్నాయి అని తెలిపారు. నటి సూర్య ( జూనియర్ సూర్య కాంతం) మాట్లాడుతూ, తాను నటించిన సినిమా ఇదే అన్నారు. సూర్య కాంతం పాత్ర లతో యు ట్యూబ్ రీల్స్ చేశాను అని గుర్తు చేశారు. తన తల్లి రేవతి ప్రోత్సాహంతోనే తాను సూర్య కాంతం రీల్స్ చేశాను అన్నారు. జూనియర్ సూర్య కాంతం పాత్ర చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కో – డైరెక్టర్ బత్తిన సూర్య నారాయణ మాట్లాడుతూ, విశాఖ లోనే పూర్తిగా సినిమా తీశాం. సాంకేతిక నిపుణులు కూడా విశాఖ వాసులే అన్నారు. ఐదు కుటుంబాల మధ్య జరిగిన సంఘటనలు ఈ సినిమాలో వుంటాయి. భార్య భర్తల మధ్య అనుమానం బదులు అన్యోన్యత వుండాలి అన్న సందేశంతో సినిమా వుంటుంది అన్నారు. నటుడు అమ్మారాజ్ మాట్లాడుతూ, భార్య భర్తల మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది అన్నారు. పాటలు చాలా బాగా వచ్చాయి. ఇది పూర్తిగా కుటుంబ కదా చిత్రం అన్నారు. అందరి ఇంట్లో జరిగిన కథే ఈ సినిమా అని తెలిపారు. ఈ సినిమాకు జీ.రాము కో ప్రొడ్యుసర్ గా వ్యవహరించారు. సంతోష్ ఫోటోగ్రఫీ అందించారు.

# ఇది నా గెలుపు కాదు సమిష్టి గెలుపు

### నియోజకవర్గం పేరు దేశమంతా మారుమోగేలా చేసిన
### కూటమి నాయకులుకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు
### నాపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంట
### ఉక్కు సంకల్పం తో ఉక్కు పరిరక్షణ కట్టుబడి ఉన్నాను
### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు



గాజువాక,అక్టోబర్ 16,ప్రభాతవార్త:




రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ తో గెలిపించిన గాజువాక నియోజకవర్గం ప్రజల నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంట అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం వడ్లపూడి శివారు గ్రీన్ సిటీ కళ్యమండపంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నా గెలుపు సమిష్టి గెలుపు అని ఈ గెలుపు కి కృషి చేసిన కూటమి (బీజేపీ, జనసేన, టీడీపీ) నాయకులు, కార్యకర్తలు కి ఋణపడి ఉంటానని నియోజకవర్గం వైపు దశమంతా చూసేలా మెజారిటీ అందించిన నియోజకవర్గం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా అని అన్నారు. రాష్ట్రం లో అత్యధిక మెజారిటీ రావటం తో పార్టీ అధిష్టానం కీలక బాధ్యతలు ఇచ్చిందని, రాష్ట్ర అధ్యక్షులు గా సుమచిత స్థానం కల్పించి నియోజకవర్గం అభివృద్ధి తో పాటు రాష్ట్ర నాయకులు సమన్వయ బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నాని అన్నారు. ఉక్కు పరిరక్షణ ప్రధాన అజండాగా నియోజకవర్గం లో తిరిగినని దానికి కట్టుబడి ఉన్నాని ఉక్కు కర్మాగారన్ని నాడు కాపాడిన చంద్రబాబు నాయుడు గారు నేడు కూడా అదే దిశగా ఆలోచన తో ఉన్నారని ఉక్కు శాఖ మంత్రి ని తీసుకొని వచ్చి విశాఖ ఉక్కు ప్రాముఖ్యత వివరించమని తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తల కృషి తోనే నేడు ఈ స్థానంలో ఉన్నానని నియోజకవర్గం అభివృద్ధి కి సమిష్టి గా కృషి చేద్దామని పేర్కొన్నారు. మీరు ఇచ్చిన ఈ బాధ్యతలకు కట్టుబడి ఉన్నానని, గాజువాక నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేసిన తీరు అందరికి ఆదర్శంగా నిలిచింది అని,మీతో ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు కోసం ఎంతగానో వేచి ఉన్నానని చేసిన మేలు, కృషి, కష్టం ఎప్పటికి పోవని అందరి కష్టం నేను నేరుగా చూసానని అన్నారు. కార్యకర్తలు సైనికులు లా పని చేసిన తీరు కి ఆశ్చర్యం వేసింది అని ఇంతటి అభిమానం నా సొంతం అవ్వటం ఇంతటి మార్పు ప్రజల్లో రావటం నా అదృష్టం అని అన్నారు. ఈ నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకొని గాజువాక నియోజకవర్గం అభివృద్ధి లో కూటమి నాయకులు తో కలిసి ప్రథమ స్థానానికి తీసుకొని వెళ్లే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.కూటమి నాయకులు,కార్యకర్తలు,ఎప్పుడు కష్టం వచ్చిన నాకు సమాచారం అందించిన కొన్ని క్షణల్లో పరిష్కారం దిశగా కృషి చేస్తానని అన్నారు.గాజువాక నియోజకవర్గం జనసేన, బీజేపీ శ్రేణులు కి ప్రత్యక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన నియోజకవర్గం ఇంచార్జి కోన తాతరావు, బీజేపీ కన్వీనర్ కే. ఎన్. ఆర్. కార్పొరేటర్లు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## 30 వార్డు తాడివీధిలో నూతన సామాజిక, అంగన్వాడీ భవనాలు ప్రారంభం

### ప్రారంభించిన గౌరవ ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, అక్టోబర్, 16, ప్రభాతవార్త





ఈరోజు 30 వార్డ్ లో తాడివీధిలో 45 లక్షల తో నిర్మించిన సామాజిక భవనమును, 19 లక్షల తో నిర్మించిన అంగన్ వాడి భవనము ను ఎంపీ శ్రీ భరత్ గారు, స్థానిక ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డ్ లో రాబోయే రోజులలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు అన్నారు. ముందుగా తాడి వీధిలో గల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బాబ్జీ గారు, టీడీపీ సౌత్ ఇన్చార్జి సుధాకర్ గారు , స్థానిక కార్పొరేటర్ అప్పల రత్నం గారు, మాజీ కార్పొరేటర్ లు, కూటమి వార్డ్ అధ్యక్షులు, స్థానిక నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు....

# పాడేరు పట్టణంలో తెరుచుకోని కొత్త మద్యం షాపులు

### నిరాశలో మందుబాబులు:

పాడేరు, అక్టోబర్, 16, ప్రభాతవార్త



నూతన మద్యం పాలసీలో భాగంగా కొత్తగా మద్యం షాపులకు దరఖాస్తులు చేసి లాటరీలో మద్యం షాపులను దక్కించుకున్న వ్యాపారులు వైన్ షాపులు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం లో నిమగ్నమై ఉన్నారు.ప్రభుత్వ నిబంధనలు ప్రకారం లైసెన్స్ లు పొందిన వ్యాపారులు బుదవారం నుంచే కొత్త మద్యం షాపులను ప్రారంభించాల్సి ఉంది. అయితే జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో మద్యం షాపులను తెరవలేని పరిస్థితి నెలకొని ఉంది.ఉదాహరణకు నూతన మద్యం పాలసీలో భాగంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో నాలుగు మద్యం షాపులను లాటరీ లో వ్యాపారులు దక్కించుకున్నారు. అయితే నిబంధనలు ప్రకారం బుదవారం నుండే షాపులను ప్రారంభించి మద్యం వ్యాపార లావాదేవీలు ప్రారంభించాల్సి ఉంది.కానీ లైసెన్స్ లు దక్కించుకున్న వ్యాపారులు స్థానికులు కాకపోవడంతో వైన్ షాపులు ఏర్పాటు చేయడానికి అద్దె భవనాలు లభించకకపోవడంతో షాపులు కోసం పాడేరు పట్టణంలో వెతుకులాటలో వ్యాపారులు నిమగ్నమై ఉన్నారు.దీంతో పాడేరు పట్టణంలో మొదటి రోజు వైన్ షాపులు అందుబాటులోకి రాకపోవడంతో మందుబాబులు నిరాశ చెందారు.కొత్త బ్రాండ్ లు చూసి చాలా రోజులు కావడంతో ఆతృతగా ఎదురు చూసిన మద్యం ప్రియులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పాడేరులో షాపులు పెట్టడానికి అద్దె భవనాలు అందుబాటులో లేకపోవడం ఉంటే వారిమధ్య ఒప్పందం కుదరక పోవడంతో పాడేరు లో మద్యం షాపులు ప్రారంభానికి తొలి రోజు నోచుకోలేదు. అయితే మద్యం షాపులను దక్కించుకున్న వ్యాపారులు షాపులు కోసం అన్వేషిస్తున్నారు.ఆర్టీసీ కాంప్లెక్ రోడ్డులో రెండు వైన్ షాపులను,పాత బస్టాండ్ వద్ద ఒక షాపు,మెయిన్ రోడ్డు లో ఒక వైన్ షాపును ఏర్పాటు చేయడానికి వ్యాపారులు సన్నాహాలు చేస్తున్నారు అద్దెకు షాపులు దొరికితే వెంటనే పెట్టడానికి వ్యాపారులు సన్నాహాలు చేస్తున్నారు.

# హోటళ్లు, రెస్టారెంట్లు నిబంధనలు పాటించాల్సిందే

### స్టేక్‌హోల్డర్‌ల సమావేశంలో ప్రాజెక్ట్ అధికారి - అభిషేక్



అరకులోయ, అక్టోబర్, 16 ప్రభాతవార్త

పర్యాటక ప్రాంతాలలో హోటళ్ళు, రెస్టారెంట్లు నిర్వహిస్తున్న యాజమాన్యాలు తప్పనిసరిగా నిబంధనలు పాటించాల్సిందేనని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ స్పష్టం చేసారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశమందిరం లో వివిధ స్టేక్ హోల్డర్లతో నిర్వహించిన సమావేశంలో పిఓ అభిషేక్ మాట్లాడుతూ, సందర్శకులకు మెరుగైన, సురక్షితమైన అనుభవాలు ఎప్పటికీ గుర్తుండే విధంగా, కొత్త పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక హోటళ్ళు, రెస్టారెంట్లు సౌకర్యాలు కల్పించాలన్నారు. నిర్వహణకు సంబంధించి అవసరమైన అన్ని డాక్యుమెంట్లు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరమైన రిజిస్టర్లు నిర్వహించాలని, సిసి కెమారాల భద్రత ఉండాలని, అతిథి రికార్డులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఏటా వాటిని నవీకరించాలనన్నారు. అదేవిధంగా పర్యాటకులు పర్యటన ప్రదేశాలలో పాటించవలసిన నియమ నిబనంధాలపై అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణము భాద్యతగా తీసుకుని అందుకు అనుగుణంగా ప్లాస్టిక్ రహిత కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని, స్థానిక గిరిజన ఉత్పత్తులను ప్రోత్సహించాలని, బయో డిగ్రేడబుల్ లేదా పునర్వినియోగ పదార్థాల వంటి ప్రత్యామ్నాయాలను తప్పనిసరిగా ప్రోత్సహించాలని సూచించారు. రెస్టారెంట్లు, దుకాణాలలో ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగాన్ని నిలిపివేయాలన్నారు. శుభ్రమైన మరియు శుభ్రపరచబడిన వంటగది ప్రాంతాలు, భోజన స్థలాలు మరియు రెస్ట్ రూమ్ సౌకర్యాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలు కట్టుబడి ఉన్నాయని నిర్ధారించడానికి సాధారణ తనిఖీలు మరియు ఆడిట్‌లను నిర్వహించాలన్నారు. అవసరమైతే ఆతిధ్య రంగంలో శిక్షణలు అందించాలన్నారు. ఇటీవల కాలంలో కొన్ని ప్రాంతంలలో క్యాంపింగ్ టెంట్ వసతి పెరిగిందని వీటిలో సరైన ప్రభుత్వ అనుమతులు లేకుండానే జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చిందని, అన్ని క్యాంపింగ్ సైట్‌లు తప్పనిసరిగా రిజిస్టర్ చేయాలని స్థానిక నిబంధనలకు అనుగుణంగా మాత్రమే నిర్వహించాలని, టాయిలెట్ సౌకర్యం ఉండాలని సూచించారు. అరకులోయలో పర్యాటక సేవల నాణ్యతను మెరుగుపరచడానికి సంబంధిత శాఖలు అవసరమైన చర్యలు తీసుకువడం ద్వారా ఆయా ప్రాంతముల స్థిరమైన అభివృద్ధిని నిర్ధారిస్తుందన్నారు. హోటళ్ళు, రెస్టారెంట్లలో గదుల సంఖ్య , విందు, కన్వెన్షన్ హాల్ కెపాసిటీకి తగినంత ఉండాలన్నారు. టిక్కెట్ రేట్లు, గది అద్దెలను కౌంటర్ ముందు ప్రదర్శించాలన్నారు. అందరూ పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా డస్ట్ బిన్నులు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పర్యాటక ప్రదేశాలలో వి డి వి కె అవుట్‌లెట్ ల ఏర్పాటు చేసి వి డీ వి కే ఉత్పత్తులను ప్రోత్సహించడంతో పాటు మార్కెటింగ్ సౌకర్యం అందించాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఎ ఎపిఓ వివిఎస్ ప్రభాకర రావు, జిల్లా పంచాయతి అధికారి, డివిజినల్ పంచాయతి అధికారి పిఎస్ కుమార్, వివిధ హోటళ్ళ, రిసార్ట్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అరకు కాఫీ వ్యాపారం పెరగడానికి పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



పాడేరు, అక్టోబర్, 16, ప్రభాతవార్త

అరకు గిరిజన కాఫీ వ్యాపారం పెరగడానికి పటిష్టమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో గిరిజన ప్రాంతంలో పండించే కాఫీకి ప్రత్యేక గుర్తింపు పొందుతోందన్నారు. ఈ ఏడాది ఐటిడిఏ, జిసిసి సంయుక్తంగా 600 టన్నుల పార్చిమెంట్ కాఫీ సేకరణ చేయడానికి సిద్దంగా ఉందన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గిరిజన సహకార సంస్థ, కాఫీ అధికారులు వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యానవన అధికారులతో కాఫీ విక్రయాలు, మార్కెటింగ్ సదుపాయాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన కాఫీ పళ్లు సేకరించే విధంగా గిరిజన రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నాణ్యమైన కాఫీ పళ్లు సేకరిస్తే గిరిజన రైతులకు మంచి గిట్టుబాటు ధర పొందడానికి అవకాశం ఉందన్నారు. అధికారులు గిరిజన కాఫీ రైతులకు గిట్టుబాటు ధర అందించడానికి కృషి చేయాలని ఆయన చెప్పారు. చింతపల్లి కేంద్రంలో కాఫీ వేలం నిర్వహించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేసారు. కాఫీ రైతులతో రైతు ఉత్పత్తిదారుల ఆర్గనైజేషన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. రైతులు కాఫీ పళ్లను మూడు నాలుగు విడతల్లో సేకరించకుండా ఏడుసార్లు సేకరించే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. గిరిజన సహకార సంస్థ, ఐటిడి ఏ సంయుక్తంగా కాఫీ నిల్వ చేయడానికి అవసరమైన గొడౌన్లను గుర్తించాలని అన్నారు. సెర్ప్ మాదిరిగా కాఫీ రైతుల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కాఫీ పళ్లు సేకరణలో లైజాన్ వర్కర్లు, మండల ఉద్యానవన అధికారులు భాగ స్వామ్యం ఉండాలని స్పష్టం చేసారు. ఈ సమావేశంలో జిసిసి ఎం.డి కల్పనా కుమారి, ఐటిడి ఏ పిఒ వి. అభిషేక్ పర్చువల్ గాను, కాఫీ సహాయ సంచాలకులు ఎన్. అశోక్, కాఫీ బోర్డు డి.డి. రమేష్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్ .నంద్, మార్కెటింగ్ సహాయ సంచాలకులు రాకేష్, జిసిసి డి.ఎం.లు సింహాచలం, దేవరాజ్ తదితరులు పాల్గన్నారు.

## బజాజ్ అలయంజ్ లైఫ్ ఇన్సూరెన్స్‌తో

# ఎంవోయూ కుదుర్చుకున్న భారతీయ నేవీ

విశాఖపట్నం, అక్టోబర్, 16, ప్రభాతవార్త

భారతీయ నేవీకి చెందిన సివిల్ సిబ్బందికి జీవిత బీమా సొల్యూషన్స్‌ను అందించేందుకు భారతదేశపు ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ దిగ్గజాల్లో ఒకటైన బజాజ్ అలయంజ్ లైఫ్‌తో 2024 అక్టోబర్ 08న భారతీయ నేవీ ఒక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం కింద అఫోర్డబుల్ రేట్లతో సమగ్రమైన కవరేజీని కల్పించేలా బజాజ్ అలయంజ్ పలు జీవిత బీమా పథకాలను అందిస్తుంది. ఇయర్ ఆఫ్ నేవల్ సివిలియన్స్' కార్యకలాపాల్లో భాగంగా ఈ ఒప్పందం కుదుర్చుకోవడాన్ని ప్రాధాన్యతాంశంగా చీఫ్ ఆఫ్ పర్సనల్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా పేర్కొన్నారు. భారతీయ నేవీ సివిలియన్స్ అవసరాల కోసం నిర్దిష్టంగా రూపొందించిన బజాజ్ అలయంజ్ లైఫ్ యొక్క లైఫ్ ఇన్సూరెన్స్ సొల్యూషన్స్‌ను ప్రశంసించారు. భారతీయ నేవీ సివిలియన్స్‌కి జీవిత బీమా సేవలు అందించే అవకాశం దక్కడం బజాజ్ అలయంజ్ లైఫ్‌కి ఎంతో గర్వకారణం. భారతీయ నేవీకి సంబంధించి 2024- ఇయర్ ఆఫ్ నేవల్ సివిలియన్స్‌కి అనుగుణంగా నేవల్ సివిలియన్స్ కోసం మా కార్యకలాపాలను ప్రారంభిస్తాం.

## ఆలూరు నుంచి కొత్తపేటకు బీటి రోడ్డు నిర్మాణం



**పాచిపెంట, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

మండలంలో పల్లెపండుగలో భాగంగా కోటికిపెంట పంచాయతీలో గల ఆలూరు సమీపం నుంచి కొత్తపేట గిరిజన గ్రామానికి సుమారు కిలోమీటరు దూరం బీటి రోడ్డు నిర్మాణం కోసం పనులకు బుధవారం సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు శ్రీకారం చుట్టారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం మారుమూల గిరిజన గ్రామాలకు వరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు ఎంమజ్జిరావు, మతల బలరాం, అలజంగి సీతారాం, పాపారావు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి ఎమ్మెల్యే కోళ్ళ

**శృంగవరపుకోట, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**



కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రేవళ్ళపాలెం గ్రామ అభివృద్ధికి కేటాయించిన 40 లక్షలకు సంబందించి ముందుగా 25 లక్షలు రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కోళ్ళ బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే కోళ్ళ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఒకసారి గ్రామ సభలు నిర్వహించి ముఖ్యమైన సమస్యలు ఆర్జీల రూపంలో తెలుసుకుని వాటి పరిష్కారం కోసం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ప్రభుత్వం ఏర్పడే నాలుగు నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి పల్లె పండుగ

**రామభద్రపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభమయ్యాయి. మండల పరిధిలో ఈ నెల 17న తారాపురం గ్రామంలో స్థానిక శాసనసభ్యుడు ఆర్.వి.ఎస్.ఎస్.కె రంగారావు ముఖ్య అతిధిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎం.రత్నం, ఉపాధి హామీ పథకం ఏపిఓ త్రినాధరావులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కొత్తవలస, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**

మండలంలోని గులివిందాడ గ్రామంలో బుధవారం దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బెస్ట్ ఫ్రండ్స్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత సేవ కార్యక్రమంలో పాల్గొని, సమాజ అభివృద్ధికి కృషి చేయమని కోరారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జి.రాము, కొల్లా శ్రీను, జనసేన నియోజకవర్గ కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డయేరియాను నియంత్రించాలని కలెక్టర్‌ను కోరిన కిమిడి నాగార్జున

**చీపురుపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



చీపురుపల్లి నియోజకవర్గంలోని గుర్ల గ్రామంలో ప్రబలిన డయేరియాను పూర్తిగా నియంత్రించి పరిస్థితులను యధాస్థితికి తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగారుజన జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను కోరారు. గుర్ల గ్రామంలో డయేరియా ప్రబలడంతో ఆయన మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్‌తో పలుసార్లు ఫోన్లో మాట్లాడి వ్యాధులు రావడానికి గల కారణాలను వివరించారు. గ్రామీణ నీటి సరఫరా, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖాధికారులను అప్రమత్తం చేసి డయేరియా సోకిన రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. గ్రామంలో వాటర్ ట్యాంకర్లను, పైపులను క్లిన్ చేయాలని కోరారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. కొత్తగా ఇంకెవరికి డయేరియా రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలంతా దైర్యంగా ఉండాలని భయాందోళన చెందాల్సిన అవసరం లేదని డయేరియా నియంత్రణకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతుందన్నారు.

## టీడీపీ కూటమి సర్కార్‌పై ఫైర్ : మాజీ డీసీఎం



**సాలూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని తప్పుడు బూటకపు హామీలు ఇచ్చిందని దానికి నిదర్శనం సూపర్ సిక్స్ అట్టర్‌ఫ్లాప్ అయ్యిందని అలాగే పంచాయతీలలో పల్లె పండుగ పెద్ద దండగ అని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర టీడీపీ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రైవేటు వైన్‌షాపులు లాటరీ ద్వారా ఎంపిక చేసిన టిడిపి నేతలకు ఎక్కువ ఎలా వచ్చాయని అలాగే వారికి దందాలు చేయడం మోసం చేయడం అలవాటేనని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు అయినా ఇచ్చిన హామీలు నెరవేర్చడం మరిచిపోయి ప్రజలకు మాయమాటలు చెబుతూ మోసం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా మైనింగ్, ఇసుక మద్యం మాఫియాతో పాటు ప్రభుత్వ కార్యకలాపాలలో మంత్రి లోకేష్ పేరు చెప్పి పెత్తనం చేస్తున్నారని పచ్చ పత్రికలే రాస్తున్నాయని దీనికి కూటమి ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందోనని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల తరపున పోరాటం చేస్తానని హెచ్చరించారు. వైసిపి నాయకులు గిరి రఘు, దండి శ్రీను, హరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి వెంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలు



**గరుగుబిల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

మండలంలోని తోటపల్లి శ్రీ వెకంటేశ్వరస్వామి, శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానాల్లో పవిత్రోత్సవ క్యాక్రమాలు నిర్వహించారు. శనివారం దసరా నుంచి మంగళవారం ఈ విపత్రోత్సవాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వి.వి. అప్పలచార్యులు ఆధ్వర్యంలో ఉదయం దేవలయాల్లో జరిగాయి. అదేవిధంగా మండప పూజా క్యాక్రమాలు నిర్వహించడం జరిగందని ఆలయ కార్యనిర్వహణాధికారి పి.వి సూర్యనారాయణ తెలిపారు.

## జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో రెండు పతకాలు సాధించిన పల్లవి

**నెల్లిమర్ల, అక్టోబరు 16 ప్రభాతవార్త**



హిమాచల్ ప్రదేశ్‌లో జరుగుతున్న జాతీయ సా ్థయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మండలంలోని కొండవెలగాడ గ్రామానికి చెందిన ఎస్.పల్లవి సీనియర్ విభాగంలో రెండు రజత పతకాలు సాధించినట్లు కోచ్ చల్లా రాము తెలిపారు. ఈ పోటీల్లో సీనియర్ విభాగంలో పతకం సాధించిన ఘనత పల్లవి సాధించిందని తెలిపారు. అలాగే రెండు రజత పతకాలు సాధించడం గొప్ప విషయమని అన్నారు. పల్లవిని జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు బెల్లాన లక్ష్మీనరేంద్ర, కార్యదర్శి, కోచ్ చల్లా రాము, అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు లక్ష్మి, ధీన్నాబాబు, బడేటి వెంకటరామయ్య తదితరులు అభినందించారు. కోచ్ అల్లూరి శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, మధు,రాములను ప్రశంసించారు.

## అమ్మ ఆలయ పునర్నిర్మాణానికి బెస్త వారి భారీ విరాళం



**విజయనగరం, అక్టోబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి**

పట్టణంలోని కమ్మ వీధికి చెందిన శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి బెస్త వారి వల ఉత్సవ సేవా సంఘం ఆధ్వర్యంలో బెస్త వారి కమ్యునిటీకి చెందిన తూర్పు గోదావరి జిల్లా ద్రాక్షారామం వాస్తవ్యులు, మాకం కామేశ్వరరావుతో పాటు వారి కుమారులు శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి ప్రధమంగా రెండు లక్షల 40 వేల రూపాయలు విరాళం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు చేతుల మీదుగా ఆలయ కార్య నిర్వహణ అధికారికి అందచేశారు.విజయనగరంలో వెలసిన శ్రీ పైడితల్లి అమ్మవారి విగ్రహం మొట్టమొదటగా పెద్ద చెరువులో బెస్త వారి వలలో ప్రత్యక్షమవడం, అలాగే ఇప్పుడు ఆలయ పునర్నిర్మాణానికి బెస్త వారే మొదటి విరాళం ఇవ్వడం హర్షణీయమని ఎమ్మెల్యే అదితి మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. అనంతరం కామేశ్వరరావు కుటుంబ సభ్యులను ఆమె అభినందించారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**బాడంగి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

ఏపి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లె పండుగ కార్యక్రమాన్ని బుధవారం మండలంలో గజరాయునివలస గ్రామంలో ఎమ్మెల్యే బేబినాయన, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుందని, బాడంగి మండలానికి రూ.ఆరు లక్షల 61 వేల 30 వేలు మంజూరైనట్టు తెలిపారు. అలాఏగ పెద్దగెడ్డ నీరు ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి లబ్ది చేకూరే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు తెంటు రవి, మాజీ ఎంపిపి బొంతు త్రినాధ్, సింగిరెడ్డి బాస్కరరావు, లచ్చువతుల సత్యం, సర్పంచ్ మూడడ్ల సత్యం, ఎంపిటిసి పాలవలస గౌరు, ఎంపిడివో అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక రీచ్‌ను ప్రారంభించిన టీడీపీ మండల నాయకులు

**తెర్లాం, అక్టోబర్ 16 ప్రభాతవార్త :**



మండలంలో కూసుమూరులో వేగావతిలో బుధవారం మండల తెలుగదేశం పార్టీ నాయకులు నర్సుపల్లి వెంకటనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. అలాగే గనులశాఖ డి.డి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇసుక అక్రమ తవ్వకాలు రవాణా, ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఉపతహాశీల్దార్ గొంగడ సత్యనారాయణ, మండల టిడిపి పార్టీ నాయకులు సర్పుపల్లి వెంకటేష్, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలి : జడ్పీ చైర్మన్ చిన్నశ్రీను



**గుర్ల, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

గుర్లలో అతిసారంతో బాధపడుతున్న వారిని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బుధవారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఏం జరిగిందని వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం సరిగా లేకపోవడం వ్యాధుల బారిన పడుతున్నారని, నిధులకు కొరతలేదని, వెంటనే శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అతిసారానికి కారణాలను అడిగారు. జిల్లా పరిషత్‌లో నిధులు ఉన్నాయని, వెంటనే పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్‌కు తెలిపారు. గ్రామంలో క్లోరినేషన్ చేయించాలని ఈవోపిఆర్‌డి, ఎండిఓను ఆదేశించారు. చనిపోయిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయన వెంట కె.వి సూర్యనారాయణరాజు, శీర అప్పలనాయుడు, పొట్నూరు సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో సిసి రోడ్డు ప్రారంభం

**కురుపాం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ముబ్బంగి గ్రామ పంచాయతీ గాసలి గ్రామంలో సిసి రోడ్డు కోసం శంకుస్థాపన చేశారు. బుధవారం ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ కొండయ్య, జనసేన పార్టీ మండల కన్వీనర్ వంశీ రోడ్డు, శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఉమామహేశ్వరి, ఇవోపిఆర్‌డి రమేష్, సర్పంచ్, ఎంపిటిసిలు, ఎంఇఒ, ఏపిఒ, స్థానిక టీడీపీ కార్యకర్తలు, ప్రజలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జీవామృతంతో పోడు భూముల సాగుకు ఎంతో మేలు



**పాచిపెంట, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

పోడు వ్యవసాయం చేసి గిరిజన రైతులు తప్పనిసరిగా పోడు భూములకు సాగుకు జీవామృతాలు ఎంతో మేలు చేస్తుందని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో మిలియకందూరు మరాపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు వ్యవసాయంలో తక్కువ దిగుబడులు వస్తాయని పోడులో సేంద్రీయ కర్బన శాతాన్ని పెంచినట్లయితే ఒకే పోడు ఎక్కువ సంవత్సరాలు సాగుకు అనువుగా ఉండటమే కాకుండా సాధారణం కంటే అదిక దిగుబడి సాధించవచ్చునని దీని కోసం ఘన ద్రవ జీవామృతాలను వినియోగించాలని తెలిపారు. ఆకులను పిచ్చి మొక్కలను పశువులు పటతో కలిపి ఒక చోట గోతిలో వేసినట్లయితే నాణ్యమైన కంపోస్టు ఇరవై తయారవుతుందని కొండలపై పిచ్చి మొక్కలు చెట్లు ఆకులు వాటితోనే ఎరువులు తయారు చేసుకోవచ్చని సూచించారు. కూలీల కొరత లేని గిరిజన గ్రామాలలో ఎట్టి పరిస్థితుల్లో కూడా కలుపు మందు రసాయానాలు వాడకూడదని తెలిపారు. తమరాపల్లి సర్పంచ్ అప్పన్న సింహాచలం, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## వరి పంటలో తెగుళ్ళకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి ఏఓ

**రామభద్రపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



వరిపంటలో తెల్ల చిత్త, పాముపొడ తెగుళ్ళు నివారణకు మోనోక్రోటాఫోస్ 30 శాతం యెస్ఎల్1.6ఎం.ఎల్ మందు లీటరు నీటికి హెక్సకోనుజోల్ ఐదుశాతం ఈసీ మందు 2.5 ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి ఎకరాకు 200లీటర్ల మందు నీటి ద్రావణాన్ని వాడాలన్నారు. ఈ మందుల వల్ల తెల్ల చిత్త పాము పొడ తెగులు నివారణ జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని ఆర్బీకేలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిలో రసం పీల్చే పురుగులు తామరా పురుగులు ఉండటాన్ని గమనించామని వాటి నివారణకు క్లాప్ గార్డ్ వారి జిగురు పసుపు రంగు అట్టలు ఎకరాకు ఆరు నుంచి ఎనిమిది వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర అనుబంధ శాఖాధికారులు పాల్గొన్నారు.



## 112 మందికి నేత్ర వైద్య పరీక్షలు

**కురుపాం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

మండలంలో నీలకంఠరాజపురం గ్రామంలో రూట్స్ సంస్థ సహకారంతో శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నీలకంఠాపురం పిహెచ్‌సి నందు నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 112 మందికి కంటి తనిఖీలు బుధవారం నిర్వహించారు. ఇందులో 42 మందిని శస్త్ర చికిత్సకు తీసుకుని వెళ్ళడం జరిగింది. ఉచితంగా కంటికి వైద్యం వారికి తగిన మందులు, కళ్లజోళ్లను ఇచ్చి మూడు రోజుల తరువాత తిరిగి స్వస్థలాలకు చేరుస్తారని, అంతేకాకుండా పాలో ఆప్ ట్రీట్మెంట్ కూడా నిర్వహిస్తారని, రూట్ ్స సంస్థ కార్యదర్శులు ఎ.వినోద్‌కుమార్, ఎస్.సోనియా, సిఎస్ఆర్ మేనేజర రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి వైద్యులు తరుణ్, సురేష్ బిజెనెస్ డెవలప్‌మెంటు హెచ్ బీమ్ శంకర్, మండంగి గణపతి, మాజీ ఎంపిపి ఎస్.నీలకంటేశ్వరరావు, అర్ధమేశ్వరరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## కోడూరులో వైభవోపేతంగా పైడితల్లి అమ్మవారు ఉత్సవాలు

**గరివిడి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



మండలంలోని కోడూరులో పైడితల్లి అమ్మవారు ఉత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు నిర్వహించే తేదీల్లోనే కోడూరులో పైడితల్లి అమ్మవారు ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కలశాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారి పూజలు నిర్వహించారు. పైడితల్లి అమ్మవారి ఉత్సవ మూర్తి, ఘటాలు ఊరేగింపుతో భక్తులు భక్తి పారవశ్యంతో మునిగిపోయారు. అత్యంత వేడుకగా సాగిన అమ్మవారి ఊరేగింపులో వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారిని కొలుచకున్నారు. బ్యాండ్ మేళాలు నడుమ నిర్వహించిన కోలాటం, తప్పెటగుళ్లు, ఇతర జానపద నృత్యాలు ప్రజానీకాన్ని ఆకట్టుకున్నాయి. భక్తకోటి ప్రపత్తులతో నిర్వహించిన ప్రత్యేక పూజలతో అమ్మవారి ఆలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా ప్రదరిశంచిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులని ఆకట్టుకున్నాయి. కళాకారులు తమ హావబావాలతో ప్రదర్శించి ప్రతి సాంస్కృతిక కార్యక్రమం ఆహుతులను తన్మయత్న పరిచాయి. అమ్మవారిని ఉత్సవం అద్యంతం భక్తి శ్రద్దలతో కన్నుల పండువుగా సాగింది.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## డయేరియా అదుపులో ఉంది : జిల్లా కలెక్టర్



**గుర్ల, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

గుర్లలో డయేరియా అదుపులో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్.బి.ఆర .అంబేద్కర్ అన్నారు. బుధవారం అతిసారంతో బాధపడుతున్న రోగుల కోసం మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వెళ్లి పరిశీలించిన కలెక్టర్ అనంతరం మాట్లాడుతూ వదంతులను నమ్మవద్దని ఈ విషయంలో ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పూర్తిగా కోలుకున్న తరువాతనే వారిని ఇంటికి పంపడం జరుగుతుందని తెలిపారు. మొదటి రోజున విరేచనాలు తగ్గిన వారు ఇళ్లకు వెళ్లడంతో వారు వినియోగించిన టాయిలెట్లను వారి కుటుంబ సభ్యులు వినియోగించడం వల్ల మిగిలిన న వారికి సోకినట్లు గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ గుర్లలో పర్యటించి అతిసారంతో బాధపడుతున్న వారిని, వారి కుటుంబ సభ్యులని పరామర్శించి కారణాలపై ఆరా తీశారు. పండుగ పూట చేపలు, మాంసం కూర తినడం వల్ల కూడా వాంతులు, విరేచనాలు ఎక్కువైనట్లు బాధితులు కలెక్టర్‌కు తెలిపారు. గుర్లలో సంభవించిన మరణాలపై కలెక్టర్ ఆరా తీశారు మరణించిన నలుగురు కిడ్నీ సమస్య, గుండెజబ్బు తదితర వేర్వేరు కారణాలతో మరణించినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. అధికారులతో మాట్లాడుతూ వాస్తవ పరిస్థితిలపై వెంటనే నివేదిక నివ్వాలని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ ఉమా శంకర్ మాట్లాడుతూ బోరుబావుల నీటి శాంపిల్స్‌ను పరీక్షించామని, ఐదు ప్రైవేటు బోరు బావుల నీరు కలుషితంగా ఉందని వివరించారు. వెంటనే వాటిని సీజ్ చేయాలని, ఇంటింటికి క్లోరినేటెడ్ నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిషత్ స్కూల్‌లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యం అందించాలని పూర్తిగా కోలుకునే వరకు ఇంటికి పంపవద్దని డిఎంఅండ్‌హెచ్‌కు ఆదేశిచంఆరు. సాధారణ పరిస ్థితులు నెలకునే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ ఉమా శకంర్, డిఎంఅండ్‌హెచ్ఒ బాస్కరరావు, డిపిఒ వెంకటేశ్వరరావు, ఆర్డీఓ సత్యవాణి, తహాశీల్దార్ ఆదిలక్ష్మి, వైద్యాధికారులు, శానిటరీ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె పండుగలో సిసి రోడ్డుకు భూమి పూజ : ఎంపిడిఓ

**సాలూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



సాలూరు మండలం తోణాం గ్రామంలో బుధవారం ఉదయం ఎంపిడిఓ రమాదేవి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సిబ్బంది పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంఆ తోనాం, మెట్టవలస గ్రామాలలో సుమారు 11 లక్షలతో సిసి రోడ్డు అభివృద్ధి పనులను ఎంపిడిఓ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో ఈ నెల 14 నుంచి 20వ తేదీవరకు పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల అద్యక్షుడు ఆముదాల పరమేష్, తోణాం ఎంపిటిసి పెంటయ్య, రంజనీ, తవుడు, బాస్కరశ్రీను, సెక్రటరీ ఆలీషా, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఢీ కొన్న బస్సు ఒకు మృతి, మరో ఇద్దరికి గాయాలు



**గరుగుబిల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

పార్వతీపురం నుంచి వీరఘట్టం వెళుతున్న ఆర్టీసీ బస్సు, వీరఘట్టం నుంచి పార్వతీపురం వస్తున్న ఆటోను రహదారి పరిధిలోని పిట్టల మెట్ట జంక్షన్ వద్ద బుధవారం మద్యాహ్నం బలంగా ఢీ కొట్టడంతో ఆటోలో ఉన్న ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయాలు పాలయ్యారు. దీనికి సంబందించిన పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రదాన రహదారి పరిధిలో మద్యాహ్నం 12 గంటల సమయంలో పార్వతీపురం నుంచి పాలకొండ వైపు వెళుతున్న బస్సు ఎదురుగా వస్తున్న ఆటోని ఢీ కొట్టడంతో ఆటోల ప్రయాణీస్తున్న యండవ యశోదమ్మ, వీరఘట్టం గ్రామానికి చెందిన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఆటో బోల్తా పడటంతో పాటు నుజ్జునుజ్జయ్యింది మృతిరాలిని పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అతిసార వ్యాధి ప్రబలకుండా అధికారులు పూర్తి చర్యలు

**చీపురుపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



అతిసార వ్యాధి ప్రబలకుండా అధికారులు పూర్తిస్థాయి చర్యలు చేపట్టాలని డిస్ట్రిక్ కంట్రోలర ఆఫ్ హాస్పటల్స్ సర్వీసెస్ అదికారిణి జి.వి.రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం చీపురుపల్లి సామాజిక ఆసుపత్రిలో వైద్యాధికారులతో నిత్యావసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గుర్ల మండలంలో అతిసార వ్యాధి ప్రబలి వాంతులు విరేచనాలతో ఒకరోజు నలుగురు చనిపోవడంతో అదికార యంత్రాంగం అప్రమత్తమైందన్నారు. ఈ నేపథ్యంలో అత్యవసర సేవలో భాగంగా చీపురుపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో కూడా డయేరియా వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక వార్డుని ఏర్పాటు చేశామన్నారు. 24 గంటలు అధికారుల పర్యవేక్షణలో ఆయా వార్డుకు సంబందించి సేవలు అందజేయాలనానరు. కలుషిత నీరు ఆహారం కారణంగా గుర్ల మండలంలో ఇటీవల ఐదురుగు చనిపోవడం జరిగిందన్నారు. చీపురుపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో ఉండటం కారణంగా అక్కడ రోగులను ఇక్కడికి తరలిస్తున్నామన్నారు. చీపురుపల్లి వైద్య సిబ్బందది పరిరక్షణలో వ్యాధి నిర్మూలన చర్యలు చేపట్టనున్నట్లు ఆమె వివరించారు. వైద్యాధికారులంతా అందుబాటులో ఉండి సేవలను అందజేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుదీర్ వైద్యాధికారులు డాక్టర్ నాయక్, డాక్టర్ తిరుపతిరావు, తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్‌లో తప్పుల సవరణకు చివరి అవకాశం సోషల్ ఆడిట్

**బలిజిపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



2024 ఖరీఫ్ సీజల్లో ఈ పంటలో నమోదైన పంటల వివరాలను విధిగా రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించాలని గ్రా సభలు నిర్వహించి విరాలను చదివి రైతులకు వినిపించాలని వ్యవసాయ అధికారి ఎం.శ్రావన్‌కుమార్ నాయుడు అన్నారు. బర్లి రైతు సేవ కేంద్రం. రామాలయం, వద్ద గ్రామ సభ పెట్టడం జరిగింది. గ్రాంలో ఈ పంట జాబితాను చదివి వినిపించడం జరిగింది. బర్లి గ్రామంలో ప్రదర్శించిన ఈ క్రాప్ ముసాయిదా జాబితాను పరిశీలించిన అనంతరం ఈ పంట నమోదులో ఏవైనా చిన్న చిన్న తప్పులు దొర్లినట్లయితే సరిచేసుకోవడానికి ఇది చివరి అవకాశం అని కాబట్టి ఈ పంటలో నమోదైన రైతులు వివరాలను గ్రామ సభలలో చదివి వినిపించడమే కాకుండా రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించాలని అలాగే రైతు గ్రూపులలో వాట్సాప్‌ల ద్వారా తెలియజేయాలని ఏవైనా అభ్యంతరాలు ఉంటే వ్యవసాయ కమిషనర్ వారు సూచించిన ప్రొఫార్మాలో రాత పూర్వక ఫిర్యాదులను స్వీకరించి వాటని సవరణ చేయాలని సవరణలు పూర్తయిన తరువాత తుది జాబితా రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శితం అవుతుందని తదుపరి ఎలాంటి సవరణలకు అవకాశం లేదని కాబట్టి రైతులందరూ తమ పంటల నమోదు వివరాలను తెలుసుకునే విధంగా విస్తృతంగా తెలియేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. విఎఎ వి.చాందని, సర్పంచ్ గులిపల్లి అప్పలనాయుడు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఎం.ఎస్.ఎ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత

**కురుపాం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**




కురుపాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుంచి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష కోసం సన్నద్ధం అవుతున్న ఎస్ఎం.ఎస్.ఎ విద్యార్థులకు ఎస్.సొసైటీ ఆధ్వర్యంలో యూత్ పర్ సేవ సంస్థ సహకారంతో స్టడీ మెటిరియల్స్ బుధవారం ఆందించారు. ముఖ్యఅతిథి మండల విద్యాధికారి సత్యనారాయణ హాజరై కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రదాన ఉపాధ్యాయులు శంకరరావు అధ్యక్షతన వహించారు. ఎంఇఓ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఎస్.సొసైటీ ద్వారా ఎస్ఎంఎంఎస్ పరీక్ష కోసం సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించడం జరుగుతుందని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని సాల్కర్‌షిప్ అర్హత పొందాలని సూచించారు. ఎస్.సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్, ఉపాధ్యాయులు ఆకుల జగదీష్, శేఖర్ సంతోష్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## ఇసుజు డి-మ్యాక్స్ ఆంబులెన్స్‌ను తీసుకొచ్చిన ఇసుజు మోటార్స్ ఇండియా

టెక్కలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ఇసుజు మోటార్స్ ఇండియా ఏఐఎస్-125 టైప్ సీ ఆంబులెన్స్ నిర్దేశనాలతో పూర్తిగా నిర్మించబడిన ఇసుజు డి-మ్యాక్స్ ఆంబులెన్స్ ప్రారంభాన్ని ప్రకటించింది. ఈ మార్గదర్శకమైన ఆంబులెన్స్ అత్యవసర వైద్య సంరక్షణ సేవలలో ఒక కొత్త ప్రామాణికాన్ని ఏర్పరుస్తూ, రోగుల రవాణాలో అసమానమైన విశ్వసనీయత, భద్రత మరియు సౌకర్యాన్ని అందించే వేగవంతమైన స్పందనను అందించుటకు తయారు చేయబడింది. ఇసుజు యొక్క నిరూపిత సాంకేతికత మరియు ఆరోగ్యసంరక్షణ అందించే వారికి అవగాహనతో కొత్త ఇసుజు డి-మ్యాక్స్ ఆంబులెన్స్ భారతదేశము కొరకు రూపొందించబడినది.

## అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ గ్యాంగ్ ముద్దాయి అరెస్టు



శ్రీకాకుళం, అక్టోబర్ 16 ప్రభాతవార్త

కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని అక్టోబర్ ఒకటో తేదీన ఒకే రోజున వజ్రపుకొత్తూరు, కాశీబుగ్గ, బారువ, కంచిలి పోలీస్ స్టేషన్ల పరిధిలో చైన్ స్నాచింగ్ నేరాలకు పాల్పడిన ప్రధాన ముద్దాయి చిన్మయ ప్రధాన్‌ను పట్టుకోవడం జరిగిందని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో కేసులు యొక్క పూర్వాపరాలను జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడుతూ అక్టోబర్ 1న కంచిలి మండలం మఖరాంపురం జంక్షన్ దగ్గరలో సుజల వాటర్ ప్రాజెక్ట్ ఎదురుగా వచ్చేసరికి స్కూటీ పై ప్రయాణిస్తున్న ఇద్దరు ఆడవాళ్ళలో స్కూటీ మీద వెనుక కూర్చున్న మహిళ మెడలో నుండి బంగారు పుస్తెలుతాడును, అదే రోజు సోంపేట మండలం కొర్లాం గ్రామం దగ్గరలో ఇద్దరు మహిళలు మాట్లాడుతుండగా బిజయ్ ప్రధాన్ మోటార్ సైకిల్ డ్రైవింగ్ చేస్తుండగా చిన్మయ ప్రధాన్ మహిళ మెడలో నుండి బంగారు పుస్తెలుతాడును తెంపుకు పోయారు. వజ్రపుకొత్తూరు మండలం బెండి గేటు జంక్షన్ వద్ద స్కూటీ వెళ్తున్న భార్య, భర్తలను చిన్మయ ప్రధాన్ గమనించి వెనుక కూర్చున్న మహిళ మెడలో నుండి బంగారు చైన్ ను తెంపుకు పోయారు. కాశీబుగ్గ కేటి రోడ్డులో జరిగిన చైన్ స్నాచింగ్ నేరంలో సంతోష్ ప్రధాన్ వద్ద నుంచి రెండు తులాల బంగారాన్ని రికవరీ చేయవలసి ఉంది. వీరిపై గతంలో ఒడిస్సా, వెస్ట్ బెంగాల్, అస్సాం, బీహార్ రాష్ట్రాలలో చైన్ స్నాచింగ్ కేసులు నమోదయ్యాయి. మన జిల్లాలో మొట్టమొదటిసారిగా నేరాలకు పాల్పడినట్లు ఎస్పీ తెలిపారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసులను ఛేదించి ముద్దాయిని పట్టుకోవడంలో క్రియాశీలంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.

## కూటమి అధికారంలోనే గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ.

### ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్

కంచిలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో గల రోడ్లకు మహర్దశ పట్టిందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు, జనసేన నియోజకవర్గ నాయకుడు దాసరి రాజు, కంచిలి జెడ్పిటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు అన్నారు. బుధవారం కంచిలి మండలం బూరగాం, మండపల్లి, కుత్తుమ కొక్కిలిపుట్టుగ పంచాయతీల్లో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా పెన్షన్ 4000, వికలాంగులకు 6000 ఇచ్చారని అన్నారు. దీపావళికి మహిళలకు ఉచిత గ్యాస్ అలాగే త్వరలో మహిళలకు ఫ్రీ బస్, ఇంకా ప్రతి మహిళకు 18 నుండి 60 సంవత్సరాల్లో నెలకు 1500 చొప్పున నగదు ఇస్తారని అన్నారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూడలేక వైఎస్ఆర్ పార్టీ కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు కరయ్య, మాదిన రామారావు, డొక్కరి ఈశ్వరరావు, బొడ్డు రాజేశ్వరి, బొడ్డు అప్పారావు, డిక్కల దామోదరం, రమణ, సనపల కామేష్, మండల కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత ఇసుక విధానం అని చెప్పి టెండర్లు వేయడమేమిటి?

### -నాలుగు నెలలు గడుస్తున్న ఇసుక పాలసీ ప్రకటించకపోవడంలో మతలబు ఏమిటి?-స్థానిక ఎమ్మెల్యే అండతో ఇసుక మాఫియా



ఆముదాలవలస, అక్టోబర్ 16 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో కాని ఎన్నికల ప్రచారంలో కాని ఉచిత ఇసుక విధానం తెస్తామని చెప్పి సామాన్య మానవుడు ఇసుక కొనలేక ఇబ్బందులు పడుతున్నాడని వైయస్సార్ పార్టీ యువ నాయకుడు తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. ఆముదాలవలసలోని తన నివాసంలో విలేకర్ల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానమని చెప్పి గత ప్రభుత్వం అమలు చేసిన ధరలకంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని వాపోయారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్నా ఇసుక విధానం ప్రకటించకపోవడంలో ఆంతర్యం ఏమిటో తెలపాలన్నారు. రెండు నదుల మధ్యలో ఉన్న ఆమదాలవలస నియోజకవర్గంలో తొటాడ దూసి, దూసిపేట, దిబ్బలపేట, కొత్తవలస, పాతూరు,నిమ్మ తొర్లాడ నారాయణపురం ఇలా సుమారు 12 ర్యాంపులలో అనధికారికంగా స్థానిక ఎమ్మెల్యే అండదండలతో అక్రమ ఇసుక రవాణా యదేచ్ఛగా జరుగుతుందని రోజుకు 100 నుండి 150 లారీలు అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని ఆయన అన్నారు. స్థానిక రెవెన్యూ మరియు పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. దసరా పండుగ సమయంలో ఒకపక్క మద్యం టెండర్లు పది రోజులు గడువు ఇచ్చి ఆ హడావిడిలో ఉన్నప్పుడు 108 ఇసుక ర్యాంపులకు ఆన్లైన్ దరఖాస్తులు రెండు రోజులు కాల పరిమితి ఇవ్వడమేమిటని ఆయన ప్రశ్నించారు. నాలుగు నెలలుగా జరుగుతున్న అక్రమ ఇసుక దోపిడీపై ఇప్పటికైనా జిల్లా అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పొన్నాడ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.


## రాగోలు జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

కొత్తూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో గల నివగాం ప్రధాన రహదారి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం జిల్లా అంధత్వ నివారణా సంస్థ సౌజన్యంతో రాగోలు జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించినట్లు ప్రముఖ ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి కొత్తూరు, భామిని మండలాలతో పాటు సరిహద్దు రాష్ట్రం ఒడిషా చుట్టుప్రక్కల ప్రాంత కంటి రోగులు హాజరయ్యారు. వీరిలో 32 మంది కంటిరోగులు ఆపరేషన్‌కు ఎంపికైనట్లు ఆప్తాలమిక్ అధికారి జానకిరామయ్య పేర్కొన్నారు. ఆపరేషన్ కు ఎంపికైన రోగులకు జెమ్స్ ఆసుపత్రికి చెందిన కంటి నిపుణులతో ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు ఆయన తెలియజేసారు. ఉచిత నేత్ర వైద్య శిబిరంలో ఇప్పిలి జానకిరామయ్య కంటి రోగులకు పరీక్షలు చేపట్టారు. ఉచిత నేత్ర వైద్య శిబిరం కార్యక్రమానికి ప్రముఖ ఆప్తాలమిక్ అధికారి ఇప్పిలి జానకి రామయ్య, రాగోలు జెమ్స్ ఆసుపత్రికి చెందిన పిఆర్‌ఓలు దుర్గాప్రసాద్, అర్జున్, కొత్తూరు, భామిని మండలాలకు చెందిన కంటి రోగులతో పాటు ఆంధ్రా సరిహద్దు ఒడిషా రాష్ట్ర ప్రాంత కంటి రోగులు హాజరయ్యారు.

## బస్సు నుండి జారిపడిన యువకుడికి గాయాలు



ఆముదాలవలస, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

పాలకొండ నుంచి శ్రీకాకుళం వైపు వెళ్ళుచున్న ఆర్డినరీ బస్సు నుంచి విద్యార్థి మెట్లు పైనుంచి జారి పడిపోవడంతో కాలికి తీవ్ర గాయమైంది. వెంటనే విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. బుధవారం పాలకొండ నుంచి శ్రీకాకుళం వైపు బస్సులు తక్కువగా ఉండటం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కాలేజీ సమయంలో స్పెషల్ బస్సులలో తీసివేయడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడవలసి వస్తోందని ఈ విషయంపై పలుమార్లు ఆర్టీసీ అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల ఫుట్‌పాత్‌పై నిలబడి వస్తున్నామని కొన్ని సందర్భాల్లో పడిపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక దశలో జనాభా బస్సులో ఎక్కువగా ఉండటం వల్ల ఆపడం లేదని, దీనివలన పాఠశాలలకు సరైన సమయంలో చేరలేకపోతున్నామని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థి జగ్గుశాస్త్రులపేట వద్ద ఫుట్‌పాత్ నుండి క్రింద పడిపోవడంతో చిన్న గాయాల పాలయ్యారు. గాయపడిన విద్యార్థిని ఆసుపత్రికి తరలించారు. అధికారులు ఇప్పటికైనా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని బస్సులను నడపాలని కోరారు.

## మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త



స్వదేశీ మత్స్యకార సహకార సంఘాలకు చేప పిల్లలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ వీటిని పంపిణీ చేశారు. కవిటి, ఇచ్ఛాపురం, సోంపేట సంఘాలకు అందజేశారు. పలాస, మందస మండలాలకు కూడా పంపిణీ చేశారు. ఇచ్ఛాపురంనకు 28600, కవిటినకు 4200, సోంపేటకు 73500, పలాసనకు 29700, మందసకు 5800 మొత్తం 1,41,800 చేప పిల్లలను స్థానిక మత్స్యకేంద్రం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కవిటి ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, వీఆర్వో అర్జున్, పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### డిసిసిబి సీఈఓ డి వరప్రసాద్



ఆమదాలవలస, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిసిసిబి బ్యాంక్ సీఈఓ డి.వరప్రసాద్ అన్నారు. మున్సిపాలిటీలో 6వ వార్డు చింతాడలో యూనియన్ బ్యాంక్, ఎస్ఎస్‌సి ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి సీఈఓ డి.వరప్రసాద్ మాట్లాడుతూ టోల్ ఫ్రీ నెంబర్ 1930, పిఎంజెజెవై, పీఎం ఎస్బివై ఇన్సూరెన్స్ కోసం బ్యాంక్ ఇంటిగ్రేడ్ అంబుడ్స్మెంట్ టోల్ ఫ్రీ నెంబర్ 1448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. గ్రామాల్లో ఉన్న ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించి ప్రజలను, గ్రామీణలను సైబర్ నేరాలకు గురికాకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందని గ్రామాల్లో ఉన్న మహిళలకు అవగాహన కల్పించారు. ఆమదాలవలస బ్యాంక్ మేనేజర్ సంధ్యారాణి మాట్లాడుతూ ఏటీఎం కార్డుల వల్ల కలిగే లాభాలను, ఉపయోగాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి, ఏ.హరినాథ, సిఎఫ్ఎల్ సిబ్బంది చిగురుపల్లి వెంకటేష్(చిన్ను), రామారావు తదితరులు పాల్గొన్నారు.

## 8వ వార్డుకు అన్యాయం జరిగితే పదవికి రాజీనామా చేస్తా

### చైర్‌పర్సన్ పోడియం ఎదుట బైఠాయించిన కౌన్సిలర్ మధుమూర్తి -మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త



తన వార్డు పట్ల వివక్ష చూపుతున్నారని తన వార్డుకు అన్యాయం జరిగితే అవసరమైతే పదవికి రాజీనామా చేయడానికి వెనుకాడనని 8వ వార్డు కౌన్సిలర్ పల్లంటి మధుమూర్తి ధ్వజమెత్తారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. అజెండాలో సుమారు కోటి రూపాయల నిధులతో వివిధ పనులు ప్రతిపాదిస్తూ కౌన్సిల్ ముందుంచారు. 15వ ఆర్థికసంఘం మొదటి విడత అన్‌టైడ్ గ్రాంట్ రూ.48లక్షలు మరియు 2వ విడత రూ.53లక్షలు నిధులతో వివిధ వార్డుల్లో పనులకు కేటాయించారు. 8వ వార్డులో మంగళవారంపేట రోడ్డు కీలకమైన రోడ్డు అని 8ఏళ్లుగా ఈ రోడ్డు అభివృద్ధికి నోచుకోలేదని కనీసం 10లక్షల రూపాయలైనా రోడ్డుకు కేటాయించాలని కౌన్సిలర్ మధుమూర్తి అధికారుల వివక్షకు నిరసనగా చైర్‌పర్సన్ పోడియం ఎదుట బైఠాయించారు. కోటి రూపాయల నిధుల్లో అన్ని వార్డులకు సమానంగా పంచకుండా కొన్ని వార్డులకు పెద్దమొత్తంలో కేటాయించి కొన్ని వార్డుల పట్ల ఎందుకు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని నిలదీశారు. నాలుగు నెలల క్రితమే తాను కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లానని షాడో సమావేశంలో మైనార్టీ వార్డులకు అన్యాయం జరిగిందని అన్నారు. తన వార్డుకు నిధుల కేటాయింపులో అన్యాయం జరిగితే పదవికి రాజీనామా చేసి మున్సిపల్ కార్యాలయం ఎదుట శిబిరంలో నిరాహారదీక్ష చేస్తానని అన్నారు. నారాయణ ర్యాంకుల తరహాలో నిధులు పంచుకోవడం ఏమిటని ఎద్దేవా చేశారు. ఈ విషయమై చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి కలుగజేసుకుని తన వార్డుకు కూడా నిధులు కేటాయించలేదని గ్రహించి జనరల్‌ఫండ్ నిధులు గాని 2వ విడత నిధులు గాని, నాన్‌ప్లాన్ గ్రాంట్ నిధులతో 8 మరియు 13 వార్డులకు చెరో 10లక్షల రూపాయలు చొప్పున కేటాయించాలని కమిషనర్ రమేష్‌ను ఆదేశించారు. దీంతో మధుమూర్తి ఆందోళన విరమించారు. 5వ వార్డు కౌన్సిలర్ నారాయణబెహరా కూడా తన వార్డుకు 6లక్షల రూపాయల నిధులు కేటాయించినప్పటికి కూడా ఆయన కూడా బైఠాయించడం విశేషం. కౌన్సిలర్లు గేదెల శేఖర్, గువ్వాడ ప్రదీప్‌కుమార్ తదితరులు వార్డుల్లో జరుగుతున్న వివక్షపై నిలదీశారు.

## గ్రామాల అభివృద్ధి పల్లె పండుగ లక్ష్యం

వీరఘట్టం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధి పల్లె పండుగ ఉద్దేశమని తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ అన్నారు. బుధవారం మండలంలోని ఎంరాజపురం, కత్తుల కవిటి గ్రామాలలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ పల్లె పండుగతో గ్రామాల రూపురేఖలే మారిపోతాయని అభివృద్ధికి నాందిగా ఉంటాయని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆయన గుర్తు చేస్తూ భవిష్యత్తులో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి బాట పడతాయని ఆయన అన్నారు. ఈ రెండు పంచాయతీల్లో కమ్యూనిటీ సోక్ పిట్స్‌ను నిర్మించేందుకు శంకుస్థాపనలు చేశారు. జెడ్పిటిసి జంపు కన్నతల్లి, మండల ఇంజనీరింగ్ అధికారి డి.కళ్యాణదుర్గ, ఏపీఓ జి.సత్యమునాయుడు, సర్పంచ్ నిమ్మక రవణమ్మ, గేదెల సరోజనమ్మ, రౌతు రంగారావు, ఎంపీటీసీ ప్రతినిధి కొత్తవలస మనోజ్‌తో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలి : ఐటిడిఎ ఏపీవో జి.చిన్నబాబు

వీరఘట్టం, అక్టోబర్ 16 ప్రభాతవార్త



దసరా సెలవుల అనంతరం విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఐటిడిఎ ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. బుధవారం ఆయన వీరఘట్టం మండలంలోని గంగంపేట ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు తక్కువగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. స్టోర్ రూమ్‌ను, సరుకులను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పీఎంజే షోరూమ్ ప్రారంభం

శ్రీకాకుళం, అక్టోబర్ 16 ప్రభాతవార్త



పీఎంజే జ్యువెల్స్ తమ షోరూమ్‌ను విజయ నగరంలో ప్రారంభించిందని దక్షిణ భారతం అమెరికాలో ఉన్న పీఎంజే 39 పైచిలుకు స్టోర్లలో ఇది కొత్తదని ఈ బ్రాండ్ దూకుడైన విస్తరణ ప్రణాళికలలో భాగంగా దీన్ని విజయనగరంలో ఏర్పాటు చేశారని మీడియా ప్రతినిధి తెలిపారు. పీఎంజే జ్యువెల్స్ ఆంధ్రప్రదేశ్ అధినేత హైదర్ అలీ, డైరెక్టర్ ఆనంద్ జిలగం, పీఎంజే జ్యువెల్స్ విజయనగరం స్టోర్ మేనేజర్ బి.అనంత్ కుమార్‌తో కలిసి విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఈ కొత్త స్టోర్‌ని ప్రారంభించారు. విజయనగరం దాని చుట్టుపక్కల ప్రాంతాలలోని వినియోగదారుల విభిన్న అభిరుచులను దృష్టిలో ఉంచుకుని ఈ షోరూమ్‌ను ప్రత్యేకంగా రూపొందించారని ఇది వజ్రాలు, బంగారం, విలువైన రాళ్లలో విస్తృత శ్రేణి డిజైన్లను కలిగి ఉంటుందన్నారు. పీఎంజే జ్యువెల్స్ విజయనగరం స్టోర్ మేనేజర్ అనంత్ కుమార్ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, 'మా కొత్త స్టోర్‌లో మంత్రముగ్ధులను చేసే ఆభరణాల డిజైన్‌ల భారీ ప్రదర్శనను ఆస్వాదించడానికి ప్రతి ఒక్కరినీ మేము స్వాగతిస్తున్నామన్నారు.

## తోటాడలో పల్లెపండుగ కార్యక్రమం

సంతబొమ్మాళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



ప్రతీ పల్లె అభివృద్ధి చెందాలనే మంచి ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పల్లె పండుగ కార్యక్రమం మండలంలోని తోటాడలో బుధవారం జరిగింది. సర్పంచ్ యర్నాగుల సునీత రామరాజు ఆధ్వర్యంలో పలు వీధులలో సిమెంట్ రహదారి పనులకు భూమి పూజ చేశారు. అలాగే మేఘవరం పంచా యతీలో పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ పరపటి రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తెదేపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ రవీంద్రరావుకు పరామర్శ

శ్రీకాకుళం, అక్టోబరు 16 ప్రభాతవార్త:

హెడ్ కానిస్టేబుల్ కే.రవీంద్రరావు ఆరోగ్య బాగోగులను తెలుసుకొని స్వయంగా పరామర్శించిన జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి. కె.రవీంద్రరావు విధి నిర్వహణలో భాగంగా విజయవాడలో బందోబస్తు విధులు నిర్వర్తిస్తుండగా ఆకస్మికంగా అనారోగ్యానికి గురి కావడంతో ఆ విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పీ విజయవాడ పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి హెడ్ కానిస్టేబుల్ రవీంద్రరావును విజయవాడ ఆయుష్ కేర్ హాస్పిటల్ నందు మెరుగైన చికిత్స అందించేటట్లు చర్యలు తీసుకున్నారు. తదుపరి విజయవాడ ఆయుష్ కేర్ హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి, ఆయన స్వగృహమైన టెక్కలి అయ్యప్ప నగర్ లో నివాసానికి చేరుకున్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర రెడ్డి హెడ్ కానిస్టేబుల్ స్వగ్రామమైన టెక్కలి అయ్యప్ప నగర్ లో అతను ఇంటికి వెళ్లి రవీందర్రావు ఆరోగ్య బాగోగులు, పరిస్థితులు తెలుసుకొని ఏటువంటి సహాయం కావాలన్నా అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, ఇతర పోలీసు అధికారులు ఉన్నారు.

# శ్రీకాకుళం వార్త



## సీతయ్య ఫౌండేషన్‌ను సందర్శించిన 6వ అడిషనల్ జిల్లా సెనన్స్ జడ్జి



కంచిలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

సీతయ్య ఫౌండేషన్" వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వయోవృద్ధులకు అందుతున్న సేవలు, వారికి కల్పిస్తున్న మౌలిక వసతులు, వారి స్థితిగతులు పర్యవేక్షణలో భాగంగా బుధవారం సాయంత్రం 6వ అడిషనల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి కోడూరు కిషోర్‌బాబు ఆకస్మికంగా సందర్శించారు. వయోవృద్ధులతో నేరుగా మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ వారికి కల్పించిన మౌలిక వసతులలో వంటశాలలో ఆహార పదార్థాలు పరిశీలన, వైద్యులు సందర్శన, త్రాగునీరు వసతి, మరుగుదొడ్లు శుభ్రత, మరియు ఇతర వసతులను పరిశీలించి సంతృప్తి చెందారు. వృద్ధాశ్రమంలో ఉన్న అన్ని కిటికీలకు దోమ తెరలను అమర్చాలని సూచించారు.

## దిక్సూచి పుస్తకాలు ఆవిష్కరణ



జలుమూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాలవలసలో బుధవారం ఫిజికల్ సైన్స్ ఫోరం తయారు చేసిన పదవ తరగతి ఫిజికల్ సైన్స్‌కి సంబంధించి దిక్సూచి పుస్తకాలను ప్రధానోపాధ్యాయులు ఉంగటి అప్పల సూర్యనారాయణ ఆవిష్కరించారు. 2025 మార్చిలో జరగబోవు పబ్లిక్ పరీక్షలకు ఈ పుస్తకం చాలా ఉపయోగపడుతుందని హెచ్‌ఎం చెప్పారు. పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయులు బమ్మిడి శ్రీనివాసరావు, రమణమూర్తి, విశ్వనాధం, దమయంతి కుమారి, కాత్యాయనీ పాల్గొన్నారు.

## నడగాం గ్రామంలో పల్లె పండుగ

నరసన్నపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త



నరసన్నపేట మండలం నడగాం గ్రామంలో బుధవారం జరిగిన పల్లె పండుగలో భాగంగా అసిరితల్లి అమ్మవారి రోడ్డు నుండి పాతకాలనీ అంగన్వాడీ భవనం వరుకు సిమెంట్ రోడ్డు నిర్మాణము మాజీ సర్పంచ్ రాడ చెల్లాయమ్మ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు లుకలాపు కృష్ణమనాయుడు, గొట్ట చిన్నంనాయుడు, వెలుగు శ్రీరాములు, రాడ ఆనందరావు, గొట్ట ధర్మారావు, కలవల సుహాసిని, రుక్కు శ్రీరామ్మూర్తి, మామిడి రవి, డోల ఈశ్వరరావు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కసాయి తల్లి మృతి



సంతబొమ్మాళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

తన ఇద్దరి పిల్లలకు విషమిచ్చి చంపి తాను ఆత్మహత్యకు ప్రయత్నించిన తల్లి దుర్గ టెక్కలి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం వేకువజామున మృతి చెందింది. మంగళవారం 108 వాహనంలో టెక్కలి జిల్లా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం దుర్గను తరలించిన విషయం తెలిసిందే. శీతల పానీయంలో విషం కలిపి తాగిన దుర్గను వైద్యులు ముక్కులో పైపు వేసి తీయడానికి ప్రయత్నించిన ఆమె సహకరించలేదు. పలుమార్లు నచ్చజెప్పిన వైద్యానికి నిరాకరించడంతో ఏమీ చేయలేని పరిస్థితి వైద్య సిబ్బందికి తలెత్తింది. దీంతో పరిస్థితి విషమించి ఆమె మృతి చెందింది. ఇదిలా ఉండగా టెక్కలి జిల్లా ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసిన ఇద్దరు చిన్నారులు ఋషి, బాలాజీలను స్వగ్రామమైన కుముందవానిపేటలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. పిల్లలకు కన్నతండ్రి రాజు అంతిమ సంస్కారం నిర్వహించాడు. ఈ అంత్యక్రియలకు చుట్టుపక్కల గ్రామస్తులు తరలివచ్చారు. చివర చూపుకు వచ్చిన వారందరూ కన్నీరు మున్నీరుగా విలపించారు.

## సోమరాజపురంలో పంటకోత ప్రయోగం



కొత్తూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని సోమరాజపురంలో ఏపి సీఎన్‌ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది లబ్బ యూనిట్ ఇన్‌చార్జ్ కె.గోవిందరావు ఆధ్వర్యంలో బుధవారం రాగి పంట కోత ప్రయోగం చేపట్టారు. చిరుధాన్యాలలో భాగంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన రాగి పంటను పంటకోత ప్రయోగం చేసి రైతులకు వివరించారు. చిరుధాన్యాలు తినడం వలన ఉపయోగాలు గురించి మాస్టర్ ట్రైనర్ ఎస్.సూర్యనారాయణ రైతులకు తెలియజేశారు. పోషక విలువలతో కూడిన ఆహారం తినడం వలన జీవన ప్రమాణం పెరుగుదలతో పాటు ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించడం వలన నేలతల్లి సారవంతంగా మారడంతో పాటు భూమిలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటాయని ఎంటి సూర్యనారాయణ రైతులకు వివరించారు. కార్యక్రమంలో లబ్బ యూనిట్ ఇంచార్జ్ కె.గోవిందరావు, కొత్తూరు యూనిట్ ఇన్‌చార్జ్ వి.చిన్నమ్మి ఐసిఆర్‌పి సూర్యనారాయణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన

సారవకోట, అక్టోబర్ 16 ప్రభాతవార్త



గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ స్వప్న దినకర్ తెలిపారు. సారవకోట మండలం అర్లి, గోవర్ధనపురం గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రహదారికి స్థలం ఉదారతగా ఇచ్చిన దాతలకు ఆయన అభినందించారు. ప్రజలు ముందుకు వస్తే పల్లెలు అభివృద్ధి పురోగతిలో ఉంటుందని ఆయన అన్నారు. అలాగే సవరబెజ్జి నుంచి ముంజువానిపేట గ్రామాల మధ్య రహదారికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు

సారవకోట, అక్టోబర్ 16 ప్రభాతవార్త



ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ అన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత ఉంచాలని చెత్త రహిత గ్రామాలుగా తయారు చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి పాల్గొని పలు సమస్యలు గూర్చి జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. ఎమ్మెల్యే తెలియజేసిన సమస్యలు దశలవారీగా పరిష్కారం చేయిస్తామని ఆయన అన్నారు. పల్లెపండగ కార్యక్రమం మంచి స్పందనతో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, ఆర్డీఓ కృష్ణమూర్తి, తహశీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ మోహన్‌కుమార్, సర్పంచ్‌లు, టీడీపీ నాయకులు, ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మహిళల హాకీ ఇండియా లీగ్ వేలంలో..
# అత్యధికంగా రూ.32 లక్షలు పలికిన ప్లేయర్

**ఢిల్లీ:** హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్) మహిళల టోర్నమెంట్‌కు సంబంధించి వేలం నిర్వహించారు. ఈ హాకీ ఇండియా లీగ్ టోర్నీ డిసెంబరు 28 నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకూ రాంచీ, రూర్కెలాలో జరుగనున్నాయి. ఈ మేరకు జరిగిన ప్లేయర్ల వేలంలో భారత్ జట్టు డిఫెండర్ ఉదిత దుహాన్‌కు ఈ వేలంలో అత్యధికంగా 32 లక్షల రూపాయలకు ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. ఉదిత దుహాన్‌ను శ్రాచి రార్ బెంగాల్ టైగర్స్ ఫ్రాంచైజీ పాడుకుంది. ఉదిత తర్వాత రెండో అత్యధిక మొత్తం నెదర్లాండ్స్ డ్రాగ్ ఫ్లికర్ ఇబ్బీ జాన్సన్‌కు దక్కింది. ఒడిశా వారియర్స్ జట్టు 29 లక్షల రూపాయలకు సొంతం చేసుకుంది. అలాగే భారత్ జట్టు సభ్యులు లాల్ రెమ్ సియామిని 25 లక్షల రూపాయలకు శ్రాచి రార్ బెంగాల్ టైగర్‌న ఫ్రాంచైజీ, సునెలితా టొప్పోను 24 లక్షల రూపాయలకు ఢిల్లీ ఎస్‌జీ పైపర్స్ ఫ్రాంచైజీ, సంగీత కుమారిని 22 లక్షల రూపాయలకు పెద్ద మొత్తంలో ఢిల్లీ ఎస్‌జీ పైపర్స్ కొనుగోలు చేశాయి. భారత్ సీనియర్ జట్టు కెప్టెన్ సలీమా టెట్‌ను ఒడిశా వారియర్స్ ఫ్రాంచైజీ 20 లక్షల రూపాయలకు సొంతం చేసుకుంది. ఇక ఇషిక 16 లక్షల రూపాయలు, నేహా గోయెల్ 10 లక్షల రూపయాలకు ఒడిశా వారియర్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది.
సూర్మా హాకీ క్లబ్ భారత్ మాజీ కెప్టెన్ సవితా పూనియాకు 20 లక్షల రూపాయలు, షర్మిలా దేవికి 10 లక్షల రూపాయలు, నిక్కీ ప్రధాన్‌కు 12 లక్షల రూపాయలకు దక్కించుకున్నాయి.

## మహిళల టి20 వరల్డ్ కప్‌లో..
# సెమీఫైనల్ బెర్తులు ఖరారు

### నేటి తొలి సెమీస్‌లో దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా ఢీ




**ఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్-2024 టోర్నీలో లీగ్ దశ పోరు ముగియడంతో సెమీఫైనల్స్ బెర్తులుఖరారయ్యాయి. గ్రూప్-ఎనుండి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ టాప్-4కు అర్హత సాధిం చగా, గ్రూప్-బి నుండి ఊహించని జట్టు సెమీస్‌కు దూసుకొచ్చింది. ఈ నెల 17న జరిగే తొలి సెమీఫైనల్లో దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా, 18న జరిగే రెండో సెమీఫైనల్లో న్యూజిలాండ్‌తో వెస్టిండీస్ తలపడ తాయి. కాగా బాంగ్లాదేశ్‌లో నిర్వహించాల్సి న ఈ మెగా వరల్డ్ కప్ టోర్నీ వేదికను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మార్చింది. ఈ వేదిక ను తాజాగాయునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు మార్చుతూ నిర్ణయిం చింది. బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం నేపథ్యంలో తలెత్తిన అల్లర్ల కారణంగా ఈ నిర్ణయాన్ని గతంలోనే తీసుకుంది. ఇక ఈ ఐసీసీ ఈవెంట్లో గ్రూప్- ఎ నుండి ఇండియా, ఆస్ట్రేలియా, న్యూజి లాండ్,పాకిస్థాన్, శ్రీలంకజట్లు, గ్రూప్-బి నుండి బంగ్లాదేశ్, ఇంగ్లం డ్, స్కాట్లాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ పోటీపడ్డాయి. అఅయితే టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా ఉన్న భారత్ జట్టు పేలవ ప్రదర్శనతో కనీసం సెమీస్‌కు చేరకుండానే ఇంటిదారి పట్టింది. ఈ క్రమంలో గ్రూప్-ఎలో అద్భుతప్రదర్శన కనపరచిన ఆస్ట్రేలియా, న్యూజిలాం డ్ టాప్-4లో అడుగు పెట్టాయి. అయితే గ్రూప్-బి లో టాపర్‌గా ఉన్న ఇంగ్లండ్ ఊహించని రీతిలో ఒక్క మ్యాచ్ ఫలితంతో టోర్నీ నుండి నిష్క్రమించాల్సి వచ్చింది. వెస్టిండీస్‌లో మంగళవారం జరి గిన మ్యాచ్‌లో హీథర్‌నైట్ బృందం విండీస్‌చేతిలో 6వికెట్ల తేడాతో ఓటమిపాలు కావడంతో పాయింట్ల పట్టిక తారుమారైంది. మొదటి స్థానంలో ఉన్న ఇంగ్లండ్ మూడో స్థానానికి, మూడో స్థానంలో ఉన్న వెస్టిండీస్ టాప్‌లోకి వచ్చింది. మరోవైపు ఇదే గ్రూప్‌లో ఉన్న దక్షిణాఫ్రికా కూడా 6పాయింట్లు కలిగి ఉన్నా నెట్‌రన్‌రేట్ 1.382 కావడంతో ఆ జట్టుకూ మేలు చేసి టాప్-4లో చేర్పింది. అలా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా మహిళా టీ20 వరల్డ్ కప్ సెమీస్‌లో తమ బెర్తులు ఖరారు చేసుకున్నాయి.

# విండీస్‌పై ప్రతీకారం తీర్చుకున్న లంక
## 73 పరుగుల తేడాతో చిత్తు

**ఢిల్లీ:** వెస్టిండీస్ చేతిలో తొలి టీ20లో ఎదురైన పరాభవానికి శ్రీలంక ప్రతీ కారం తీర్చుకుంది. స్వంత గడ్డ మీద దంబుల్లా వేదికగా జరిగిన మ్యాచ్‌లో చిత్తుచిత్తుగా ఓడించి విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసి నామమాత్రపు స్కోరుకే పరిమితమైనా, బౌలర్ల విజృంభణ కారణంగా జయకేతనం ఎగురవేసింది. విండీస్‌ను 73 పరుగుల తేడాతో ఓటమి పాల్చేజి సిరీస్‌ను 1-1తో సమం చేసింది. టాస్ గెలిగిచ తొలు బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 162 పరుగులు చేసింది. ఓపెనర్, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పాతుమ్ నిసాంక 49 బంతుల్లో 54 పరుగులు, 9 ఫోర్లు, ఒక సిక్సతో హాఫ్ సెంచరీ చేసి రాణించగా, కుశాల్ మెండీస్ 26 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్, కుశాల్ పెరీరా 24 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో ఫర్వాలేదనిపించారు. వెస్టిండీస్ బౌలర్లలో రొమారియో షెఫర్డ్ 2 వికెట్లు పడగొట్టాడు. లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 16.1 ఓవర్లలో 89 పరుగులకు ఆటౌట్ అయింది. కెప్టెన్ రావ్‌మన్ పావెల్ 17 బంతుల్లో 20 పరుగులు, ఒక ఫోర్, ఒక సిక్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలవుగా, బ్రాండన్ కింగ్ 5 పరుగులు, ఎవిన్ లూయిస్ 7 పరుగులు, ఆండ్రూ ఫ్లెచర్ 4 పరుగులు, రోష్టన్ చేజ్ ఘోరంగా విఫలమయ్యారు.
శ్రీలంక బౌలర్లలో టీ20 దునిత్ వెల్లలాగే 3 వికెట్లు, మహీశ్ తీక్షణ 2 వికెట్లు, అసలంక 2 వికెట్లు, హసరంగ 2 వికెట్లు పడగొట్టారు. తొలి టీ20లో వెస్టిండీస్ గెలువగా, రెండో మ్యాచ్‌లో శ్రీలంక జయభేరి మోగించింది. ఈ సిరీస్‌లోని చివరిదైన మూడో టీ20 ఈ నెల 17వ తేదీన జరగనుంది.

డెన్మార్క్ ఓపెన్ వరల్డ్ టోర్నీలో



# సింధు శుభారంభం.. లక్ష్యసేన్ విఫలం

**ఢిల్లీ:** విశ్వక్రీడలు ప్యారిస్ ఒలింపిక్స్‌తో పాటు, ఆ తర్వాత ఫిన్‌లాండ్‌లో జరిగిన ఆర్కిటిక్ ఓపెన్‌లో తొలి రౌండ్‌లోనే ఓడిన పివి సింధు తాజాగా ప్రారంభమైన డెన్మార్క్ ఓపెన్ వరల్డ్ టూర్-750 టోర్నీలో శుభారంభం అందుకుంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో చైనీస్ తైపీ క్రీడాకారిణి పాయ్ యు పో తో జరిగిన మ్యాచ్లఓ సింధు 21-8, 13-7తో విజయం సాధించింది. అయితే తొలి గేమ్‌ను అలవోకగా నెగ్గిన ఆమె రెండో గేమ్‌లో ఆరు పాయింట్లు ఆధిక్యంలో ఉన్నప్పుడు సింధు ప్రత్యర్థి గాయం కారణంగా మ్యాచ్ నుండి వైదొలగింది. ఈ క్రమంలో సింధు విజేతగా నిలిచి ప్రీ క్వార్టర్స్‌కు అర్హత సాధించింది. ఇక నాలుగో సీడ్ చైనాకు చెందిన హాన్ యువె, థాయ్‌లాండ్‌కు చెందిన ఫోర్న్‌పవీ చొచువాంగ్ మధ్య తొలి రౌండ్ మ్యాచ్ విజేతతో గురువారం జరిగే ప్రి క్వార్టర్స్ ఫైనల్లో సింధు తలపడుతుంది. మరోవైపు భారత్‌కు చెందిన రైజింగ్ స్టార్స్ మాళవిక బన్సోద్, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు. మాళవిక 13-21, 12-21తొ వియత్నాంకు చెందిన థుయ్ లిఇ ఎన్గుయెవ్ చేతిలో, ఆకర్షి కూడా 13-21, 12-21తో థాయ్‌లాండ్‌కు చెందిన సుపనిద కటిథోంగ్ చేతిలో ఓడిపోయారు. కాగా పురుషుల సింగిల్స్‌లో భారతన స్టారన లక్ష్యసేన్ పోరాటం తొలి రౌండ్‌లోనే ముగిసింది. ప్రపంచ 18వ ర్యాంకర్‌లు చైనాకు చెందిన గ్యాంగ్ జుతో జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 17వ ర్యాంకర్ లక్ష్యసేన్ 21-12, 19-21, 14-21తో పోరాడి ఓడిపోయాడు. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో రుతూపర్ణ-శ్వేతాపర్ణ భారత్ ద్వయం 18-21, 22-24తో చైనీస్ తైపీ చాంగ్ చింగ్ హుయ్-యాంగ్ చింగ్ టున్ జంట చేతిలో పరాయం చెందింది.

# వరల్డ్ కప్ షూటింగ్‌లో సోనమ్‌కు రజతం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వరల్డ్ కప్-2024 టోర్నమెంట్ తొలిరోజు భారత్ పతకాల పట్టికలో ఖాతాతెరచింది. ఢిల్లీ వేదికగా మొదలైన ఇంటర్నేషనల్ వరల్డ్‌కప్ ఫైనల్‌టోర్నీలో యువషూటర్ సోనమ్ మస్కర్ మహిళల10 మీటర్ల ఎయిర్‌రైఫిల్ ఫైనల్లో 2వ స్థానంలో నిలిచి రజత పతకాన్ని దక్కించుకుంది. ఫైనల్లో సోనమ్ 252.9 పాయింట్లు స్కోరు చేసింది. 254.5 పాయింట్లు సాధించిన చైనా షూటర్ యుటింగ్ హువాంగ్‌కు స్వర్ణం దక్కగా ఫ్రెంచ్ అమ్మాయి ఒలియాన్నె ముల్లర్ 231.1 పాయింట్ల స్కోరుతో మూడో స్థానం చేరి కాంస్య పతకాన్న దక్కించుకుంది. ఈ టోర్నీ మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో బరిలోకిన దిగిన రిథిమ్ సంగ్వాన్, పురుషుల విభాగంలో అర్జున్ బబుతా ఫైనల్స్‌లో పతకం తేవడంలో విఫలమయ్యారు.

# వర్షం దెబ్బతో.. న్యూజిలాండ్, భారత్ తొలి టెస్టు రద్దు

**ఢిల్లీ:** వర్షం కారణంగా భారత్, న్యూజిలాండ్ మధ్య జరగాల్సిన తొలి టెస్టు మ్యాచ్ రద్దయింది. బెంగుళూరులోని చిన్న స్వామి స్టేడియం వేదికగా బుధవారం ప్రారంభం కావాల్ని ఈ తొలి టెస్టు మ్యాచ్ అసలు టాస్ పడ లేదు. వర్షం వల్ల తొలి రోజు ఆట పూర్తిగా తుడిచిపెట్టుకు పోయింది. టాస్ కూడా వేయడం సాధ్యం కాలేదు. దీంతో తొలి రోజు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు మధ్యాహ్నం వరకూ చూసి 2.30 గంటల ప్రాంతంలో తొలి రోజు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం న్యూజిలాండ్ జట్టు భారత్‌లో పర్యటిస్తోంది. తొలి టెస్టు బెంగుళూరు చిన్న స్వామి స్టేడియం వేదికగా జరుగనుండగా, రెండో టెస్టు పూణే లోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో ఈ నెల 24 నుండి 28 వరకూ, మూడో టెస్టు ముంబైలోని వాంఖడే స్టేడియంలో నవంబరు 1 నుండి 5 వరకూ జరుగనున్నాయి.



# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, త్రైమాసిక ఫలితాల సీజన్‌లో ముఖ్యమైన కంపెనీలు ఆశించిన స్థాయిలో రాణించకపోవడం, విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు వంటివి నష్టాలకు కారణమయ్యాయి. ముఖ్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్ వంటి షేర్ల అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. దీంతో నిఫ్టీ మరోసారి 25వేల దిగువకు చేరింది. సెన్సెక్స్ చివరికి 318.76 పాయింట్ల నష్టంతో 81,501.36 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 80.05 పాయింట్ల నష్టంతో 24,971.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.00గా ఉంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్ పెయింట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.06 డాలర్లు. బంగారం ఔన్సు 2694.80 డాలర్ల వద్ద కొనసాగింది.



# వరుణ్ బెవరేజెస్ రూ.9వేల కోట్ల నిధుల సమీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** పానీయాల తయారీ కంపెనీ పెప్సీకోకు బాటిళ్లు సమకూర్చడంలో భాగస్వామిగా వ్యవహరిస్తున్న వరుణ్ బెవరేజెస్, ఫోర్టిస్ హెల్త్‌కేర్ తాజాగా నిధుల సమీకరణ బాటపట్టాయి. వ్యాపార వృద్ధి, కొత్త ప్రొడక్టులు, కొత్త ప్రాంతాలకు విస్తరణ, ఇతర సంస్థల కొనుగోళ్లు, రుణాల చెల్లింపునకు ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని సంస్థలు తెలిపాయి. అర్హతగల సంస్థాగత ఇన్వెస్టర్లకు షేర్ల జారీ ద్వారా నిధులు సమీకరించే ప్రతిపాదనకు వరుణ్ బెవరేజెస్ బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వృద్ధి ప్రణాళిక అమలుకు వీలుగా క్విప్ ద్వారా రూ.7500 కోట్లు మించకుండా సమకూర్చుకునేందుకు బోర్డు అనుమతించినట్లు కంపెనీ వెల్లడించింది. ఈక్విటీ షేర్ల జారీ ద్వారా ఒకే సారి లేదా దశలవారీగా నిధులు సమీకరించే అవకాశం ఉందని తెలియచేసింది. అయితే ఇందుకు పోస్టల్ బ్యాలట్ ద్వారా వాటాదారుల అనుమతులు కూడా కోరనున్నట్లు పేర్కొంది. క్విప్‌లో కనీసం 10శాతాన్ని మ్యూచువల్ ఫండ్స్‌కు కేటాయించనుంది. నిధులను అనుబంధ, భాగస్వామ్య లేదా సహచర సంస్థలలో పెట్టుబడులకు వెచ్చించనున్నట్లు వెల్లడించింది. ఎన్‌సిడిలు జారీ ద్వారా నిధులు సమీకరించే ప్రతిపాదనకు బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు




ఫోర్టిస్ హెల్త్‌కేర్ వెల్లడించింది. ప్రైవేట్ ప్లేస్‌మెంట్ పద్ధతిలో అర్హతగల ఇన్వెస్టర్లకు ఎన్‌సిడిల జారీ ద్వారా రూ.1,500 కోట్ల వరకూ సమకూర్చుకోనున్నట్లు తెలియచేసింది. ఇన్వెస్టర్ల జాబితాలో డిబిఎస్ బ్యావకు, హెచ్‌ఎస్‌బిసి, సిటీ కార్ప్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు, మిజుహో బ్యాంకు సింగపూర్ సహా ఇతర విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లున్నట్లు వివరించింది. ఐదేళ్ల కాలపరిమితితో ఎన్‌సిడిలను జారీ చేయనున్నట్లు వెల్లడించింది.

# ఎనర్జీస్ లిమిటెడ్ ఐపిఒ..

**ముంబై, అక్టోబరు 16:** ఎనర్జీస్ లిమిటెడ్ కంపెనీ తాజా ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.4,321.44 కోట్లను సమీకరించాలని చూస్తోంది. మెయిన్ కేటగిరీలో లిస్టింగ్ కోసం వస్తున్న ఐపిఒ రూ.3,600 కోట్ల ఫ్రెష్‌ఇష్యూ కోసం 2.4కోట్ల తాజా ఈక్విటీ షేర్లను ఇష్యూ చేస్తుండగా, మిగిలిన రూ.721.44 కోట్లను ఆఫర్ ఫర్ సేల్ కోసం ఉంచింది. దీంతో కంపెనీ షేర్లు ఎన్‌ఎస్ఇ, బిఎస్ఇలో ఏకకాలంలో లిస్టింగ్ కోసం రాబోతున్నాయి. దేశంలోని రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఈ ఐపిఒ అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 23 వరకు బెట్టింగ్ వేసేందుకు తెరచి ఉంచబడుతుంది. కంపెనీ షేర్లు అక్టోబరు 28న మార్కెట్లో జాబితా కోసం వస్తున్నాయని తెలుస్తోంది. ఐపిఒ కోసం వారి ఎనర్జీస్ తన ప్రైస్ బ్యాండ్ ధరను రూ.1427 నుంచి రూ.1503గా నిర్ణయించింది. ఇదే క్రమంలో కంపెనీ లాట్ పరిమాణాన్ని 9 షేర్లుగా నిర్ణయించడంతో కనీసం ఒక లాట్ కొనుగోలు చేయడానికి ఇన్వెస్టర్లు రూ.13,527 వెచ్చించాల్సి ఉంటుందని వెల్లడైంది. అయితే ఇంకా ఐపిఒ ప్రారంభం కాకమునుపే గ్రే మార్కెట్లో వారీ ఎనర్జీస్ ఐపిఒకు బలమైన ఆధరణ ఇన్వెస్టర్ల నుంచి లభిస్తోంది. దీంతో ఒక్కో షేరుపై రూ.1280 ప్రీమియం పలకటం సమచలనంగా మారింది. దీంతో అనేక మంది ఇన్వెస్టర్లు కంపెనీ ఐపిఒకు దరఖాస్తు చేసి ఈ లాభాలను అందుకోవాలని చూస్తున్నారు. లిస్టింగ్ రోజు వరకూ ఇదే ప్రీమియం కొనసాగితే స్టాక్ రూ.2783 వద్ద జాబితా అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే ఇన్వెస్టర్లు భారీ లాభాలను తొలిరోజు అందుకునే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గ్రే మార్కెట్లో ప్రీమియం 85 శాతాన్ని తాకటంతో మార్కెట్లో ఈ కంపెనీ ఐపిఒపై పెద్ద చర్చ కొనసాగుతోంది. కంపెనీ 1990లో స్థాపించబడింది. దేశీయ సోలార్ పివి మాడ్యూల్స్ తయారీ కంపెనీగా ఉన్న వారీ ఎనర్జీస్ లిమిటెడ్ 12 జిడబ్ల్యూ స్థాపిత సామర్థ్యంతో సోలార్ వ్యాపారంలో పెద్ద ఆటగాడిగా కొనసాగుతోంది. కంపెనీ మల్టీక్రిస్టలైన్ మాడ్యూల్స్, మోనోక్రిస్టలైన్ మాడ్యూల్స్ తయారీలో కంపెనీ ఉంది.




# డేటా షేరింగ్‌పై సెబీ చర్చాపత్రం

**ముంబై, అక్టోబరు 16:** డేటా గోప్యత, జవాబుదారీతనం మొదలైన పరిశోధనల కోసం డేటాను షేర్ చేసుకోవడానికి ప్రత్యేక విధానాలు రూపొందించుకోవాలని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి ప్రతిపాదించింది. ఈ మేరకు స్టాక్ ఎక్స్ఛేంజీలు, ఇతర మార్కెట్ ఇన్‌ఫ్రా సంస్థలు (ఎంఐఐ) సొంత విధానాలను ఏర్పాటు చేసుకోవాలని సెబి తెలిపింది. వాణిజ్య అవసరాల కోసం షేర్ చేసుకునే డేటా గోప్యత, జవాబుదారీతనం, వంటి అంశాలపై సెబి చర్చాపత్రాన్ని రూపొందించింది. సెబీలో భాగమైన మార్కెట్ డేటా అడ్వైజరీ కమిటీ సూచనల ప్రకారం మార్కెట్ డేటాకు బాధ్యత వహించాల్సిన సంస్థలు డేటా సేకరణ, ప్రాసెసింగ్, స్టోరేజ్, షేరింగ్, గోప్యత పాటించడం, యాక్సెస్ ఇవ్వడం మధ్య సమతూకంతో వ్యవహరించేలా తగు విధానాలను రూపొందించుకోవాలి. ఎంఐఐలు డేటను రెండు కేటగిరీల కింద వర్గీకరించాలి. ఒకటి బహిరంగంగా షేర్ చేసుకునే డేటా. రెండు గోప్యంగా ఉంచాల్సిన డేటా. కెవైసి వివరాలు, వ్యక్తులు, సంస్థలను గుర్తించేందుకు పరోక్షంగా ఉపయోగపడే డేటా రెండో కేటగిరీ పరిధిలోకి వస్తుంది. మార్కెట్‌లో స్థిరమైన విధానాలను పాటించేలా చూడడం ఈ పాలసీ లక్ష్యంగా సెబి తెలిపింది. ఈ ప్రతిపాదనలపై అక్టోబర్ 29లోగా సంబంధిత వర్గాలు తమ అభిప్రాయాలను తెలియచేయాల్సి ఉంటుంది.




# మూడు నెలల్లో రూ.5,330 కోట్ల ఒప్పందాలు

**ముంబై, అక్టోబరు 16:** భారతీయ సాంకేతిక రంగంలోని కంపెనీలు 2024 జులై-సెప్టెంబర్ కాలంలో 635 మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఒప్పందాల విలువ 31 శాతం పెరుగుదలను నమోదు చేసినట్లు కన్సల్టింగ్ కంపెనీ గ్రాంట్ థ్రాంటన్ భారత్ వెల్లడించింది. అందుకుగల కారణాలు విశ్లేషిస్తూ సంస్థ నివేదిక విడుదల చేసింది. నివేదికలోని వివరాల ప్రకారం, యుఎస్‌ఫెడ్ ఇటీవల కీలక వడ్డీరేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. అది టెక్ కంపెనీలకు సానుకూలాంశంగా మారింది. లోన్లు అధికంగా జారీ చేస్తూ టెక్నాలజీ అప్‌గ్రేడ్ చేసుకునేందుకు ఫైనాన్స్ సంస్థలు ఆసక్తి చూపుతాయి. భారత్‌లో సార్వత్రిక ఎన్నికల తర్వా త అనిశ్చితులు తొలగి స్థిరమైన ప్రభుత్వం ఏర్ప డింది. దాంతో సెప్టెంబర్ త్రైమాసికంలో 79 ఒప్పందాలు జరిగాయి. గతంలో కంటే ఈ ఒప్పందాల విలువ 31శాతం పెరుగుదలను నమోదు చేసింది. 20 మిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన డీల్స్ 12 నమోదయ్యాయి. విలీనాలు, కొనుగోళ్ల జూన్ త్రైమాసికంతో పోలిస్తే 44శాతం పెరిగాయి. ఇవి గతేడాది సెప్టెంబర్‌తో పోలిస్తే 53 శాతం అధికమై 26 డీల్స్‌కు చేరుకున్నాయి. ఈ ఒప్పందాల విలువ 205 శాతం దూసుకెళ్లి 116 మిలియన్ డాలర్లుగా నమోదైంది. పెట్టుబడిదారులు భారతీయ మార్కెట్‌పై చాలా బుల్లిష్‌గా ఉన్నారు. మార్కెట్లలోకి ప్రవహించే మూలధనం ప్రధాన లబ్దిదారుగా భారత్ ఒకటి. వరుసలో పెద్ద సంఖ్యలో ఐపిఒలు ఉండడంతో భారీగా పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కొంతమంది పెట్టుబడిదారులు ఈ ఐపిఒల నుంచి మెరుగైన లాభాలు సంపాదించాలని భావిస్తున్నారు. యేడాది కాలంలో స్టార్టప్ వ్యవస్థలో భారీగా నిధులు చేరాయి అని నివేదిక వివరించింది.



# సమ్మె విరమించిన శాంసంగ్ కార్మికులు

**చెన్నై, అక్టోబరు 16:** తమిళనాడులోని శ్రీపెరంబుదూర్ యూనిట్‌లో 37 రోజులుగా శాంసంగ్ కార్మికులు చేస్తున్న సమ్మె ఎట్టకేలకు ముగిసింది. తమిళనాడు ప్రభుత్వం, యాజమాన్యంతో జరిగిన విస్తృత చర్చల అనంతరం సమ్మెను విరమిస్తూ యూనియన్ నిర్ణయించింది. ఇరు వర్గాల మధ్య కుదిరిన ఒప్పందంలో వేతనాల పెంపు సహా పలు డిమాండ్లను కంపెనీ ఇప్పటికే అంగీకరించిందిద. అయితే మరికొన్ని డిమాండ్లపై చర్చకు కూడా కంపెనీ సుముఖత చూపలేదు. ప్రధాన డిమాండ్ అయిన యూనియన్ గుర్తింపు అంశం ఇంకా పరిష్కరించబడలేదు. దాంతో సిఐటియూ సమ్మెను కొనసాగించింది. ప్రస్తుతం కోర్టు నిర్ణయం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, అధికారికంగా ఆమోదించాలని కంపెనీపై ఒత్తిడి పెంచింది. యూనియన్ నమోదు అభ్యర్థనకు ప్రభుత్వం మద్దతు ఇవ్వడంతో న్యాయపరమైన తీర్పుకోసం వేచిఉండాలని భావించారు. దీంతో సమ్మె విరమించాలని యూనియన్ నిర్ణయించింది. రాజీ చర్చల తర్వాత యాజమాన్యం నుంచి ప్రతినిధులు, సమ్మెలో ఉన్న కార్మికులు సమ్మెను వెంటనే విరమించి తమ విధులను కొనసాగించాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. మళ్లీ పనులు ప్రారంభిస్తే సమ్మెలో పాల్గొన్న కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని యాజమాన్యం హామీ ఇచ్చింది. కార్మిక సంక్షేమ శాఖ అధికారులతో రాజీ చర్చలు జరిగాయిన ప్రభుత్వం అధికారిక ప్రకటనను విడుదల చేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.